ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారము, మార్చి 20, 2002

11శా. స. VII స. వాల్యూం -- IV సంబరు -- 3

శకసంవత్సరము - 1923, ఫాల్గుణం - 29

## WEDNESDAY, THE 20th MARCH, 2002

**11 L.A. VII S. VOL-- IV No. - 3**
29 - PHALGUN , 1923 - S.E.

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఏడవ సమావేశము : ఇరవైఒకటవ రోజు )**

**బుధవారము, మార్చి 20, 2002**

**సభ ఉ. గం. 8.30 ని. లకు సమావేశమైంది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

విషయసూచిక


**1.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

3. జీరో అవర్

4. అర్జీల సమర్పణ

5. సభా సమక్షంలో ఉంచిన పత్రం

   1996–1997వ సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ లిమిటెడ్ యొక్క 18వ వార్షిక నివేదిక ప్రతి

6. 2002–2003వ సం .పు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

   అభ్యర్థన నెం . III (3) – న్యాయ పరిపాలన

   అభ్యర్థన నెం . XII (12)– హోం శాఖ

   అభ్యర్థన నెం . XIII(13) – జైళ్ల నిర్వహణ

   అభ్యర్థన నెం . X (10) – విత్తపాలన

7. సభా కార్యక్రమము

8. ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసరం ప్రజాప్రాముఖ్యం గల విషయములు

   1. ఎన్.ఆర్.ఐ.లకు రాష్ట్రంలో ప్రొఫెషనల్ కోర్సులలో ప్రవేశానికి ఇంటర్మీడియట్ పరీక్షలో 60% మార్కుల కనీస పరిమితిని ఉపసంహరించుటను గురించి
   2. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో గోదావరి నదికి వరదలు వచ్చినపుడు నదిగట్లకు గండ్లు పడడంవల్ల వాటిల్లే నష్టాల గురించి

9. 304 వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

   రాష్ట్రంలో చక్కెర కర్మాగారాలను, నూలు మిల్లులను విక్రయించుట గురించి

-------

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MADAM SPEAKER : Question No.197(3811) is postponed at the request of the Member.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట):– ఒక చిన్న రిక్వెస్ట్ . మనుషులు వున్న తరువాత పోస్ట్ పోన్ చేసే పద్ధతి మనం చూడ లేదు. మినిస్టరు వున్న తరువాత క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేయవలసిన అవసరం ఏమిటి? ఎందుకు చేస్తున్నారు? సభ్యులు లేకపోతే పోస్ట్‌పోన్ చేయాలి.

## పి.హెచ్.సి.లకు సదుపాయాలు

ప్రశ్న నెం . **198( 4336 )**

SRI GADDE BABU RAO (Cheepurupalli) Madam Speaker, will the Hon'ble Minister for Health, Medical and Family Welfare be pleased to state :

a) Whether it is a fact that many of the Public Health Centres (PHCs) are not having permanent buildings and necessary basic amenities, in the State ;
b) If so, the number of such Primary Health Centres ; and
c) If so, whether the Government will take steps to construct buildings and to provide basic amenities to all the PHCs in the State ?

MINISTER FOR HEALTH AND MEDICAL (DR. N. JANARDHANA REDDY ) :

Sir,
a) is, No Sir. Out of 1336 Primary Health Centres in the State 1239 are in permanent buildings and 56 Primary Health Centres are under construction.
b) Only 91 Primary Health Centres are located in Private Buildings.
c) The Government will take up construction of permanent buildings for the remaining 91 Primary Health Centres in phases.

శ్రీ గద్దె బాబూ రావు :- అధ్యక్షా, పిహెచ్‌సిలకు చాలా వరకు పక్కా భవనాలు నిర్మించడం జరిగింది అయితే కొన్ని సదుపాయాలు అవసరం ఉన్నాయి. అక్కడ వాటర్ ఫెసిలిటీస్ కోసం ఉపయోగిస్తున్న మోటార్స్‌ను, ఆపరేషన్ థియేటర్ ఎక్విప్‌మెంట్‌ను కాపాడే వారు లేకుండా వున్నారు. అందువల్ల అక్కడ థెఫ్ట్ జరిగే అవకాశాలున్నాయి. కనుక అక్కడ వాచ్‌మెన్‌ను నియమించవలసిన అవసరం ఎంతైనా వుంది. కనుక వాచ్‌మెన్‌ను నియమిస్తారా? అలాగే ఇంకా కొత్తగా కట్టవలసిన భవనాలు ఎన్న ఉన్నాయి? అవి ఎన్ని ప్రోగ్రెస్‌లో ఉన్నాయి? అలాగే త్రి ఫేస్ట్ కరెంట్ అవసరం అక్కడ చాలా వుంది. కొత్త బిల్డింగ్స్ వచ్చిన తరువాత ఈ త్రీ ఫేస్డ్ కరెంట్ ఉంటే తప్ప మోటార్స్ రన్ కావడం లేదు.. ఆ ఇబ్బందులను అధిగమించే ఏర్పాట్లు చేస్తారా? అసలు ఎన్ని సబ్ సెంటర్స్ ఉన్నాయి? వాటికి కూడా మనం భవనాలు నిర్మించవలసిన అవసరం వుంది . వాటిని నిర్మిస్తారా? పిహెచ్‌సి లకు హెడ్ క్వార్టర్ హాస్పటల్స్‌కు నాన్ అఫిషియల్స్, అఫిషియల్స్‌తో కమిటీలు వేశారు. కమిటీలకు నిధులు ఇస్తారు. దానిలో రూ. 500 గానీ, 1000 గానీ పెట్టి వాచ్‌మెన్‌ను గానీ, స్వీపర్‌ను గానీ పెట్టుకోవచ్చు. ఆ నిధులతో వాచ్‌మెన్, స్వీపర్ వంటి వారిని నియమించి , సెంటర్స్‌ను సక్రమంగా వినియోగించాలని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డి :- అధ్యక్షా, ప్రతి పిహెచ్‌సి కి కొంత డబ్బు ఎలకేట్ చేయడం జరిగింది. ఆ నిధులతో హాస్పటల్ ఎడ్వైజరీ కమిటీ వాచ్‌మెన్, స్వీపర్స్‌ను కంటిన్‌జెన్సీ కింద అపాయింట్ చేసుకోవడానికి అవకాశం వుంది. ఇక్కడ 56 కత్త పిహెచ్‌సి భవనాలు నిర్మాణంలో వున్నాయి. 91 పిహెచ్‌సిలకు మళ్లీ భవనాలు కట్టవలసి వుంది వాటిని ఫేజ్డ్ మేనర్‌గా తీసుకుంటామని గౌరవ సభ్యులకు నేను తెలియజేస్తున్నాను. ఈ త్రీ ఫేజ్డ్ ఎలక్ట్రిసిటీ ఎక్కడ అవసరం అయితే అక్కడ ఎడ్వయిజరీ కమిటీ అవసరం వుంటే తీసుకొనడానికి అవకాశం కలుగచేస్తున్నారు. ఈ నాడు 10,538 పిహెచ్‌సిలు, 68 సబ్ సెంటర్స్ వున్నాయి. కొన్నింటికి బిల్డింగ్స్ లేవు. ఫేజ్డ్ మేనర్‌గా మనం బిల్డింగ్స్ నిర్మించడానికి అవకాశం వుంది కొన్నిటిని ఈ సంవత్సరం చేపట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వేణు గోపాల రెడ్డి (రాయదుర్గ్):- అధ్యక్షా, పిహెచ్‌సిలకు ప్రతి మండల హెడ్ క్వార్టర్‌లో చాలా చోట్ల ప్రభుత్వం వద్ద నుంచి మంజూరైన నిధులతో కొత్త భవనాలు కడుతున్నారు. కానీ ఉదాహరణ తీసుకుంటే నా నియోజక వర్గం కనేగల్‌లో దాదాపు నాలుగు సంవత్సరాలుగా ఆ బిల్డింగు కొట్టడం పూర్తి కాలేదు. ఇప్పుడు దానని వైద్య విధాన పరిషత్తుకు ఇచ్చే ఏర్పాటు చేయడం జరిగింది మందుల కొరత చాలా వుంది ఫండ్స్ కొరత వల్ల మందులు రావడం లేదు. వాచ్‌మెన్‌ను తీసుకోవడానికి

డబ్బులు వినియోగిస్తే ఇబ్బందులు తొలగుతాయి కాబట్టి ఆ విషయమై ఒక ఆలోచన చేయాలనీ, వాచ్‌మెన్‌కు సపరేట్‌గా వచ్చే విధంగా కార్యక్రమాలను చేయాలి, నిర్మాణంలో జాప్యం జరుగుతున్నదని మంత్రి గారు చెప్పారు. మూడు నాలుగు సంవత్సరాల నుంచి గడువు పెట్టి ఇన్ని రోజులలో పూర్తి చేస్తామన్న విధంగా కార్యక్రమాలను పూర్తి చేయాలని, పెండింగు పనులను పూర్తి చేయాలి. మందులు సక్రమంగా టైము ప్రకారం అందించే విధంగా చేయాలని ఎమ్ఎల్ఏ ఛైర్మన్‌గా యాక్ట్ చేస్తున్నారు కాబట్టి అక్కడ పబ్లిక్ నుంచి చాలా ఇబ్బందులు వున్నాయి. అదే విధంగా పిహెచ్‌సిలలో డాక్టర్స్ తక్కువగా ఉన్నారు. కనేకల్ తాలూకా బార్డర్ అక్కడ లేడీ డాక్టర్స్ లేరు. కనక డాక్టర్స్‌ను నియమించాలని, ప్రజానీకాన్ని ఆదుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి హైమవతి దేవి, శోభా(శృంగవరపుకోట):- అధ్యక్షా, నా నియోజక వర్గంలో మొత్తం 6 పిహెచ్‌సిలు , 2 కన్సెక్టెడ్ హాస్పటల్స్ వున్నాయి. అయితే అనంతగిరి మండలంలో పిహెచ్‌సి ఉంది. దానికి 20 కిమీ దూరంలో సబ్ సెంటర్ వుంది . బిల్డింగ్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనుక భవనాన్ని ఏర్పాటు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. వేపాడ, మాడగడ పిహెచ్‌సి లలో కూడా డాక్టర్స్ లేరు. అక్కడ డాక్టర్స్‌ను ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ అయ్యాజీ వేమ, మాసేపల్లి(నగరం) :- అధ్యక్షా, మా దేవాదుల నియోజక వర్గ పరిధిలో పిహెచ్‌సికి భవనాన్ని పూర్వం దాతలు యిచ్చారు. అది ఇప్పుడు శిధిలావస్తలో వుంది. అందులో డాక్టర్స్ వారు అందుబాటులో వుండేందుకు వీలు లేకుండా వుంది. క్వార్టర్స్ శిధిలావస్తలో వున్నాయి. డాక్టర్స్, స్టాఫ్ నర్స్‌లు, అక్కడ వుండే సిబ్బంది ఉండటానికి వీలు లేని పరిస్థితి వుంది. కనుక ఆ శిథిలావస్తలోని క్వార్టర్స్‌ను తిరిగి నిర్మించడానికి ఏమి చర్యలు తీసుకుంటారు? ఇప్పుడు పిహెచ్‌సిలలో నూతనంగా అనుబంధంగా వస్తున్న కొత్త పద్ధతులను అమలు చేసుకునేందుకు వీలుగా , కొత్త విధానానికి అనుగుణంగా వస్తున్న సౌకర్యాలను కల్పించేందుకు గాను ప్రభుత్వం ఏవిధమైన చర్యలు చేపడుతుందని తమరి ద్వారా మంత్రి గారిని తెలుపవలసిందిగా కోరుతున్నాను.

**ఉ.8.40**

శ్రీమతి సిహెచ్.జగదీశ్వరి(అల్లవరం):అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో అల్లవరం మండలంలో గోడిలంక అనే గ్రామంలో పిహెచ్‌సి మారు మూల వుంది. అయినప్పటికి అక్కడ ఒపి ఎక్కువగా వుంటుంది. బిల్డింగ్ కూలిపోయే స్దితిలో వుంది. అల్లవరం హెడ్‌క్వార్టర్సు సెంటర్లో దాతలు 30 పడకల ఆసుపత్రికి స్థలం కేటాయించడం జరిగింది. గోడిలంకలో ఉన్న పిహెచ్‌సిని హెడ్ క్వార్టర్సులోకి శాంక్షన్ ఇప్పించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

DR. P. SHANKAR RAO ( Shadnagar) : Madam Speaker, my question to the Hon'ble Minister is, is there any proposal to start new Primary Health Centres this year ? మహబూబ్‌నగర్ జిల్లాలో ఏమైనా ప్రపోజల్ వుందా? షాద్‌నగర్ నియోజకవర్గానికి సంబందించి ఒక రిప్రజంటేషన్ కూడా ఇచ్చాము. దానిని ఏమైన కన్సిడర్ చేస్తున్నారా? ప్రస్తుతం ప్రయిమరీ మెడికల్ సెంటరు ఉన్నది దానిని అప్‌గ్రేడ్ చేయడానికి ఆలోచన ఉన్నదా?

శ్రీ సున్నం రాజయ(భద్రాచలం) :అధ్యక్షా, రాష్ట్రంలో పిహెచ్‌సిలకు శాశ్వత భవనాలు వుంటే ఎఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్సు, డాక్టర్సు, బెడ్సు లేని అటువంటి ఆసుపత్రులు ఉన్నాయి. కొన్ని ఉన్నాయి, ఉన్న చోట డాక్టర్సు లేరు. ఉధాహరణకు నల్గొండ జిల్లాలో సాలిగౌరవరం మండలం హెడ్‌క్వార్టర్సు ఉన్న చోట భవనం కట్టారు. దానికి డాక్టర్సు, సిబ్బంది లేకపోవడం వల్ల కుటుంబ నియంత్రణ అటువంటి వాటికి జాప్యం జరుగుతున్నది. బద్రాచలం నియోజకవర్గంలో చర్ల మండలం హెడ్ క్వార్టర్సులో ప్రభుత్వ ఆసుపత్రి సిదిలావస్థలో వున్నది. దానికి నిధులు ఏమైనా ఇస్తున్నారా ? లేదా? ఏజెన్సీ ప్రాంతాలలో

లేడీ డాక్టర్సు లేరు ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? ఏజన్సీ ప్రాంతాలలో సంచార వైద్యశాలలు నడవడం లేదు, వాటికి ఎప్పటిలోగా మొబైల్ టీమ్సు ఏర్పాటు చేస్తారు?

శ్రీ జి. అప్పలసూర్యనారాయణ(శ్రీకాకుళం): అధ్యక్షా, నా నియోజకవర్గంలో గార మండలంలో కళింగపట్నంలో వంశధారా ఫ్లడ్సువల్ల ఒక డిస్‌పెన్సరీ పడిపోయింది. మేము ఆ డిస్‌పెన్సరీని పంచాయితీ భవనంలో పెట్టాము. ఇటీవల సెక్యూరిటీ ఉండడంవల్ల వాళ్లు కూడా ఖాళీ చేయమంటున్నారు. మాకు డిస్‌పెన్సరీకి బిల్డింగ్ శాంక్షన్ చేయమని మీద్వారా హెల్తు అండ్ మెడికల్
మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి(ఆళ్లగడ్డ): అధక్ష్యా, ఈ పిహెచ్‌సిలకు సరైన నిష్పత్తిలో మందులు పంపిణీ జరగడం లేదనే మాట వాస్తవమా? మా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో అహోబిలం పిహెచ్‌సికి 12 సబ్ సెంటర్సు వుంటే ఆలమూరు పిహెచ్‌సికి కేవలం 4 సబ్ సెంటర్సు ఉన్నాయి. అన్నీ పిహెచ్‌సిలకు ఒకే రీతిలో మందులు పంపిణీ చేయడంవల్ల పెద్ద పిహెచ్‌సిలకు మందుల సరఫరా సరిపోవడం లేదు. కాబట్టి జనాభా ప్రాతిపదిక మీద ఎన్ని సబ్ సెంటర్సు వుంటే దానిని ప్రాతిపదికగా తీసుకొని మందులు పంపిణీ చేయాలని అడుగుతున్నాను. ఈ రోజు మందులు పంపిణీ అనేది ఎపిహెచ్ఐడిసి వాళ్లకి ఇచ్చారు. అక్కడ స్థానికంగా ఏ మందులు అవసరం అవుతాయో అవి కాకుండా వాళ్ల దగ్గర ఉన్నటువంటి మందులు మాత్రమే తీసుకుపోవాలని నిబంధనలు పెట్టారు. డిఎంహెచ్ఓ గారికి మందుల పంపిణీలో బాధ్యత అప్పచెప్పే అవకాశం ఏదైనా వుందా? ఆళ్లగడ్డలో ఉన్నటువంటి కమ్యూనిటి హెల్తు సెంటరుకు నాలుగు వేల రూపాయలు మందులు పంపిణీ జరగవలసి వుంటే ఇప్పటిదాకా వారికి మాత్రం నిధులు మంజూరు చేయలేదు. కాబట్టి వెంటనే నిధులు మంజూరు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

DR. M. THIPPESWAMY (Palamnaru): Madam Speaker, in many of the Primary Health Centres there are no basic amenities like water, electricity supply, buildings, cots etc. For example, in Chittoor district, due to non-supply of water, many of the operations are being affected. Therefore, I would like to request the Hon'ble Minister through you to see that every primary health centre should be given 24 hours water supply. Madam, many of the hospitals are located in panchayat buildings and are not being given regular water supply.

Secondly Madam, proper electricity supply should be provided to PHCs

Thirdly, the cots located in PHCs are the ones which were supplied long back and are not in a good condition. Therefore, there is a need to change them.

I would request the Hon'ble Minister through you, to respond to my requests.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఎప్పుడు లేనివిధంగా కొన్ని వేల రూపాయలు ఖర్చు పెట్టి పిహెచ్‌సిలు, 30 పడకల ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు కట్టింది . మెయిన్‌టెనెన్సు లేకపోవడం వల్ల చక్కగా కట్టినటువంటి భవనాలు అన్నీ కూడా పాడైయిన పరిస్థితులలో ఉన్నాయి. మొదలు ఒక సంవత్సరం ప్రభుత్వం స్వీపర్సు ద్వారా మెయిన్‌టైన్ చేసింది. ఇప్పుడు పూర్తిగా నిధులు లేకపోవడంవల్ల మెయిన్‌టైన్ చేయడం చాలా ఇబ్బంది. దానిపైన మంత్రిగారి దృష్టికి తీసుకొనివచ్చాను. నా నియోజకవర్గం పరిధిలో సిలారు, డి.జి.పురం, కొత్తపల్లి ఈ మూడు పిహెచ్‌సిలు సిధిలావస్థలో ఉన్నాయి ప్రభుత్వం డిఎంహెచ్ఓ నుంచి రిపోర్టు తెప్పించుకొని తక్షణమే మంజూరు చేయవలసిన అవసరం వుంది. ఎందుకంటే డాక్టర్సు వారియొక్క విధులు నిర్వహించడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. పూర్తిగా సిధిలావస్థలో ఉన్నాయి, కాబట్టి ఈ మూడు పిహెచ్‌సిలకు డిఎంహెచ్ఓ నుంచి నిధులు మంజూరు చేయించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఎన్.జనార్దన్‌రెడ్డి: అధ్యక్షా, వేణుగోపాలరెడ్డిగారు కనికల్‌లో ఉన్న పిహెచ్‌సిని ఎపివివిపికి ట్రాన్స్‌ఫర్ చేశారని అన్నారు. కొన్ని ఆసుపత్రులను ఎపివివిపికి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఇప్పుడు కేవలం 627 పిహెచ్‌సిలు ఎపిఇఆర్‌పితో నిర్మిస్తుంటే 601 పూర్తి అయినాయి. కేవలం 26 మాత్రమే ఉన్నాయి. వాటిని కూడా త్వరితగతిని ఒకటి, రెండు నెలల్లో పూర్తి చేస్తాము. డాక్టర్సు తక్కువ ఉన్నారని చెప్పారు, అది వాస్తవం, వెంటనే రిక్రూట్‌మెంటు చేస్తున్నామని చెప్పి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. శోభా హైమవతిగారు అనంతగిరిలో ఒక పిహెచ్‌సి వుంది అక్కడ సబ్‌సెంటర్‌కు బిల్డింగ్ కావాలని కోరారు, శాంక్షన్ చేయిస్తామని చెప్పి నేను మనవిచేస్తున్నాను. డాక్టర్సు పోస్టులను ఖచ్చితంగా భర్తీ చేయడం జరుగుతుంది. వేమా గారు క్వార్టర్సు బిల్డింగ్స్ సిధిలావస్థలో ఉన్నాయని చెప్పారు. వాటికి కూడా మెయిన్‌టైన్‌కు గ్రాంట్సు కాని రిపేర్సుకు డబ్బులు కాని ఇవ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. అల్లవరం మండలంలో గుడిలంక పిహెచ్‌సి బిల్డింగ్ కూలిపోయే ప్రమాదం అని చెప్పారు, అధికారులను పంపించి ఎస్టిమేట్సు వేయించి వాటి అన్నీటిని కూడా రిపేరు చేయించడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం 85 కొత్త పిహెచ్‌సిలు ఇస్తున్నాము. మహబూబ్‌నగర్ జిల్లాలో కొన్ని ఇవ్వడం జరిగింది. షాద్‌నగర్‌లో ప్రతిపాదనలు నా దగ్గర లేవు , పంపితే దానిని పరిశీలిస్తామని చెప్పి మనవిచేస్తున్నాను. శోభానాగిరెడ్డిగారు మందులు పంపిణి సక్రమంగా జరగడం లేదని తెలియచేశారు. పిహెచ్‌సిలు సక్రమంగా పనిచేసి మందులు అధికంగా వినియోగించుకొంటే ఎబిసి గ్రేడ్ క్రింద విభజించుకొన్నాము. దాని ప్రకారంగా మందులు ఎక్కడైతే అధికంగా యూజ్ ఉన్నదో దానికి అదే విధంగా ఎవాల్యువేటు చేసుకొని మందులు కూడా అధికంగా సప్లయి చేయడం జరుగుతుందని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. తిప్పేస్వామిగారు అడిగారు, వాటర్ సప్లయి, విద్యుచ్ఛక్తి, కాట్సు కాని ఏమైనా చెడిపోయి వుంటే వాటిని రిప్లేస్ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుంది. దానికి కూడా నిధులు ఉన్నాయనిచెప్పి తెలియచేస్తున్నాను. అచ్చన్నాయుడుగారు అడిగారు, మెయిన్‌టెనెన్సు కోసం ప్రతి సంవత్సరం గ్రాంట్సు ఇవ్వడం జరుగుతోంది. వాళ్ల 3 పిహెచ్‌సిలు భవనాలు బాగా లేవని చెప్పారు. వాటిని కూడా అధికారులను పంపించి తనిఖీ చేయించి అవసరమైన చర్యలు చేపడతామని తెలియచేస్తున్నాను. అప్పల సూర్యనారాయణగారు కళింగపట్నంలో బిల్డింగ్ కూలిపోయింది వేరే బిల్డింగ్‌లో పనిచేస్తున్నదని చెప్పారు. వాటికి ఈయొక్క సంవత్సరంలోనే నిధులు కేటాయించేందుకు పరిశీలిస్తామని చెప్పి తెలియచేస్తున్నాను.

ఉ.8.50

రాజయ్యగారు మాట్లాడుతూ చర్ల పి.హెచ్.సి. శిథిలావస్థలో ఉన్నదని చెప్పారు. ఆవిధంగా శిథిలావస్థలో ఉన్న బిల్డింగ్స్ చాలా ఉన్నాయి. వాటిని పునరుద్ధరించవలసిన అవసరం ఉన్నది. వాటిని పరిశీలిస్తాము. మెడికల్ యూనిట్స్ పనిచేసే విధానం రెవ్యూచేసి మన రాష్ట్రంలో ప్రైమరీ హెల్త్ కేర్ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవటం జరుగుతోందని మనవిచేస్తున్నాను.

## ప్రభుత్వ ఆసుపత్రులకు మందుల సరఫరా

**ప్రశ్న నెం . 199(4355)**

Sri N. Varadarajula Reddy (Proddututuru) Madam Speaker, will the Hon'ble Minister for Health, Medical and Family Welfare be pleased to state

a. Whether it is a fact that the Government is spending crores of rupees on provision of better Medicare to the poor;
b. if so, the amount sanctioned to Osmania Government General Hospital, Hyderabad, Cuddapah and Ananthapur Government Hospitals;
c.Whether the Hospital authorities are not supplying costly medicines and patients are forced to purchase medicines from outside; and
d.If so, the action taken in this regard?

**DR. N. JANARDHAN REDDY:**

a.Yes sir.
b.The budget sanctioned for the supply of drugs, consumables and buildings maintenance grant during 2001-2002 is as follows:-

| Name of Hospital | 670 Drugs Rs. | 240 Material Supplies(Rs.) | 460-CT&S Rs. | Buildings Rs. | Total Rs. |
|---|---|---|---|---|---|
| Osmania General Hospital, Hyd. | 2,47,76,000 | 93,48,000 | 4,51,000 | 1,36,00,000 | 4,81,75,000 |
| Govt. Hospital Cuddapah. | 28,00,000 | 4,20,000 | 1,40,000 | 15,00,000 | 48,60,000 |
| Govt. Hospital, Anantapur. | 4,80,000 | 9,00,000 | 3,75,000 | 33,04,000 | 50,59,000 |

c.All the essential medicines are being supplied including costly medicines;
d.Does not arise.

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి: మేడమ్, మంత్రిగారు సమాధానంలో హాస్పటల్స్‌కు సఫిషియెంట్‌గా డబ్బులు ఇస్తున్నామని చెబుతున్నారు. ఒక్కొక్క రోజుకు ఎంత డబ్బు ఖర్చుపెడుతున్నారు? ఎంతమంది పేషంట్స్ హాస్పటల్‌కు వస్తున్నారు? హాస్పటల్‌కు వచ్చే పేషంట్స్‌కు మందులు ఇచ్చేందుకు కేటాయించే డబ్బు చాల టంలేదు. కడప, అనంతపురంల లో దాదాపు వెయ్యిమంది అవుట్ పేషంట్స్, నూరు మంది ఇన్‌పేషంట్స్ ఉంటూంటారు. ఒక్కొక్క పేషంట్‌పై రూపాయి కూడా ఖర్చుపెడుతున్నట్లు లేదు. ఇంత తక్కువ డబ్బులు ఇస్తూ సరిపోయినంత డబ్బు ఇస్తున్నామని మంత్రిగారు చెప్పటం వాస్తవం కాదు. ఒక మనిషికి ఎంత కేటాయిస్తున్నారు? రోజుకు ఎంత ఖర్చవుతుంది? పేషెంట్స్ మీద రోజుకు ఎంత ఖర్చుపెడుతున్నారు? మీరిచ్చే డబ్బు ఎంత? వచ్చే పేషంట్స్ ఎంతమంది? పేషంట్‌కు రూ.1.50 పైసలు కూడా ఖర్చుపెట్టటంలేదు. ఇచ్చిన డబ్బులో కూడా కొంత లాప్స్ అవుతున్నది. ఆ డబ్బు ఎందుకు లాప్స్ చేస్తున్నారు? ఈవిషయం మీ దృష్టికి వచ్చిందా? ఆవిధంగా చేసినవారిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? కడపలో సి.టి. స్కాన్ ఉన్నది. ఆరు నెలలనుండి అది పనిచేయటంలేదు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి కూడా వచ్చింది. అయినప్పటికీ ఇప్పటివరకు దీనిని పనిచేయించే పరిస్థితి లేదు. ఉస్మానియా జనరల్ హాస్పటల్‌కు పి.ఎ.సి. కమిటి వెళ్లి మరుగుదొడ్లు చాలా దారుణంగా ఉన్నాయని రిపోర్ట్ ఇచ్చింది. దానిపై ప్రభుత్వం ఏ చర్యలు తీసుకున్నది? శాసనసభా కమిటి ఇచ్చిన రిపోర్ట్‌పైనే చర్య తీసుకోలేదు. దీనిని ప్రభుత్వం పట్టించుకోవటంలేదు. రోగులు చాలా అధ్వాన్నమైన స్థితిలో ఉన్నారు. మురుగుదొడ్లు క్లీన్ చేయటంలేదు. పేషంట్స్ రక్తపరీక్ష , మలమూత్ర పరీక్షలు బయటచేపించుకోవలసి వస్తోంది. అక్కడ పరీక్షలు సక్రమంగా చేయటం లేదు. ప్రతిదానికీ బయటకు వెళ్లమంటున్నారు. యూజ్ అండ్ త్రో సిరంజ్‌లను వాడటంలేదు. ఒక సిరంజ్‌ను 20 మందికి, 50 మందికి, 100 మందికి వాడుతున్నారు.

ఎయిడ్స్‌గురించి మన సభలోనే పెద్దయెత్తున చర్చ జరిగింది. వాడిన సూదులే వాడుతుంటే ఎందుకు ఎయిడ్స్ రాదు? ప్రతి పేషంట్‌కు యూజ్ అండ్ త్రో సూదులు వాడాలి. మందులు సఫిషియెంట్‌గా ఉన్నాయని మంత్రిగారు చెబుతున్నారు. మా గవర్నమెంట్ హాస్పటల్ ఎడ్వయిజరీ కమిటి ఛైర్మన్‌ను నేను. మా హాస్పటల్‌లో పోయిన నెలలో మీటింగ్ పెట్టాము. మందులు లేనందున రూ.20,000 ఖరీదుచేసే మందులు మేమే కొనుగోలు చేశాము. కట్లు కట్టటానికి బట్ట లేదు, ఎక్స్‌రేలు లేవు. ఈ పరిస్థితిని సరిచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్దనరెడ్డి: కడప హాస్పటల్‌లోగాని, మరేదైనా ఎ.పి.వి.వి.పి. హాస్పటల్‌లోనైనా పర్ బెడ్‌కు పర్ ఇయర్‌కు రూ.8000 మెడిసిన్స్ కొరకు కేటాయిస్తున్నాము. అదికాక 200 పడకల హాస్పటల్‌లో అదనంగా ప్రతి బెడ్‌కు రూ.100 విలువైన మెడిసిన్స్ ఎమర్జన్సీలో కొనుగోలు చేయటానికి డాక్టర్లకు అధికారం ఇచ్చాము. ఎక్కువ మందులు అవసరమైతే హాస్పటల్స్‌లో స్టోర్స్ ఉంటున్నాయి. అవసరమైన మందులు ఎక్స్‌ట్రాగా ఇవ్వటం జరుగుతోంది. డబ్బులు లాప్స్ అవుతున్నాయని గౌరవసభ్యులు చెప్పారు. ఎమర్జన్సీ క్రింద కేటాయించే రూ.100 డబ్బును కొన్ని హాస్పటల్స్ వినియోగించుకోని విషయం మా దృష్టిలో ఉన్నది. వాటిని కూడా క్లోజ్‌గా మానిటర్ చేస్తున్నాము. కడపలో సి.టి.స్కాన్ ఇవ్వాలి. గౌరవసభ్యులు అల్ట్రా సౌండ్ అడిగి ఉంటారు. అసెంబ్లీలో చర్చకు వచ్చిన సందర్భంగా బయో మెడికల్ ఇంజనీర్స్‌ను రాష్ట్ర వ్యాప్తంగా హాస్పటల్స్ అన్నింటికీ పంపించి కొనుగోలు చేసిన ఎక్విప్‌మెంట్ సరిగా పనిచేస్తున్నాయా, లేదా అనే విషయం ఎవాల్యుయేట్ చేస్తున్నాము. ఉస్మానియా జనరల్ హాస్పటల్‌లో మరుగుదొడ్లు సరిగా లేవని చెప్పారు. గతంలోనే కాదు రీసెంట్‌గా కూడా నేను ఉస్మానియా జనరల్ హాస్పటల్‌కు వెళ్లి చూశాను. వాటి రిపెయిర్స్, శానిటేషన్ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటాము.

పరీక్షల నిమిత్తం బయటకు వెళ్లటం అనేది ఈనాడు లేదు. ఉస్మానియాలో సి.టి.స్కాన్ పనిచేస్తోంది. ఎక్స్‌రే, ఫిల్మ్స్ కొరత ఏ మాత్రం లేదు. మిగిలిన పరీక్షలన్నీ అక్కడ జరుగుతున్నాయి. మందుల కొరత లేదు. ఈ సంవత్సరం కూడా బడ్జెట్‌లో అదనంగా కేటాయించాము. గౌరవసభ్యులు హాస్పటల్ అడ్వయిజరీ కమిటీకి ఛైర్మన్‌లుగా ఉన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి, నా దృష్టికి తీసుకురాగలరని మనవిచేస్తున్నాను. ఎక్కడా మందుల కొరత లేకుండా మందులు సప్లై చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్): ఇది చాలా ప్రధానమైన సమస్య. మంత్రిగారు ఇచ్చిన సమాధానాన్ని మీరు ఒకసారి చూడండి. ఉస్మానియా జనరల్ హాస్పటల్‌కు రూ.4,81,75,000 శాంక్షన్ చేశామని చెప్పారు. భవనాల కొరకు రూ.1,36,00,000 కేటాయించామని చెబుతున్నారు. ఆర్ అండ్ బి వారు బిల్డింగ్స్ మెయింటెనెన్స్ కోసం ఖర్చుచేస్తున్నారు. అటువంటప్పుడు మరలా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌వారు డబ్బు ఎందుకు ఖర్చుపెట్టాలి? డ్రగ్స్ కొరకు రూ.2,47,76,000 ఇస్తున్నట్లు చెబుతున్నారు. ఇన్ని కోట్లు మీరు ఉస్మానియా హాస్పటల్‌కు పేషెంట్స్ కొరకు ఇచ్చేవారైతే బయటనుండి మందులు ఎందుకు పర్చేజ్ చేయవలసి వస్తోంది? సంవత్సరానికి ఎంతమంది పేషెంట్స్ అక్కడకు వెళుతున్నారు? పేదప్రజలకు మనం ఏరకంగా మందులు ప్రొవైడ్ చేస్తున్నాము? బర్నింగ్ కేసెస్, ఇతర యాక్సిడెంటల్ కేసెస్‌వారు బయటనుండి మందులు పర్చేజ్ చేస్తున్నారు. నావద్ద డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్, నిమ్స్, హైదరాబాద్ వారు ఇచ్చిన ఆడిట్ రిపోర్ట్ ఉన్నది. వారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. "I am to forward with the Audit Report on the accounts of the NIMS, Hyderabad for the year 1999-2000 for taking necessary action". ఈ రిపోర్ట్‌లో చాలా క్లియర్‌గా వారు మెన్షన్ చేశారు. అధికారులు సుమారు రూ.45 లక్షలు, as verified from the Stock Register, Volume (D) at page 265 .............

**{Bell}**

I am just briefing. నావద్ద ఆడిట్ రిపోర్ట్ ఉన్నది. నిమ్స్‌లో కోట్ల రూపాయలు అవకతవకలు జరిగాయని తెలిపే ఆడిట్ రిపోర్ట్ నావద్ద ఉన్నది. తమరికి పంపిస్తాను. ఆడిట్ రిపోర్ట్ వారికి వచ్చిందా, లేదా? వెరిఫై చేసుకోండి. నేను పంపిస్తాను, వెరిఫై చేయండి. కోట్లాది రూపాయల మందులు సప్లై చేస్తున్నాము.

ఉ. 9.00

ఈరకంగా కోట్లాది రూపాయలు మిస్‌యూజ్ అవుతున్నాయి. ఉస్మానియా ఆసుపత్రిలో సి.టి.స్కాన్ తీసుకోవాలంటే అక్కడ తీయకుండా సి.డి.ఆర్.కు పంపిస్తున్నారు. సి.టి.స్కాన్ అక్కడే తీయటానికి మీరు చర్యలు తీసుకుంటారా? అదేవిధంగా ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌వారు ఉస్మానియా హాస్పటల్ బిల్డింగ్ మెయింటెనెన్స్ కోసం రూ.1.36 కోట్లు ఖర్చుపెడుతున్నారు. వారు ఖర్చుపెడుతున్నప్పుడు మీరు కూడా ఎందుకు దానికోసం ఖర్చుపెడతారు? దానిని ఆపుచేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): అధ్యక్షా, ఉస్మానియా ఆసుపత్రికి సంబంధించి మందులకు రిక్విజిషన్ పంపించినా అవి దొరకటంలేదు, దొరికినా అవి క్వాలిటీగా ఉండటంలేదు. ఇది మీ దృష్టికి వచ్చిందా, లేదా? అందువల్ల పేషంట్స్ మోర్‌దేన్ 50% బయటనుండే మందులు కొనుక్కుంటున్నారు. కాబట్టి మీరు ఉస్మానియా ఆసుపత్రికి రెండు క్వార్టర్ల కొరకు మందుల కొనుగోలు నిమిత్తం డబ్బులు ఎంత రిలీజ్ చేశారు? దానికి సంబంధించిన డేట్ చెప్పండి.

శ్రీ ఎమ్. ధర్మారావు(హనుమకొండ): అధ్యక్షా, ఈ ఆసుపత్రులకు సరఫరాచేసే మందులను రాష్ట్ర స్థాయిలో కొనుగోలు చేయకుండా స్థానిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని హెచ్.జి.ఎస్. ద్వారా కొనుగోలు చేయటంలో ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటి? ఈ మందుల కొనుగోలును డీసెంట్రలైజ్డ్ పద్ధతి ద్వారా పర్చేజ్ చేయటంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బంది ఏమిటి? ఈమధ్య ఆసుపత్రుల్లో నాసిరకమైన మందులు సరఫరా చేస్తున్నారని పేపర్లలో వస్తున్నది. ఈ నాసిరకమైన మందుల కొనుగోలుకు సంబంధించి ఎంతమంది అధికారులను మీరు సస్పెండ్ చేశారు? ఎవరిపైనైనా చర్య తీసుకున్నారా? వరంగల్ ఎమ్.జి.ఎం. ఆసుపత్రిలో కోబాల్ట్ యూనిట్ ఒక సంవత్సరం నుండి పనిచేయటంలేదు. దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి(కమలాపురం): అధ్యక్షా, ఒక బెడ్‌కు ఒక సంవత్సరానికి రూ.8,000 చొప్పున ఖర్చుచేస్తున్నట్లు మంత్రిగారు శెలవిచ్చారు. ఇది ఎంతమాత్రం సరిపోదు. ఎప్పుడో పూర్వం ఉన్న లెక్కల ప్రకారం ఇప్పుడు కూడా ఇస్తే ఏవిధంగా సరిపోతుంది? దీనిని పెంచవలసిన అవసరం లేదా అని అడుగుతున్నాను. వైద్య సిబ్బంది మీద, పారా మెడికల్ సిబ్బంది మీద టీచింగ్ హాస్పటల్స్‌లో ఒక్కొక్క పేషంట్‌కు ఎంత ఖర్చుపెడుతున్నారు? అదేవిధంగా టీచింగ్ హాస్పటల్స్‌లో గుండెజబ్బు, కిడ్నీల జబ్బుల కొరకు ట్రీట్‌మెంట్ ఇవ్వటం కొరకు తగిన పరికరాలు లేకపోవటంవల్ల ప్రజలు కార్పొరేట్ హాస్పటల్స్‌కు వెళ్లవలసి వస్తోంది. అక్కడ ట్రీట్‌మెంట్ తీసుకోవటానికి అయ్యే ఖర్చును భరించే స్థితిలో బీదప్రజలు లేరు. ఈమధ్యనే టైమ్స్ ఆఫ్ ఇండియాలో ఒక వార్త వచ్చింది. ఒక పూర్ రీవర్ బోయ్‌కు కాన్‌జనిటల్ హార్ట్ డిసీజ్ వస్తే వైద్య సదుపాయం కొరకు సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ నుండి రూ.20,000 మంజూరుచేశారని పేపర్లో వచ్చింది. ఈ రూ.20,000/లతో ఆ జబ్బు నయం చేసుకోవటానికి సరిపోతుందా? అటువంటిది లేకుండా సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ క్రింద ఎంత డబ్బు వస్తుందో ఆ డబ్బును టీచింగ్ హాస్పటల్స్‌లో పెట్టి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి పూర్ పీపుల్‌కు సహాయం అందించటానికి ఇబ్బంది ఏమిటి?

డా. జి. ఉమ(తెనాలి): అధ్యక్షా, ఆసుపత్రులలో మందుల సరఫరా కోసం ఎటువంటి కొరత లేదని గౌ.మంత్రి గారు తెలిపారు. చాలా సంతోషం. అయితే మందుల సరఫరా కోసం ఆసుపత్రులు పంపిస్తున్న ఇండెంట్‌ను మెడికల్ స్టోర్స్‌లో వున్న ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ వారు పరిశీలించి రెకమెండ్ చేసిన మందులనే శాంక్షన్ చేసి పంపిస్తున్నారు. ఈ మెడికల్‌కు సంబంధించిన విషయాలలో ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌వారికి సరైన అవగాహన ఉండదు కాబట్టి వారి ద్వారా కాకుండా డ్రగ్స్

స్టోర్స్‌కు సంబంధించిన మెడికల్ డిపార్ట్‌మెంట్‌వారికే ఆ అధికారం ఉంచినట్లయితే బాగుంటుంది. అదేవిధంగా ఎమర్జన్సీ డ్రగ్స్ లేకపోతే చాలా హాస్పటల్స్‌లో పేషంట్స్ బయటనే కొనుగోలు చేయవలసి వస్తోంది. కాబట్టి ఎమర్జన్సీ డ్రగ్స్‌ను అన్ని హాస్పటల్స్‌లో తప్పనిసరిగా సరఫరా చేయవలసినదిగా కోరుతున్నాను.

డా. జి. కుతూహలమ్మ(వేపంజేరి): అధ్యక్షా, ప్రజులకు మెరుగైన సేవలు అందించటానికి కోట్లాది రూపాయలు ప్రభుత్వం ఈ వైద్య సేవలకు ఖర్చుపెడుతున్నట్లు చెబుతున్నారు. మెరుగైన సేవల సంగతి దేవుడెరుగు సామాన్య సేవలు కూడా ప్రభుత్వ డాక్టర్లు అందించటంలేదు. అలాంటివారికి కనీస సేవలు అందించమని ఆదేశాలు డాక్టర్లకుఆదేశాలు ఇస్తారా? ఆవిధంగా డాక్టర్లకు ఆదేశాలిచ్చి ప్రజలకు కనీస సేవలైనా అందించే సౌకర్యం కల్పించవలసినదిగా కోరుతున్నాను. చిత్తూరు పట్టణంలో వైద్య విధాన పరిషత్ హాస్పటల్ ఉంది. దానికి కాంపౌండ్ వాల్ లేకపోవటంవల్ల ఎన్‌క్రోచ్‌మెంట్స్ జరిగాయి. అందువల్ల అక్కడి పరిసరాలు దెబ్బతిన్నాయి. అక్కడ నీటిసరఫరా కూడా లేనందువలన డాక్టర్లు ఆపరేషన్స్ చేయవలసి వచ్చినప్పుడు పేషంట్స్‌ను తిరుపతికో, వేలూరుకో పంపిస్తున్నారు. ఆవిధంగా పేషంట్స్ వెళ్లటానికి హాస్పటల్‌లో కనీసం అంబులెన్స్ సౌకర్యం కూడా లేదు. కాబట్టి ఆంబులెన్స్ సౌకర్యం ఏర్పాటుచేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(నల్లమడ): అధ్యక్షా, సబ్‌సెంటర్స్‌గాని, పి.హెచ్.సి.లుగాని, ఏరియా ఆసుపత్రులుగాని, డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రులుగాని చాలాచోట్ల డాక్టర్లు మరియు మెడికల్ సిబ్బంది ఖాళీలు చాలా ఉన్నాయి. కొని ఆసుపత్రులలో లేడీ డాక్టర్లు లేనందున చాలా ఇబ్బందులు ఎదురౌతున్నాయి. కాబట్టి వారిని నియమించటానికి కాంట్రాక్ట్ బేసిస్ మీద ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకసిర): మేడమ్ స్పీకర్, మంత్రిగారు హాస్పటల్స్‌లో కాస్ట్‌లీ మందులకు కూడా ఎటువంటి కొరత లేదన్నారు. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో సంవత్సరానికి రూ.4.80 లక్షలు డ్రగ్స్ కోసం కేటాయించామని చెబుతున్నారు. రాష్ట్రంలోని ఆసుపత్రులలో ప్రతిరోజుకనీసం వెయ్యిమంది అయినా అవుట్‌పేషంట్స్‌గా వస్తుంటారు. ఆ లెక్కన సంవత్సరానికి 3,50,000 మంది అవుట్ పేషంట్స్ ఆసుపత్రులకు వస్తూంటారు. ఆ లెక్కన మీరు కేటాయిస్తున్న డబ్బు రోగికి ఒక్క రూపాయి చొప్పున కూడా రాదు. అటువంటప్పుడు ఖరీదైన మందులకు కొరతలేదని మంత్రిగారు చెప్పటం అంటే ఈ ఒక్క రూపాయికి ఖరీదైన మందులు, డిస్పోజబుల్ సిరంజ్‌లులాంటివి వస్తాయా అని అడుగుతున్నాను. ఆసుపత్రుల్లో ఇన్‌పేషంట్స్‌కు బెడ్‌కు ఇంతని కేటాయించడమే కాకుండా అవుట్ పేషంట్స్ సంగతి కూడా ఆలోచించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

ఉ.9.10

ఒక హాస్పటల్‌కు నేను ఛైర్మన్‌గా ఉన్నాను. డాక్టర్స్ పెట్టిన ఇండెంట్ ప్రకారం మందులు ఇవ్వరు. అవసరం ఉన్న మందులు ఇవ్వడం లేదు. వారిచ్చినవే తీసుకోవాలి. ఆ రకంగా కాకుండా అవసరమైన మందులు సప్లయ్ చేస్తారా? మందుల కొనుగోలులో అవకతవకలు జరుగుతున్నాయి. వాటిని నివారించాలి.

**SMT. R. SHOBHA (Madanapalli):** Madam Speaker, I have been asking this question repeatedly. Though the Government had replied positively no action has been initiated in the matter. In my constituency viz., Madanapalli there is a six-bedded Primary Health Centre in B.Kothakota, where the inflow of patients is increasing day by day. I have been requesting the Hon'ble Minister for upgradation of this P.H.C. to 30 bedded P.H.C. but so far no action has been taken in the matter.

శ్రీ జె. రత్నాకర రావు(బుగారం) : నా నియోజక వర్గంలోని ఓరుట్ల మండలంలో పి. హెచ్.సి లేదు. గతంలో రెండు సార్లు చెప్పాము. శాంక్షన్ చేశారు. ల్యాండ్ కూడా ఉంది. ఈ సారయినా బిల్డింగ్ కట్టడానికి ఆలోచిస్తారా? సారంగాపూర్ మండలంలో

బీర్పూర్ అనే గ్రామం ఉంది. చాలా ఇంటీరియర్ విలేజ్. తరువాత 20 గ్రామాలు వచ్చాయి. అదనంగా మరొక పి.హెచ్.సి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు): ప్రభుత్వం ఉచితంగా మందులు ఇవ్వడం అనేది పాత జ్ఞాపకంగా మారుతోంది. ప్రభుత్వ హాస్పటల్స్‌లో గాజుగుడ్డ నుంచీ సెలైన్ బాటిల్ వరకూ ప్రతిదీ బయట నుంచి తెచ్చుకోవాలి. ఎయిడ్స్‌కు వాడే మందుల మీద మొత్తం డ్యూటీస్‌ను ఫ్రీగా చేశారు. కానీ మన రాష్ట్రంలో మందుల ధరలలో ఏ మాత్రం మార్పు లేదు. ట్యాక్సేషన్ తగ్గిస్తారా? కనీసం గవర్నమెంట్ హాస్పటల్స్‌లో కూడా సప్లయ్ చెయ్యడం లేదు. గుంటూరులో కానీ, నెల్లూరకానీ రూయా హాస్పటల్‌లో కానీ అన్ని చోట్ల బయట నుంచే తెచ్చుకోవలసిన పరిస్థితి ఉంది. ఇచర్య తీసుకోవాలి.

డా. కె. రేవతీపతి(టెక్కలి): ఉత్తరాంధ్రలో గల విశాఖపట్నంలోని కింగ్‌జార్జి హాస్పటల్‌లో విశాఖపట్నం వారికే కాక శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల వారికి కూడా ఉపయోగిస్తుంది. ఒకే హాస్పటల్. 2000వ సంవత్సరంలో పీడియాట్రిక్ యూనిట్‌ను హైదరాబాదుకు తరలించారు. ఈ విషయాన్ని ఆనాడే అసెంబ్లీలో ప్రస్తావించాము. మరొక యూనిట్‌ను కొత్తగా ఏర్పాటు చేస్తామన్నారు. కానీ ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. ఎటువంటి చర్యలు తీసుకుంటారు? సంవత్సరన్నర క్రితం కింగ్‌జార్జి హాస్పటల్‌లో ఆంజియోగ్రామ్ యూనిట్‌ను రు. 1 కోటి ఖర్చు చేసి కొన్నారు. కానీ అది నిరుపయోగంగా ఉంది. అప్పుడు ప్రశ్న వేస్తే ప్రారంభిస్తామని చెప్పారు. దానిని ఓపెన్ చెయ్యలేదు.

మేడమ్ స్పీకర్: డిమాండ్స్‌లో మాట్లాడండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డి: మేడమ్ స్పీకర్, నాగేందర్‌గారు అడిగారు. రు. 1 కోటి 36 లక్షలు ఆర్ అండ్ బి వారిది, మీరెందుకు ఖర్చు చేయాలన్నారు. ఆర్ అండ్ బి నుండి మెయిన్‌టెనెన్స్‌ను మెడికల్ అండ్ హెల్త్‌కు బడ్జెట్‌తో సహా ట్రాన్స్‌ఫర్ చేశారు. కనుక మా కార్పొరేషన్ ద్వారానే రిపేర్ చేయించడం జరుగుతుంది. మందులు బయట కొనాల్సి వస్తోందని చెప్పారు. లోకల్‌గా హాస్పటల్స్ సూపరిటెండెంట్స్‌కు 20 శాతం నిధులు ఇస్తాము. దాని నుంచి అవసరమయినప్పుడు పేద ప్రజలకు సప్లయ్ చేసే అవకాశం ఉంది. బయట నుంచి తెచ్చుకునే అవసరం ఉండదు. స్టేట్ ఇల్‌నెస్ ఫండ్ క్రింద వివిధ డిపార్ట్‌మెంట్స్‌కు కొంత డబ్బు ఇచ్చాము. ఇంప్లాంట్స్ వంటివి పేదలకు అవసరమయితే, ఆ డబ్బు నుంచి ఖర్చు చెయ్యడం జరుగుతుంది. నిమ్స్ ఆడిట్ రిపోర్టు గురించి చెప్పారు. దానిని పరిశీలించి తప్పులు జరిగి ఉంటే చర్యలు తీసుకుంటాము. ఇప్పటికీ సి.టి స్కాన్ కోసం సి.డి.ఆర్‌కు పంపుతున్నారని అన్నారు. అది వాస్తవం కాదు. ప్రతి రోజు 25 నుంచీ 30 వరకూ స్కానింగ్‌లు మన హాస్పటల్స్‌లోనే జరుగుతున్నాయి. నర్సింహయ్యగారు మాట్లాడుతూ అవసరమైన మందులు లేవని, క్వాలిటీ సరిగ్గా లేదని అన్నారు. 50 శాతానికి పైగా బయట నుంచి తెస్తున్నారని అన్నారు. లాస్ట్ 2 క్వార్టర్స్ మాత్రమే ఇచ్చారని అన్నారు. మూడవ క్వార్టర్ ఇచ్చాము. ఫైనల్‌గా నాలుగవ క్వార్టర్‌ను త్వరలోనే రిలీజ్ చేస్తాము. ఈ విషయంపై చాలా మంది డాక్టర్స్ కూడా మాట్లాడారు. ల్యాసిక్స్ వంటివి కొన్ని లైఫ్ సేవింగ్ డ్రగ్స్‌కు కొన్ని స్టాండర్డ్ కంపెనీలున్నాయి. ఆ కంపెనీల నుంచి ఎక్స్ పార్టీ రేటుకు కొనడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. పేద ప్రజలకు మంచి డ్రగ్స్ ఇవ్వాలనేది ఉంది. మనం చదువుకునేటప్పుడు అవే డ్రగ్స్ ఉన్నాయి. ఇప్పుడు రేటు కాంట్రాక్ట్ వచ్చింది కనుక ఎవరు లీస్ట్‌కు కోట్ చేస్తే, వారికి ఇవ్వడం జరుగుతుంది. 10 డ్రగ్స్‌ను లైఫ్ సేవింగ్ డ్రగ్స్‌గా గుర్తించాము. వాటిని నేరుగా కంపెనీల నుండి కొనడానికి ప్రయత్నం చేస్తున్నాము. ధర్మారావుగారు చెప్పారు. మెడిసిన్స్‌కు ఇప్పుడు 20 శాతం నిధులను సూపరింటెండెంట్స్‌కు ఇస్తున్నారు. వారు లోకల్‌గా ప్రొక్యూర్ చేసుకోవడం జరుగుతోంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. హరిబాబు: నో, నో.

డా. ఎన్. జనార్ధన రెడ్డి: సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ సిస్టం ఉంది. ఆ విధానం తమిళనాడు, కర్నాటకలోను, ప్రతి రాష్ట్రంలోను ఉంది. గతంలోచాలా ఇబ్బందులు వచ్చాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం చెయ్యడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

కోబాల్ట్ యూనిట్ విషయం చెప్పారు. త్వరలో పరిశీలించి, ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటాము. రఘువీరా రెడ్డిగారు చెప్పారు. అనంతపూర్‌లో డ్రగ్స్‌కు అవసరం అయితే, బడ్జెట్‌ను ఇంకా పెంచుతాము. డాక్టర్స్ పంపే ఇండెంట్ విషయంలో చెప్పారు. నేను మంత్రినయిన తరువాత హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ అన్నిటితో కూర్చుని డ్రగ్ లిస్ట్ తయారు చెయ్యడం జరిగింది. డాక్టర్స్ కోరే ఇండెంట్ ప్రకారమే మందులు ఇచ్చేలా ఏర్పాటు చేస్తున్నాము. శోభగారు 30 బెడెడ్ హాస్పటల్ కావాలన్నారు. రత్నాకర రావుగారు పి.హెచ్.సి గురించి అడిగారు. వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాము. వివేకానంద రెడ్డిగారు ఎయిడ్స్ కంట్రోల్ డ్రగ్స్ గురించి ట్యాక్సేషన్ విషయం చెప్పారు. ట్యాక్స్‌లు పూర్తిగా తగ్గించాము. ఈ మందులు తక్కువ ధరకు దొరుకుతున్నాయి. రేవతీపతి గారు మాట్లాడారు. పీడియాట్రిక్ యూనిట్ గురించి చెప్పారు. దానికి చర్యలు చేపట్టడం జరుగుతంది. మైసూరా రెడ్డిగారు మాట్లాడుతూ రు. 8 వేలు చాలదు అన్నారు. పెంచడం జరుగుతుంది. గుండె జబ్బులు కానీ కిడ్నీ వ్యాధికి గానీ టీచింగ్ హాస్పటల్స్‌లో సరైన పరికరాలు, డిస్పోజబుల్స్ అందచేయడం లేదన్నారు. రిక్వైర్‌మెంట్స్ సప్లయ్ చేసి, పని సామర్ధ్యాన్ని పెంచడానికి చర్యలు చేపట్టాము. సి.ఎం రిలీఫ్ ఫండ్ గురించి చెప్పారు. మన హాస్పటల్స్‌లోనే కాకుండా రికగ్నైజ్డ్ హాస్పటల్స్‌లో కూడా ఇస్తున్నాము. స్టేట్ ఇల్‌నెస్ ఫండ్ కూడా ఉంది కనుక పూర్తిగా ఆధారం లేని వారు ఉంటే దాని నుండి డబ్బు ఇవ్వడం జరుగుతుంది. ఉమగారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ స్టాఫ్ గురించి చెప్పారు. అక్కడ ఫార్మసిస్ట్స్ కూడా ఉన్నారు. ఇంజనీరింగ్ విభాగం వారు ఎకౌంట్స్ చూడడం, మెడిసిన్స్ మూవ్‌మెంట్ చూస్తారు. ఫార్మసిస్ట్స్ డ్రగ్స్ ఇస్తారు. కుతూహలమ్మగారు చెప్పారు. నేను మొదటిసారి మంత్రిని అయిన తరువాత బడ్జెట్ రు. 560 కోట్లు ఉంది. ఈ రోజున రు. 1540 కోట్లు ఉంది. పేదలకు సరైన వైద్య సదుపాయం కల్పించడానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రు. 628 కోట్లతో వైద్య విధాన పరిషత్ బిల్డింగ్స్ కట్టాము. రు. 349 కోట్లతో ఎ.పి.ఇ.ఆర్.పి క్రింద ప్రైమరీ హెల్త్ సెంటర్స్ బిల్డింగ్స్ కట్టాము. అత్యధికంగా హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు డబ్బు ఖర్చు చేస్తున్నాము. కాంపౌండ్ వాల్ విషయం అడిగారు. చిత్తూరు హాస్పటల్‌కు కాంపౌండ్ వాల్ కావాలన్నారు. వెంటనే పరిశీలించి, అందుకు చర్యలు తీసుకుంటాము. నీటి సౌకర్యం గురించి అడిగారు. వెంటనే ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. పల్లె రఘునాథ రెడ్డిగారు చెప్పారు. అడ్వయిజరీ కమిటీలు ఏర్పాటు చెయ్యాలన్నారు. వాస్తవమే. అడ్వయిజరీ కమిటీల ద్వారా నెల నెలా సమావేశాలు పెట్టుకుని, హాస్పటల్స్ సూపర్‌వైజ్ చెయ్యడం మంచిది. ఆ రకంగా చెయ్యాలని గౌరవ సభ్యులు కోరుతున్నాను. పేరా మెడికల్ సిబ్బంది, లేడీ డాక్టర్స్ పోస్టుల గురించి చెప్పారు. వాటిని భర్తీ చెయ్యడానికి అన్ని చర్యలనూ చేపడతాము.

(ఇంటరప్షన్స్)

ఉ. 9.20

డా. ఎం.వి. మైసురా రెడ్డి: అధ్యక్షా, సమాధానం సరిగ్గా రాలేదు. ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: ఇప్పటికే అరగంట అయింది.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః అడిగిన దానికి సమాధానం రాలేదు. రు. 8 వేలు అంటే అక్కడి సిబ్బంది జీత భత్యాలకే సరిపోతుంది. పేషెంట్స్‌కు ఏమీ ఖర్చు పెట్టలేని పరిస్థితి ఉంటుంది. మెడికల్, పేరా మెడికల్ మీద ఎంత బడ్జెట్ పెడుతున్నారు? పెర్ బెడ్‌కు ఎంత? జీతభత్యాలకే ఎక్కువగా పోతోంది. పేషెంట్స్‌కు కావలసిన మందుల కోసం డబ్బు చాలా తక్కువగా ఉంది.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఇంకా కొత్త హాస్పటల్స్ పెట్టాము. కొత్తగా పి.హెచ్.సిలు శాంక్షన్ చేస్తున్నాము. డాక్టర్స్ పోస్టులు క్రియేట్ చేశాము. మెడికల్ కాలేజీలలో అసోసియేట్ ప్రొఫెసర్స్ నుంచి అన్ని స్థాయిలలో సిబ్బంది సంఖ్యను పెంచాము. వీటన్నిటి మీదా డబ్బు ఖర్చు చేస్తున్నాము. ఇవన్నీ పేషెంట్స్ కోసమే చేస్తున్నాము.

( ఇంటరప్షన్స్ )

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః నో మేడమ్. అసలైన మందులు ఇవ్వడం లేదు.

మేడమ్ స్పీకర్ః కూర్చోండి. నెక్ట్స్ క్వశ్చన్.

## పొగాకు ధర స్థిరీకరణ నిధి ఏర్పాటు

ప్రశ్న నెం .200 (4387)

సర్వశ్రీడి. శివరాం(కందుకూరు), పల్లె రఘునాథ రెడ్డి – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలయచేస్తారా?

అ) పొగాకు ధర స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలని ఉద్దేశిస్తున్నట్లు పొగాకు బోర్డు ప్రకటించిన విషయం వాస్తవమేనా?
ఆ)రు. 50.00 కోట్ల మొత్తంతో నిధిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా?
ఇ) రైతుల నుండి బోర్డు సేకరించిన మొత్తానికి అదనంగా, వ్యాపారస్థుల నుండి ఆర్థిక సహాయాన్ని పొందడానికి కృషి చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఈ) అయితే, ఈ బోర్డు పొగాకు ధర స్థిరీకరణ నిధిని ఎంత కాలంలో ఏర్పాటు చేస్తారు?

**వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు)**

అ) ఆ) ధర స్థిరీకరణ కార్యక్రమాలను చేపట్టడానికి రు. 25.00 కోట్ల ఈక్విటీ పెట్టుబడితో స్పెషల్ పర్పస్ వెహికిల్ (ఎస్‌పివి) ని ఏర్పాటు చెయ్యడానికి 2001 నవంబరులో పొగాకు బోర్డు ప్రభుత్వానికి ఒక ప్రతిపాదనను పంపింది.
ఇ) ప్రతిపాదిత స్పెషల్ పర్పస్ వెహికిల్ (ఎస్‌పివి) లో పొగాకు వ్యాపారస్థుల నుండి పొగాకు బోర్డు ఈక్విటీ క్యాపిటల్ కంట్రిబ్యూషన్ సేకరించదలచినది.
ఈ) కేంద్ర ప్రభుత్వం నుండి ఆమోదాలు అందిన తరువాత, పొగాకు బోర్డు అవసరమయిన చర్య తీసుకుంటుంది.

డా. డి. శివరాంః మేడమ్ స్పీకర్, ఇది చాలా దురదృష్టకరం. రైతుల యొక్క విషయం వస్తే, ఆలోచనతోనే పుణ్యా కాలం గడిచిపోతోంది. 1993లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ, హెడెడ్ బై ఐ.కె. గుజ్రాల్ – కమిటీలో దేవెగౌడ గారు, చతురానన్ మిశ్రా

గారు, వై. శివాజీగారు మిగతా వారు ఉన్నారు. 1993లో అటువంటి కార్పొరేషన్ చెయ్యాలని సలహా ఇచ్చిన విషయం వాస్తవం అవునా, కాదా? 1997లో టొబాకోబోర్డు రెజల్యూషన్ పాస్ చేసిన మాట వాస్తవం అవునా, కాదా? ట్రేడర్స్ అసోసియేషన్ వారు తమ వాటా నుంచి 5 నుంచి 10 పైసల వరకూ కిలోకు ధరల స్థిరీకరణ కార్పొరేషన్‌కు ఇస్తామన్న మాట వాస్తవం అవునా, కాదా? ఇవన్నీ అయినా కూడా 2001 నవంబరులో పంపారని నార్మల్‌గా అంటున్నారు. సమస్య ఏమంటే, సుమారు రెండున్నర హెక్టార్ల పొలం సాగు అవుతోంది పొగాకుకు సంబంధించి. పొగాకు బోర్డు పరిధిలో ఆ పొగాకు సేల్ అవుతుంది. ఇప్పుడున్న పద్ధతిలో వ్యాపారస్థులు సిండికేట్ అయిన మాట వాస్తవం కాదా? సేల్ కావడం లేదు. 200 మంది వ్యాపారస్థులు రిజిస్టర్ అయి ఉంటే, 13, 14 మందే ప్లాట్‌ఫార్మ్ మీదకు వస్తున్నారు. ఒకరిద్దరే కొంటున్నారు. సిండికేట్ తగ్గించడానికి రెగ్యులేటరీ కమిటీని అడుగుతున్నాము. ప్రభుత్వం డబ్బు ఇవ్వక్కర లేదు. ఎక్కువ పంట పండించారని అపరాధ రుసుము వసూలు చేశారు. 5 శాతం నుండి 15 శాతం వరకూ పెంచారు. రు. 42 కోట్లు టొబాకో బోర్డు వద్ద రైతుల నుంచి వసూలు చేసిన డబ్బు ఉంది. ప్రభుత్వం ఇవ్వక్కర లేదు. దీంతో స్టెబిలైజేషన్ కార్పొరేషన్ పెట్టాలని అడుగుతున్నాను.

శ్రీ పల్లె రఘునాధ రెడ్డిః పొగాకు రైతులకు మినిమం సపోర్ట్ ప్రైస్ చాలా తక్కువ. మినిమం గ్యారంటీ ప్రైస్ ఇచ్చే ఆలోచన ఉందా? పొగాకు రైతుల నుంచి కేంద్ర ప్రభుత్వానికి సుమారు రు. 8 వేల కోట్ల ఆదాయం పన్ను రూపంగా వస్తుంది. ధరల స్థిరీకరణకు దానిలో నుండి రు. 40 కోట్లో, రు. 50 కోట్లో కేటాయిస్తారా? టొబాకో బోర్డుకు 115 మిలియన్ కేజీల వరకూ రాష్ట్రవ్యాప్తంగా పంట వచ్చింది. నాణ్యమైన క్రాప్ వచ్చింది. వ్యాపారస్థుల అనుమతితో ఒక నెల అయింది ప్లాట్‌ఫార్మ్ తెరచి. ఇంత వరకూ 8 శాతం పొగాకు కూడా కొనలేదు. కామర్స్ డిపార్ట్‌మెంట్, బడా వ్యాపారస్థులు కుమ్మక్కయి, సెంట్రల్ గవర్నమెంట్‌లో ప్రైసెస్ స్టెబిలైజేషన్‌కు చెందిన ఫైలును తొక్కిపెట్టడం జరిగింది. ఈ రోజుకి రైతాంగం నుంచి పొగాకును కొనడానికి ముందుకు రావడం లేదు. మంత్రిగారు రైతుల తరఫున లాబీయింగ్ చేసి, ఆ ఫైల్‌ను క్లియర్ చేయించి, పొగాకును కొనేలా ఏర్పాటు చెయ్యాలి. సెంట్రల్ ఎక్సైజ్ క్రింద రు. 8 వేల కోట్లు వస్తుంది. ఫారిన్ ఎక్స్చేంజ్ క్రింద రు. 1000 కోట్లు వస్తుంది. మొత్తం రు. 9 వేల కోట్లలో 1 శాతం సెస్ ఇచ్చినా రు. 90 కోట్లు వస్తుంది. రైతుల డబ్బే రు. 30 కోట్ల నుండి రు. 40 కోట్ల వరకూ పొగాకు బోర్డ్ వద్ద ఉంది. మంత్రిగారు శ్రద్ధ తీసుకుని కేంద్రం మీద వత్తిడి చేసి, ధరల స్థిరీకరణ సంస్థను వెంటనే తెచ్చి, పొగాకును కొనుగోలు చేయిస్తే తప్ప కాదు. రైతాంగం బయట పడే పరిస్థితి లేదు.

శ్రీ సున్నం రాజయ్యః పొగాకు రైతుల పరిస్థితి చాలా అగమ్యగోచరంగా ఉంది. వర్జీనియా పంట ప్రధానంగా గోదావరీ పరివాహ క ప్రాంతాలలో ప్రతి సంవత్సరం వేస్తున్నారు. క్రాప్ హాలిడే వల్ల కొంత నష్టం వచ్చింది. ఈ సంవత్సరం క్రాప్ హాలిడేను సడలించడం వల్ల వేసిన పంట పెట్టుబడికి తగ్గట్లు వచ్చే పరిస్థితి లేదు. కొనుగోలు కేంద్రాలు మా భద్రాచలం నియోజక వర్గంలోని బూర్గంపాడు, భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతాలలో రైతులకు సరైన ధర రాక ఆందోళన చేస్తున్నారు. నెల రోజుల నుంచీ తిరుగుతున్నారు. కేంద్ర ప్రభుత్వానికి మద్దతునిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి గిట్టుబాటు ధర వచ్చేలా ప్రయత్నం చేస్తుందా, లేదా? వారిని ఆదుకోడానికి ప్రభుత్వం ఏ చర్య తీసుకుంటుంది?

డా. ఎం. పెదరత్తయ్య(ప్రత్తిపాడు)ః అధ్యక్షా, రైతుల కోసం ఉన్న డబ్బును టొబాకోబోర్డు వారు తమ బిల్డింగ్స్‌కు, స్వంత పనుల కోసం వాడుతున్నారు. ఆ రకంగా కాకుండా రైతులకు ఉపయోగించే విధంగా చేస్తారా?

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు శివరాంగారు చెప్పారు. మొదటిసారిగా 1997లోనే కేంద్ర ప్రభుత్వానికి టొబాకో బోర్డు నుంచి టొబాకో మార్కెట్ స్టెబిలైజేషన్ ఫండ్ ఒకటి ఏర్పాటు చెయ్యాలని , దానికి పర్మిషన్ కావాలని, దాని కోసం రు. 50 కోట్లు రివాల్వింగ్ ఫండ్, వడ్డీ లేకుండా అందచెయ్యాలని కోరారు. అంతే కాకుండా సిగరెట్స్ మీద 1 శాతం సర్‌ఛార్జి వేసి స్టెబిలైజేషన్ ఆపరేషన్స్‌ను సమర్ధవంతంగా నిర్వహించడానికి పర్మిషన్ కావాలని అడిగారు. అయితే కేంద్ర ప్రభుత్వం

దానికి వెంటనే అనుకూలంగా స్పందించలేదు. నేషనల్ కౌన్సిల్ ఫర్ అప్లయ్డ్ ఎకనమిక్ రీసెర్చి సంస్థకు పొగాకు, కాఫీ, టీ వంటి వాణిజ్య పంటలకు స్టెబిలైజేషన్ ఫండ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించి, రిపోర్టు ఇవ్వాలని కోరారు. వారు ఈ మధ్యనే రిపోర్టు ఇచ్చారు. దాని మీద టొబాకో బోర్డు మళ్లీ నవంబర్, 2001న స్పెషల్ పర్పస్ వెహికిల్స్‌ను ఏర్పాటు చెయ్యాలని రివైజ్డ్ ప్రపోజల్ పెట్టారు. రు. 25 కోట్లు, ఇటు టొబాకో బోర్డు, ఎస్.టి.సి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర, ఒరిస్సా, కర్నాటక, మహారాష్ట్రలలోగల టొబాకో రైతుల ట్రేడ్ ఫైనాన్స్ ఇన్‌స్టిట్యూషన్స్ కలసి ఈక్విటీ రైజ్ చేస్తే, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి రు. 100 కోట్ల వరకూ తీసుకుని, స్టెబిలైజేషన్ ఆపరేషన్స్ ఎఫెక్టివ్‌గా చెయ్యడానికి వారు సూచించారు.
ఉ.9.30

అయితే గౌరవ సభ్యులు సూచించిన దాంట్లో ముఖ్యంగా ఏమిటంటే పొగాకు పంటకు సంబంధించినంతవరకు కేంద్ర ప్రభుత్వం అందించేటటువంటి మినిమమ్ సపోర్టు ప్రైజ్ చాల తక్కువుగా ఉంటున్నదని. It is not merely workable వరల్డ్ వైడ్‌గా ఆరోగ్య విషయంలో పెరుగుతున్నటువంటి మరణాలను దృష్టిలో పెట్టుకొని కేంద్రప్రభుత్వం క్రమేపి పొగాకు కల్టివేషన్‌ను ఖచ్చితంగా తగ్గించాలని ,

(డా.డి. శివరాం నుండి అంతరాయం )

వినండి శివరాం, please have patience to hear me. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 40 లక్షల మంది ప్రజలు చచ్చిపోతున్నారు. 2030 సంవత్సరం వచ్చేటప్పటికి ఒక కోటి మంది చనిపోయే పరిస్థితి వస్తుంది......

(డా.డి. శివరాం నుండి అంతరాయం)

What is this? మీరు ఒక్కరే రైతు అనుకొంటున్నారా? ఊరికే అర్థం లేదు. అసలు బహిరంగ ప్రదేశాల్లో సిగరెట్లు త్రాగవద్దని మనం రూల్ ఎందుకు పెట్టామండీ? ఎందుకు ప్రచారం చేస్తున్నాం?

అధ్యక్షా, పొగాకు పంటను పండించేందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఎంకరేజ్ చేసే ఆలోచన తక్కువ. అందువల్ల ఎం.ఎస్.పి. ప్రకటించి పొగాకు పంటకు సపోర్టింగ్ ఇచ్చే పరిస్థితి లేదు. అందువల్ల ప్రతి సీజన్‌లో కూడ ఇటు రైతు ప్రతినిధులు, అట్లాగే పొగాకు బోర్డు , ట్రేడింగ్ ప్రతినిధులు కూర్చొని మినిమమ్ గ్యారంటీడ్ ప్రైజ్‌ను, ఎం.ఎస్.పి. కన్నా ఎక్కువ రేటు పెట్టి ఈ రేటు కంటె తక్కువు కాకుండా కొనుగోలు చేయాలని ప్రతి సంవత్సరం నిర్ణయం తీసుకుంటారు. ఆ విధంగా ఆపరేషన్ జరుగుతూ ఉంటుంది. శివరామ్‌గారు చెప్పినట్లుగా, దాదాపు ఒక్కొక్క సంవత్సరంలో 5,8,10 కోట్ల రూ. అపరాధపు పన్నును అనాథరైజ్డ్ క్రాప్ మీద వసూలు చేస్తూ ఉన్నారు. ఈ సంవత్సరం కర్ణాటకకు ఆ విధంగా 8 కోట్ల రూ.లు వచ్చింది. అక్కడ ఎక్కువుగా అనాథరైజ్డ్ క్రాప్ వేయడం వల్ల . అయితే వారు చెప్పినట్లుగా, 42 కోట్ల రూ.లు సెపరేట్ హెడాఫ్ అకౌంట్‌లో లేదు. అది ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం కేంద్ర ప్రభుత్వ అకౌంట్‌లో జమ అవుతూ ఉంటుంది. అంతేకాకుండా, వాస్తవానికి ప్రతి సంవత్సరం కూడ సర్వీస్ ఛార్జెస్ రూపంలో ఒక పర్సెంట్ సేల్స్ మీద, ఒక పర్సెంట్ సర్వీస్ ఛార్జెస్‌గా, అట్లాగే 1 పర్సెంట్ ట్రేడర్స్ నుండి వసూలు చేయడం జరుగుతుంది. ఆ విధంగా మన ఆంధ్ర రాష్ట్రం నుండి 8 నుండి 10 కోట్ల రూ.లు, కర్ణాటక నుండి నాలుగైదు కోట్ల రూపాయాలు పొగాకు బోర్డుకు జమ అవుతున్నది. బోర్డు యొక్క అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండేచర్ సంవత్సరానికి 20 కోట్ల రూ.ల వరకు అవుతుంది. అయితే, tobacco crop is the crop which gives highest income to the Government of India. 8200 కోట్ల రూ.లు ఎక్సైజ్ ఇన్‌కమ్ ఇస్తూ ఉన్నది. ఆ విధంగా వచ్చిన ఇన్‌కమ్‌లో నుండి కొంత మొత్తంతో స్పెషల్ పర్పస్ వెహికల్ అనే ఫండ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే దానిని ఇమ్మిడియేట్‌గా గ్రౌండ్ చేయడానికి

కొంత ఇబ్బంది వస్తున్నది. క్రాప్‌లో అప్ అండ్ డౌన్ వస్తున్నది. పొగాకు పంట విషయంలో గౌరవ సభ్యులు చెప్పిన అభిప్రాయాలను, సభ యొక్క ఆందోళనను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకొనివెళ్ళి తప్పనిసరిగా త్వరలోనే ఒక నిర్ణయం తీసుకొనేటట్లు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. అట్లాగే, నిరుడే కదా క్రాప్ హాలిడే ప్రకటించింది కాబట్టి ధరల్లో కొంత హెచ్చుతగ్గులుంటాయి. అంతకు ముందు సంవత్సరం అంటే 2000 సంవత్సరం చూసుకొంటే, యాపరేజ్‌గా ఒక రూాయి హెచ్చుగా వచ్చింది. ఇంకా ట్రేడర్స్ ఎంటర్ కాలేదు. ఎప్పుడు కూడ టొబాకో గ్రోయర్స్‌కు సంబంధించినటువంటి ప్రైజ్, అమ్మకాల్లో క్రైసిస్ వచ్చినపుడు మన రాష్ట్ర ప్రభుత్వం, మన ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడటం, ఇక్కడ నుండి మంత్రిగారు వెళ్లడం, గౌరవ శాసనసభ్యులు, అక్కడ ఉండే ఎం.పి. లు కామర్స్ మినిస్టర్‌ను కలిసి దానికి కావలసిన నిర్ణయాలు తీసుకొంటున్నారు. Always we are trying to protect the interests of the farmers.

అధ్యక్షా, ఎక్స్‌ట్రార్డనరీగా లాస్ట్ ఇయర్ మన దేశంలోనే ఎక్కడా లేని విధంగా రైతులే వారంతట వారు, ఉన్న పరిస్థితులను అర్థం చేసుకొని ,తమ యొక్క దీర్ఘకాలిక ప్రయోజనాల్ని కాపాడుకోవడం కోసం క్రాప్ హాలిడేకి అంగీకరించారు. పంటను పండించడం ఆపేశారు. ఎక్కడెక్కడ ఇంటర్‌వీన్ కావాలో అక్కడ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్‌వీన్ అయి రైతులకు బెటర్ ప్రైజ్ వచ్చేటట్లు తప్పనిసరిగా కృషి చేస్తున్నది. అదే విధంగా 100 మిలియన్ కేజీల పొగాకు కావాలని పొగాకు బోర్డు మనకు ఒక కమిట్‌మెంట్ ఇచ్చింది. దాని ప్రకారం మాన్యుఫ్యాక్చరర్స్ దగ్గర నుండి కానివ్వండి, ట్రేడర్స్ నుండి కానివ్వండి, ప్యాకర్స్ దగ్గర నుండి కానివ్వండి తప్పనిసరిగా కొనుగోలు చేసేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

MADAM SPEAKER: Now onwards Single Supplementaries.

## అల్ప సంఖ్యాక వరాల సంక్షేమ శాఖకు కేటాయించిన నిధుల వినియోగం

ప్రశ్న నంబరు 201 (4305)

డా.కె .లక్ష్మణ్ (ముషీరాబాద్)– మున్సిపల్ పరిపాలన, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. 2001–2002 ఆర్థిక సంవత్సరంలో అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖకు రూ. 11.00 కోట్ల మేరకు బడ్జెట్ ప్రభుత్వం కేటాయించిన మాట వాస్తవమేనా?
ఆ. శాఖ ఇప్పటి వరకు (12/2001 నెల వరకు ) రూ. 2.00 కోట్లను మాత్రమే వినియోగించుకున్న మాట కూడా వాస్తవమేనా?
ఇ. అయితే , అందుకు గల కారణాలేమిటి?

**మున్సిపల్ పరిపాలన , అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ ఎస్.ఎం .డి. ఫరూక్ ):-**

అ. లేదండీ
ఆ. లేదండీ
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.కె .లక్ష్మణ్ :- మేడమ్ స్పీకర్, నేను మీ ద్వారా మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. నేను వేసిన మూడు ప్రశ్నలకు లేదని చెప్పారు. మొదటి ప్రశ్న, 2001-02 వ ఆర్థిక సంవత్సరంలో అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం కోసం 11 కోట్ల రూపాయాలు కేటాయించారా అంటే లేదన్నారు. అంటే అసలు కేటాయింపే లేదా? కేటాయించిన 11 కోట్ల రూ.ల్లో కేవలం 2 కోట్ల యాపాయాలు మాత్రమే వినియోగించారా అంటే కూడ లేదన్నారు. అసలు కేటాయింపులు లేవా, ఖర్చు లేదా?

శ్రీ ఎస్. ఎండి. ఫరూక్ :- దయచేసి సభ్యులు వారు వేసిన ప్రశ్నను అర్థం చేసుకోవాలి 2001-02 ఆర్థిక సంవత్సరంలో అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం కోసం 17 కోట్ల రూ.లు కేటాయించాం . ఆ 17 కోట్ల రూపాయాలను కూడ ఖర్చు పెట్టడం జరిగింది.

డా.కె.లక్ష్మణ్ :- అది సమాధానంలో లేదు. మేడమ్ మీరు మా రెస్క్యూకి రావాలి. లేదండీ అంటూ సమాధానాన్ని దాటవేసే ప్రయత్నం చేయవద్దు. అలా చేయడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పోతాయి. దారిద్ర్య రేఖకు దిగువన ఉండే అల్పసంఖ్యాక వర్గాల వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని, వారిలో ఉన్న అవిద్యను దూరం చేయాలనే ఉద్దేశ్యంతోనూ, నిరుద్యోగ సమస్యను తొలగించాలని, ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖకు నిధులు కేటాయిస్తున్నది. అయితే కేటాయించిన నిధుల్ని ఖర్చుపెట్టడం లేదనే విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావాలనే ఉద్దేశ్యంతోనే ఈ ప్రశ్న వేయడం జరిగింది. మరి ఇప్పుడు మంత్రిగారు 2001-02 సంవత్సరంలో 17 కోట్ల రూ.లు కేటాయించామని చెప్పారు. అందులో ఎంత ఖర్చు చేశారు? అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖకు అలాట్ చేసిన దాంట్లో 20 శాతం మార్జిన్ మనీని మైనార్టీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ బెనిఫిషరీస్‌కు ఇవ్వాలి. అయితే లబ్దిదారులకు జాతీయ బ్యాంకులు సహాయం చేసేందుకు ముందుకు రాకపోవడం వల్ల అల్ప సంఖ్యాక వర్గాల వారికి ఋణాలు లభించడం లేదు. కాబట్టి వారికి ఋణ సౌకర్యం కల్పించే దానికి ప్రభుత్వం చొరవ తీసుకొని తగిన చర్యలు తీసుకొంటుందా? ఆ విధంగా ప్రభుత్వం నుండి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తారా?
ఉ. 9-40

డా. కె. లక్ష్మణ్:- అదే విధంగా కడప, ఈస్ట్ గోదావరి, శ్రీకాకుళం, రంగారెడ్డి , విజయనగరం జిల్లాల్లో రుణ సౌకర్యం ఒక్కరికి కూడా ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రాలేదనే విషయం మీ దృష్టికి వచ్చిందా? ఎంతవరకువాస్తవం? వాస్తవమే అయితే వస్తే అక్కడ ధరఖాస్తులు పెట్టుకున్న మైనారిటీలు ఎవ్వరు లేరా? నిర్దేశించిన గడువులో లక్ష్యాన్ని సాధించలేని అధికారుల మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది? జిల్లాల వారీగా ఎంత మంది లబ్దిపొందుతారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్.ఎండి పరూఖ్:- మేడమ్ స్పీకర్, మైనారిటీ ఫైనాన్స్‌కార్పొరేషన్ ద్వారా ఎంత మంది లబ్దిదారులకు ఫిజికల్‌గా ఇవ్వడం జరిగిందని, ఎంత డబ్బు కేటాయించారని డిస్ట్రిక్ట్ వైజ్ అడగడం జరిగింది. పిజికల్‌గా దాదాపుగా 28,138 మందికి ఇవ్వవలసిన అవసరం వున్నది. దాదాపు రూ. 17.74కోట్లు ఖర్చు చేయవలసిన అవసరం వుంది. ఇప్పటికి 19841 మందికి

ఫిజికల్‌గా డబ్బులు ఇవ్వడం జరిగింది. దాదాపు రూ. 11.01 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. మార్చి 31 లోపల మిగతా సుమారు ఆరుకోట్లు మైనారిటీ కార్పోరేషన్ ద్వారా లబ్ధిదారులకు రాష్ట్ర వ్యాప్తంగా ఇవ్వడం జరుగుతుంది. పోస్ట్ మెట్రిక్యులేషన్ స్కాలర్‌షిప్స్ విషయంలో జాప్యం జరిగిందన్నారు. ఆ అధికారుల మీద చర్యలు తీసుకోవడం జరిగింది. ఇద్దరు, ముగ్గురు అధికారులను బదిలీ చేయడమే గాకుండా, మరో ముగ్గురు అధికారులను సస్పెండ్ చేయడం జరిగింది. మార్చి 31 లోపల ఫుల్‌ఫిల్ చేయడం జరుగుతుంది. కడప, రంగారెడ్డి, మెదక్ ఈ మూడు జిల్లాల్లో పోస్ట్ మెట్రిక్యులేషన్ స్కాలర్‌షిప్స్ కోసం జనరల్‌గా డిసెంబరు, జనవరి నెలల్లో దరఖాస్తులు వస్తాయి. వాటిని ఫుల్‌ఫిల్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

డా. కె.లక్ష్మణ్ః అధ్యక్షా, మంత్రిగారు రూ. 17కోట్లకు పైగా కేటాయించమని చెప్పారు. ఇప్పుడు దాదాపు మార్చి చివరికి వస్తున్నాం, ఆరుకోట్లు మిగిలిందని చెబుతున్నారు. రూ. 17కోట్లలో రూ. 11కోట్ల వరకు ఖర్చు చేశామని చెబుతున్నారు. మిగిలిన రూ. 6కోట్లు మార్చి 31 లోపల పూర్తిగా అందజేస్తామని అంటున్నారు. ఈ పెండింగులో వున్న దరఖాస్తులను క్లియర్ చేయడానికి రూ. 6కోట్లు సరిపోతుందా? సరిపోకపోయినట్లయితే, ఈ చివరి నిముషంలో చేసే దానిలో అవినీతి, అక్రమాలకు దారితీసే అవకాశం వున్నది. మార్చి చివరి వరకు ఆగవలసిన అవసరమేమిటి? నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల మీద ఎందుకు చర్య తీసుకోవడం లేదు?

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ః దరఖాస్తులైతే మాదగ్గర వున్నాయి, ఫైనాన్స్ నుంచి డబ్బులు రావలసి వున్నది, ఈరోజో రేపో డబ్బులు వచ్చే అవకాశం వున్నది. వచ్చిన తర్వాత దీనిని రాష్ట్ర వ్యాప్తంగా ఇవ్వడం జరుగుతుంది. బడ్జెటు ఎంత కేటాయించారని గౌరవ సభ్యులు అడిగారు. రూ. 33.27కోట్లు కేటాయించడం జరిగింది. ఈ రూ. 6కోట్ల పైచిలుకు వస్తుంది, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు గాని, మైనారిటీ సంస్థకు గాని కేటాయించిన బడ్జెటు మొత్తం కూడా రావడం జరుగుతుంది.

## అదిలాబాద్ జిల్లాలోని బురదగూడెం రిజర్వాయరు

ప్రశ్న నెం .202( 4386)

శ్రీమతి పి. రాజ్యలక్ష్మి (సిర్పూరు) – గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. ఆదిలాబాదు జిల్లా, సిర్పూర్ నియోజకవర్గం, కాగజ్‌నగర్ మండలంలోని బురదగూడెం రిజర్వాయర్ నిర్మాణంలో లోపాలు వున్నందున అది నిరుపయోగంగా వున్న మాట వాస్తవమేనా?
ఆ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?
ఇ. ఈ రిజర్వాయరును ఎప్పుడు పూర్తి చేస్తారు?

**చిన్నతరహా సాగునీటి శాఖా మంత్రి( శ్రీ కె.ఇ. ప్రభాకర్)ః**

అ. లేదండీ
ఆ. ప్రధాన పనులు అంటే గట్టు, వెయిర్ తూములు పని చేస్తున్నాయి. కాలువ వ్యవస్థను మెరుగుపరచవలసి వుంది. దానిని చేపట్టడం జరిగింది.
ఇ. 2002, మే నెల చివరి నాటికి ఈ పనులను పూర్తి చేయడమవుతుంది .

శ్రీమతి పి. రాజ్యలక్ష్మిః అధ్యక్షా, మొదటి ప్రశ్నకు లేదండీ అని మంత్రిగారు సమాధానం ఇచ్చారు. ఈ చెరువు ఇప్పటికీ కూడా నిరుపయోగంగా వుంది? ఆ చెరువుకు సంబంధించి ఇప్పటి వరకు దాదాపు ఎన్ని నిధులు వెచ్చించారు? మరమ్మత్తుల పేర ఎన్ని నిధులు ఖర్చు చేశారు?

శ్రీ కె.ఇ. ప్రభాకర్ః అధ్యక్షా, బురదగూడెం రిజర్వాయర్ 1979 సంవత్సరంలో రూ. 3.86లక్షలతో కట్టడం జరిగింది. 328 ఎకరాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో దీన్ని అప్పట్లో నిర్మించడం జరిగింది. 1.77 కిలోమీటర్ల కుడి కాలువ క్రింద రెండు వందల ఎకరాలు, 1.16 కిలోమీటర్ల ఎడమ కాలు వ క్రింద 125 ఎకరాలు సాగు అయ్యే విధంగా నిర్మాణ ం జరిగింది. 1981లో ఎక్కువ వర్షపాతం రావడం వల్ల అలుగుకు గండ్లు పడ్డాయి. 1984-85 వ సంవత్సరంలో రూ. 476వేలతో అలుగు కట్ట ఎత్తు పెంచడం జరిగింది. రైల్వే శాఖ వారి ప్రమాణాల మేరకు నిర్మాణం జరిగింది. అలుగు అడుగు భాగం బలహీనంగా వుండడం వల్ల అలుగుకు తరచూ గండ్లు పడుతున్నాయనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రతి సంవత్సరమూ నీరు లభ్యత వుండడం వల్ల అక్కడి భూములు నిరుపయోగంగా లేవు .

శ్రీమతి పి. రాజ్యలక్ష్మిః ఈరోజు బీడు భూములకు సాగు నీరు అందించి సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో కోట్లాది రూపాయలు వెచ్చించి చెరువులను, రిజర్వాయర్లను నిర్మిస్తున్నాం . కాగజ్ నగర్ మండలంలో బురదగూడ చెరువు నిర్మాణం 1984-85 వ సంవత్సరంలో దాదాపు రూ. 1,09, 42,000 నాబార్డు నిధులతో, ఆరు వందల ఎకరాలకు సాగు నీరు అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టులు చేపట్టడం జరిగింది. 1985 నవంబరులోనే టెండర్లు పిలిచి కాంట్రాక్ట్ పనులు ప్రారంభించడం జరిగింది. 1997లో పనులు పూర్తి చేయవలసి వుండగా దానిని 1999లో పూర్తి చేయడం జరిగింది. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా కాంట్రాక్టర్లు ఇష్టం వచ్చిన రీతిలో పనులు చేపట్టడం వల్ల ఆ చెరువు సక్రమంగా ఉపయోగం లోకి రాకుండా పోతోందనేది అక్కడ రైతుల అభిప్రాయం . ఈ రిజర్వాయర్ క్రింద వంజరి, కోసిని, బురదగూడ గ్రామాల రైతుల భూములున్నాయి. ఈరోజు వరి పండించడానికి నీరు లేక జొన్న పంట వేసుకోవడం జరుగుతున్నది. అక్కడ వున్న రైతులందరూ దాదాపు పేద రైతులే కాబట్టి వలసలు పోతున్నారు. ఈ చెరువును నేను స్వయంగా చూడడం జరిగింది. ఇప్పటివరకు అక్కడ ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందించలేదు. చెరువు చూస్తే చాలా పెద్దదిగా వున్నది. ఈ చెరువుకు ఇన్ని నిధులు వెచ్చించి కూడా ఏమాత్రం ఉపయోగంలోకి రాకుండా పోతున్నది . ఈ చెరువుల నిర్మాణానికి వస్తే, దాదాపు నా నియోజకవర్గంలో ఎన్నో చెరువుల నిర్మాణం చేపట్టడం జరిగింది. టిఎస్పి, ఎస్ఇపి, నాబార్డు నిధుల ద్వారా ఎన్నో చెరువుల నిర్మాణం దాదాపు ఇదే పరిస్థితిలో వున్నది. సరైన టైములో కాలువల నిర్మాణం లేక గండ్లు, తూముల మరమ్మత్తులు చేయక పాత చెరువుల పరిస్థితి ఈ విధంగా వుంటే, ఇక కొత్త చెరువుల పరిస్థితి కూడా అందుకు భిన్నంగా ఏమాత్రం లేదు. ట్రైబల్ సబ్ ప్లాన్ ఏరియాలో మైనర్ ఇరిగేషన్ శాఖా ద్వారా చాలా చెరువుల నిర్మాణం చేపట్టారు. బెజ్జూరు మండలంలో చెరువులున్నాయి, కాని అక్కడ మీరు చూపించి ఆయకట్టు మాత్రం సాగులోకి రావడం లేదు.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ ః అధ్యక్షా, కాలువ వ్యవస్థ బాగుపరచవలసిన అవసరం వున్నదని సమాధానంలో చెప్పడం జరిగింది. అలుగు దగ్గర నేల స్వభావం బలహీనంగా వుండడం వల్ల దాన్ని ఎపిఆర్ఎల్ లేబరేటరీకి పంపంచి స్పెషల్‌గా డిజైన్ చేయడం జరిగింది. 1993-94 సంవత్సరంలో రూ. 109 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. కాలువలు పూర్తి చేయవలసిన అవసరం వుందని చెప్పారు. 2002 మే నెల నాటికి ఖరీఫ్ పంటకు నీళ్లు అందించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం . అందులో ఈసారి పనికి ఆహార పథకం క్రింద రూ. 13లక్షలు కేటాయించడం జరిగిందని గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను.

ఉ. 9-50

## ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ రెండవ దశ

ప్రశ్న. 203 (3925)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారాన్ని తెలియజేస్తారా:

అ) రాష్ట్రస్థాయి ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ రెండవ దశ లేదా మూసివేతకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికకుప్రభుత్వం ఆమోదం తెలిపిన విషయం వాస్తవమేనా?
ఆ) రెండవ దశ సంస్కరణలలో చేర్చిన యూనిట్ల సంఖ్య, వాటిలో ఏ యూనిట్లలో ఎక్కువ మంది పని వారలు వున్నారు?
ఇ) ఆ దశలో, ఆర్‌టిసి, సింగరేణి కాలరీస్‌లను ప్రయివేటీకరించడం లేదా పునర్ వ్యవస్థీకరించడం లేదా మూసివేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

**ఆర్థికశాఖా మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) (ముఖ్యమంత్రి తరపున)**

అ) అవునండీ.
ఆ) రెండవ దశ కార్యాచరణ ప్రణాళికల్లో 68 రాష్ట్ర స్థాయి ప్రభుత్వరంగ సంస్థలను చేర్చడమయింది. సహకార చక్కెర మిల్లులు, సహకార డైయిరీ యూనిట్లలో ఎక్కువ మంది కార్మికులు ఉన్నారు.
ఇ) ప్రభుత్వరంగ సంస్థల సంస్కరణల రెండవ దశలో ఎపిఎస్‌ఆర్‌టిసి, సింగరేణి కాలరీస్‌లను ప్రయివేటీకరణ / మూసివేతకు ఉద్దేశించలేదు. అయితే, ఈ ప్రభుత్వ రంగ సంస్థల నిర్వహణ సామర్థ్యం, ఆర్థిక పరిపుష్టత వ్యయ నిర్వహణలను మెరుగుపర్చడానికి వీలుగా, స్వచ్ఛంద పదవీ విరమణను అమలు చేయాలని ఉద్దేశించడమయింది.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ఒక సబ్‌మిషన్. సిమిలర్ క్వశ్చన్ 304 కూడా వున్నది. సింగిల్ సప్లిమెంటరీ కాబట్టి ఆన్సర్ చేయమంటే చేస్తాను. నాకు అభ్యంతరం లేదు. పోస్ట్ అయిన సిమిలర్ క్వశ్చన్ 304తో క్లబ్ చేసినట్లయితే మొత్తం అంతా ఒక్కటే ఆన్సర్ చెప్పవచ్చు.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి:- నేను బ్రీఫ్‌గా అడుగుతాను మేడమ్. హామీ ఇస్తున్నాను.

మేడమ్ స్పీకర్:- మీరు ఎక్కడ బ్రీఫ్‌గా అడుగుతారు. స్పెసిఫిక్‌గా అడగండి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి:- అధ్యక్షా, రాష్ట్ర స్థాయి ప్రభుత్వ రంగ సంస్థల తొలి విడత 1998 ఏప్రిల్ నెలలో ప్రారంభించి 2001 సంవత్సరం నాటికి 19 సంస్థలు చేపడితే అందులో 11 సంస్థలను సంస్కరించారు. మిగిలిన 8 సంస్థలను ఈ సంవత్సరం ఆఖరుకు పూర్తి చేస్తారా?

తొలి విడత సంస్కరణలను చేపట్టిన సంస్థలల పని చేసే ఉద్యోగస్థులలో ఎంత మందిని విఆర్ఎస్ క్రింద పంపారు?

విఆర్ఎస్ క్రింద పంపిన వాళ్లకు ఎంత మొత్తా చెల్లించారు? ఇందుకుగాను ప్రపంచ బ్యాంక్ నుంచి తెచ్చిన మొత్తం ఎంత?

ప్రభుత్వ రంగ సంస్థల రెండవదశ ప్రారంభిస్తామని గౌరవ మంత్రిగారు ఒప్పుకున్నారు. తొలి విడత 19 సంస్థలను సంస్కరించి రెండవదశలో 68 సంస్థలను సంస్కరించబోతున్నామని ఇందాక ఆన్సర్ ఇవ్వడం జరిగింది. ఈ రెండవ దశ సంస్కరణలలో రమారమి ఎంత మంది ఉద్యోగస్థులను విఆర్ఎస్ క్రింద పంపబోతున్నారు? అది ఏమైనా అంచనా వేశారా? నాకు తెలిసి సమాచారం ప్రకారం దరిదాపు 35,000లకు పైననే వుంటారని తెలిసింది. అది వాస్తవమా, కాదా?

ఈ రెండవ దశ సంస్కరణలలో విఆర్ఎస్ క్రింద పంపే ఉద్యోగస్థులందరి కోసం స్ట్రక్చరల్ అడ్జస్ట్‌మెంట్ లోను క్రింద ప్రపంచ బ్యాంకు నుంచి రమారమి రూ. 1500 కోట్లు అప్పుగా తీసుకున్నట్లు తెలిసింది. ఇది వాస్తవమా, కాదా?

కార్పొరేట్ సంస్థలైన గోదావరీ ఫెర్టిలైజర్స్ మరియు కెమికల్స్, వజీర్ సుల్తాన్ టబోకో, అసోసియేటెడ్ సిమెంట్స్ కంపెనీ, ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్స్, నాగార్జున ఫెర్టిలైజర్స్ మరియు కెమికల్స్ సంస్థలలో ప్రభుత్వర తన వాటాను ఉపసంహరించుకున్నది వాస్తవమా, కాదా?

ఒక ప్లిక్ సెక్టార్ యూనిట్‌ను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేటప్పుడు ఆ యూనిట్‌యొక్క ఖచ్చితమైన వ్యాల్యూను ప్రభుత్వం ఏ విధమైన పద్ధతిలో నిర్ధారించగలుగుతున్నది? గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ఈ సభలో వున్నారు కాబట్టి ఇది ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చి వుంటుందని నేను అనుకుంటున్నాను. అందులో ఎలాంటి అవకతవకలు జరగలేదని ప్రభుత్వం ఏమైనా భావిస్తున్నదా? నాలుగు సంవత్సరాల నుంచీ పబ్లిక్ సెక్టార్ యూనిట్‌ను ప్రభుత్వం అమ్మి వేస్తూ వుంటే ఇంతవరకు ఆ సేల్ రిపోర్టు ఈ సభలో ఎందుకు ప్రవేశ పెట్టలేదు? ప్రభుత్వ రంగ సంస్థలు పబ్లిక్ ప్రాపర్టీ కాబట్టి వాటికి సంబంధించిన విషయాలు ముఖ్యంగా ఈ సేల్ రిపోర్టును శాసన సభ ద్వారా ప్రజలకు తెలియచేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుందా, లేదా?

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, సింగిల్ సప్లమెంటరి అని చాలా ప్రశ్నలు అడిగారు. స్ట్రక్చరల్ అడ్జస్ట్‌మెంట్ లోనుకు, ప్రైవేట్ ఎంటర్ ప్రైస్‌కు సంబంధం లేదు. 2001వ సంవత్సరం వరకు కూడా ఫేజ్-1 చాలా వరకు పూర్తి చేశాము. ఇంకా 2 లేదా 3 పబ్లిక్ అండర్‌టేకింగ్స్ మాత్రం వున్నాయి. అవి కూడా ఈ సంవత్సరం చేయబోతున్నాము. విఆర్ఎస్ గురించి వివరాలు అడిగారు. Total number of employees of PSUs avoid V.R.S. 15,228 V.R.S. benefits released. అదే విధంగా డిఎఫ్ఐడి గ్రాంట్స్ రూ. 16.64 లక్షలు దీనికి టయప్ చేయడం జరిగింది. ప్రపంచ బ్యాంక్ నుంచి విఆర్ఎస్ ఫైనాన్సింగ్‌కు రూ.111 .50 లక్షలు, అదే విధంగా ఇప్పటి వరకు విఆర్ఎస్ ఇచ్చామో దా వలన రీఎంబర్స్ చేసింది రూ. 44.57 లక్షలు. ఆ విధంగానే గోదావరి ఫెర్టిలైజర్స్ ఇవన్నీ ఇప్పుడు స్టేజ్-2 లో ఆప్షనల్ స్టడీస్ అని పెట్టుకోవడం జరిగింది. రూల్ 304 బహుశ ఈ రోజో, రేపో చర్చకు వస్తుంది. ఆ వివరాలన్నీ చెబుతానని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇప్పటి వరకుచేసిన సేల్ రిపోర్టు అసెంబ్లీలో పెట్టలేదన్నారు. సమాచారమంతా రెండు సార్లు స్ట్రాటిజీ పేపర్ హౌస్‌లో పెట్టాము. గత శాసన సభ సమావేశాలలో కూడా

స్ట్రాటిజీ పేపర్ రిలీజ్ చేయడం జరిగింది. శాసన సభ్యులకు కూడా పంపించాము. అనిలో ప్రైవేటైజేషన్ ఏ విధంగా చేస్తున్నామనే సమాచారం అంతా వున్నది. బహుశ రామకృష్ణారెడ్డిగారు అది చదివి వుండరు. అందుకే ఇన్ని ప్రశ్నలు వేశారు. కావాలంటే ఇంకొక కాపీ పంపిస్తాను.

మేడమ్ స్పీకర్:- రామకృష్ణారెడ్డిగారు 304 నేను అడ్మిట్ చేస్తాను.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి:- ప్రైవేటైజేషన్ సేల్ రిపోర్టు విషయం చెప్పాలి.

శ్రీ వై. రామకృష్ణుడు:- పబ్లిక్ ఎంటర్‌ప్రైస్ సేల్ చేయాలి అనుకున్నప్పుడు ఒక ప్రొసీజర్‌ను అడాప్ట్ చేసుకుంటాము. దానికి ఎక్స్‌ఫర్ట్ గ్రూప్ వున్నది. పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ ఇంప్లిమెంటేషన్ సెక్రటేరియట్‌లో వున్నది. అదే విధంగా క్యాబినెట్ సబ్ కమిటీ వున్నది. ట్రాన్స్‌ఫరెంట్ మెథడ్స్‌తో ఈ కార్యక్రమాల నిర్వహణ జరుగుతూ వున్నది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి:- ఇది పోస్ట్‌పోన్ చెయ్యండి మేడమ్.

మేడమ్ స్పీకర్:- నేను పోస్ట్‌పోన్ చెయ్యను.

## రాష్ట్రంలో పశు వైద్య విశ్వ విద్యాలయ స్థాపన

ప్రశ్న 204 (4376)

శ్రీ డి.వి. బాలవర్ధనరావు(గన్నవరం) - గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) పశు సంపద పుష్కలంగా వున్న మన రాష్ట్రంలో ప్రత్యేక వెటర్నరీ విశ్వ విద్యాలయ్నా ప్రారంభించడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వున్నదా?
ఆ) అయితే, ఈ విశ్వ విద్యాలయాన్ని ఎప్పటిలోగా ప్రారంభిస్తారు?
ఇ) లేనట్లయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

**పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ నిమ్మల కిష్టప్ప)**

అ) అవునండీ.
ఆ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నది.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి.వి. బాలవర్ధనరావు:- అధ్యక్షా, రాష్ట్రంల్టో వెటర్నరీ విశ్వవిద్యాలయ స్థాపన గురించి ప్రభుత్వ పరిశీలనలో వున్నదని మంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ రోజున గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో పశుపోషణ చాలా కీలకమైన పాత్ర వహిస్తున్నది. ముఖ్యంగా సన్నకారు, చిన్నకారు రైతుల ఆర్థిక పరిస్థితులు బాగాలేక ఈ పశు పోషణ చేయలేకపోతున్నారు. ఇవాళ మన రాష్ట్రంల్టో అపారమైన

పశు సంపద వున్నది. విజన్ 2020 డాక్యుమెంట్స్‌లో 9 నుంచి 10 శాతం గ్రోత్ రేట్‌లో ఇవాళ మిల్క్‌కు, పౌల్ట్రీకి, ఫిషరీస్‌కు, మీట్‌కు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా 15 శాతం గ్రోత్ రేట్ కావాలంటే ఈ పశుపోషణ కార్యక్రమాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలసి వున్నది. 10 శాతం ఇన్వెస్టిమెంట్ మనం అనిమల్ హజ్‌బెండ్రీ సెక్టార్‌లో పెట్టినా కానీ అలాగే అనిమల్ హజ్‌బెండ్రీతో అగ్రికల్చర్ సెక్టార్‌తో బాటు డిడిఎఫ్‌కు అనిమల్ హజ్‌బెండ్రీ సెక్టార్‌తో పెట్టడం జరుగుతూ వున్నది. ప్రక్కనున తమిళనాడులో కాని, మహారాష్ట్రలో కానీ ఈ వెటర్నరీ విశ్వవిద్యాలయం సపరేట్‌గా పెట్టడం జరిగింది. ఇవాళ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏ విధమైన ఇంపార్టెన్స్ అనిమల్ హజ్‌బెండ్రీ యాక్టివిటీస్‌కు ఇవ్వకపోవడం జరుగుతూ వున్నది.

ఉ 10.00

దాదాపు 68 రీసెర్చ్ స్టేషన్స్ ఉంటే 58 రీసెర్చ్ స్టేషన్స్ అగ్రికల్చర్ సెక్టార్‌లోను అలాగే లైవ్‌స్టాక్ రీసెర్చ్ స్టేషన్స్ 6, ఫిషరీస్‌కు సంబంధించి 4 మొత్తం 10 రీసెర్చ్ స్టేషన్స్ ఉండడం జరిగింది. ఇవ్వాళ మద్రాసులో 1989 సంవత్సరంలో మహారాష్ట్ర సెపరేట్‌గా పెట్టడం జరిగింది. తరువాత వెటర్నరీ యూనివర్శిటీలు వెస్ట్‌బెంగాల్, మహారాష్ట్ర, యు.పి లలో కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా తమిళనాడులో 1989 నుంచి వెటర్నరీ యాక్టివిటీస్ ఈ విధంగా ఉన్నాయి. వెటర్నరీ యూనివర్శిటీ పెట్టిన తరువాత ఈ 13 సంవత్సరాలలో యానిమల్ హజ్బెండరీ యాక్టివిటీస్ డెవలప్ అయ్యాయి. ఇప్పుడు స్టడీ కమిటీ వేసి ఆ విధమైన పద్ధతిలో మన రాష్ట్రంలో కూడా వెటర్నరీ యూనివర్శిటీస్ పెట్టడానికి అవకాశం ఉందా అని నేను మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ నిమ్మల కిష్టప్ప:- ఈ వెటర్నరీ యూనివర్శిటీ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే కొన్ని అదనపు సదుపాయాలు పొందడానికి అవకాశం ఉంది. అయితే అగ్రికల్చర్ యూనివర్శిటీతో కలిసి కొన్ని కార్యక్రమాలు అందించవలసిన అవసరం ఉంటుంది. వెటర్నరి యూనివర్శిటీలు సపరేట్‌గా ఏర్పాటు చేస్తే దాని నుంచి ప్రయోజనాలు ఎంతవరకు ఉంటాయి, కలిసి కార్యక్రమాలు చేసే దానిలో వచ్చే ఇబ్బందులు ఏమిటి అన్నది ఒక టీమ్ ఏర్పాటు చేసి తమిళనాడు కాని మహారాష్ట్ర కాని అక్కడి రిజల్ట్స్ పరిశీలించిన తరువాత ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Q.No.205 (4219) postponed at the request of the Member.

## వనపర్తి ఇంజనీరింగు కళాశాలను మంజూరు చేయుట

ప్రశ్న నెంబరు 206 (4047)

సర్వశ్రీ జి. చిన్నా రెడ్డి(వనపర్తి), కె. వెంకటరెడ్డి(నల్గొండ), యూనిస్ సుల్తాన్ (ఖమ్మం)- గౌరవనీయులైన సాంకేతిక విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. వనపర్తి రెవిన్యూ డివిజన్‌కు మంజూరు చేసిన ఇంజనీరింగ్ కళాశాలను, జి.ఓ లో అసలు సూచించిన చోట ఏర్పాటు చేయని విషయం వాస్తవమేనా?

ఆ.మహబూబ్‌నగర్, పద్మావతి కాలనీ వద్ద దానిని తాత్కాలికంగా ఏర్పాటు చేసుకొనడానికి యాజమాన్యాన్ని ప్రభుత్వం అనుమతించిన విషయం వాస్తవమేనా?

ఇ..మంజూరు చేసిన కళాశాలను మహబూబ్‌నగర్ పట్టణం నుండి వనపర్తి రెవిన్యూ డివిజనుకు తరలించాలన్న తీవ్ర అభిలాషను గురించి ప్రభుత్వానికి విదితమేనా?
ఈ.అయితే, ఈ విషయంలో ప్రభుత్వం ప్రారంభించిన చర్యలు ఏమిటి?

**సాంకేతిక విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎమ్. దామోదర రెడ్డి)**

అ. అవునండీ.
ఆ. అవునండీ.
ఇ. అవునండీ.
ఈ మహబూబ్‌నగరు జిల్లా వనపర్తి రెవిన్యూ డివిజను, కొత్తకోట మండలం, మిరాసపల్లి గ్రామ శివారు, విల్లియం కొండ వద్ద ఇంజనీరింగు కళాశాలను ఏర్పాటు చేయడానికి రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీకి 2003-2004 విద్యా సంవత్సరానికి నిరాక్షేపణ ధృవపత్రాన్ని ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసింది.

డా. జి.చిన్నారెడ్డి:- అధ్యక్షా, ఈ సమస్య నా ఒక్కడికి సంబంధించినదే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఉంది. మంత్రి గారిని తమరి ద్వారా సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో ప్రతి రెవిన్యూ డివిజన్‌కు ఒక ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినది వాస్తవం కాదా? అయితే ఎన్ని రెవిన్యూ డివిజన్‌లలో ఈ ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేయడమైనది? రెవిన్యూ డివిజన్‌కు మంజూరు ఇచ్చిన ఇంజనీరింగ్ కళాశాల ఆ డివిజన్ హెడ్ క్వార్టర్సు నుంచి ఎన్ని కిలో మీటర్ల పరిధిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది? ఆ విధంగా మంజూరు ఇచ్చిన ఇంజనీరింగ్ కళాశాలలకు సంబంధించి రెవిన్యూ డివిజన్ నుంచి ఇంకో ప్రాంతానికి ఎన్ని కాలేజీలు తరలి పోవడం జరిగింది ఈ రాష్ట్రంలో? ఈ విధంగా తరలి పోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కారణం కాదా? రాష్ట్ర ప్రభుత్వం హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌కు రికమెండ్ చేస్తూ AICTE కి ప్లేస్ ఛేంజ్ గురించి అనుమతి కోసం రికమెండ్ చేసిన అధికారులపైన ఏమి చర్య తీసుకుంటున్నారు?

వనపర్తి విషయానికి వస్తే మొదటి నుంచీ కూడా విద్యా విషయంలో చాలా ముందు ఉంది. వనపర్తి రెవిన్యూ డివిజన్ అయిన తరువాత 1998 లో ఏఐసిటిఇ ఇన్‌స్పెక్ట్ చేసి వారు రికమెండ్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం 1998 లో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడం జరిగింది. ఇది శ్రీదేవి ఎడ్యుకేషనల్ సొసైటీ ఇంజనీరింగ్ కళాశాల తిరుమలాయపల్లి అనే గ్రామంలో శిలాఘనపూర్ మండలంలో ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చారని ఇదే జీఓలో చెబుతున్నారు. ఏదైతే నిబంధన ప్రభుత్వం విధిస్తున్నదో ఆ నిబంధన ఉల్లంఘిస్తే పర్మిషన్ సంవత్సరం లోపల వాపస్ తీసుకుంటామని This permission is also subject to the production of certificate from the M.R.O. or other Competent Authority, i.e. Municipality or Revenue Divisional Officer to the effect that the permanent location of the institution within 5 Kms. from the limits of Revenue Division Headquarters or town limits and the institution should complete........

MADAM SPEAKER: You ask the question.

డా. జి.చిన్నారెడ్డి:- నేను అంటున్నదేమంటే 5 కి. మీ పరిధిలోపల ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని ఇచ్చిన పర్మిషన్‌లో ఒక కండిషన్ పెడుతూ ఏదైతే తిరుమలాయపల్లి గ్రామంలో పర్మిషన్ ఇచ్చారో అది వనపర్తి డివిజన్ నుంచి 30 కి. మీ ఉంది. పర్మిషన్ ఇచ్చిన తరువాత కళాశాల తిరుమలాయపల్లి గ్రామంలో కాకుండా మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో టెంపరరీగా అనుమతి ఇచ్చారని చెప్పింది. దాని తరువాత కొత్తగూడకు మారుస్తున్నామని తరువాత ఇంకో ఆర్డర్ ఇ వ్వడం జరిగింది. దాని తరువాత రాష్ట్ర ప్రభుత్వమే ఏఐసిటిఇ కి రికమెండ్ చేసింది. ఏదైతే టెంపరరీ లొకేషన్ మహబూబ్‌నగర్‌లో ఉన్నదో దానిని పర్మనెంట్ లొకేషన్‌గా మార్చమని ఏఐసిటిఇకి రికమెండ్ చేస్తే వారు అప్రూవల్ ఇచ్చారు. వనపర్తికి రావలసిన ఇంజనీరింగ్

కళాశాల శాశ్వతంగా మహబూబ్‌నగర్ పట్టణానికి తరలించారు. ఇది ఒక్కటే కాదు. నాగర్ కర్నూలు రెవిన్యూ డివిజన్‌కి ఇచ్చిన ఇంజనీరింగ్ కళాశాల ఈనాడు షాబాద్‌లో రంగారెడ్డి జిల్లాలో నడుస్తున్నది. అలాగే గద్వాల్‌లో ఇచ్చిన ఇంజనీరింగ్ కళాశాల మొయినాబాద్‌లో నడుస్తున్నది. చాలా కళాశాలలు బ్యాక్‌వర్డ్ ఏరియా పేరుతో రెవిన్యూ డివిజన్ హెడ్ క్వార్టర్సు పేరుతో శాంక్షన్ చేయించుకుని ఇటు హైదరాబాదు చుట్టు పక్కల ఉండే ప్రాంతాలకు రావడం జరుగుతున్నది. వనపర్తికి ఈ నాడు మిరాసపల్లి దగ్గర విల్లియం కొండ దగ్గర రాజాబహదూర్ వెంకటరామి రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీకి 2003-2004 కు ఎన్‌ఓసి ఇచ్చిన మాట గౌరవ మంత్రి గారు చెప్పడం జరిగింది. ఈ మిరాసపల్లి, విల్లియం కొండ వనపర్తి నుంచి 20 కి. మీ దూరంలో ఉంది. మీ నిబంధన 5 కి. మీ అయితే 20 కి. మీటర్లకు ఏ విధంగా ఇస్తున్నారు? అది కూడా మొన్న వనపర్తి వైస్ చైర్మన్ ఇంకో కౌన్సిలర్ ఇద్దరూ indefinite hunger strike పోతే ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. ఈ సంవత్సరమే 2002-2003 కు కన్సిడర్ చేస్తాము అని చెప్పడం జరిగింది. మేము వనపర్తి రెవిన్యూ డివిజన్ వేకెంట్‌గా నోటిఫై చేస్తాము, మేము ఈనాడు అప్లికేషన్స్ ఇన్వైట్ చేస్తాము అని చెప్పడం జరిగింది. ఒకవేళ విల్లియం కొండ దగ్గర రాజాబహదూర్ వెంకటరామి రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీకి 20 కి. మీ అన్నటువంటి మాట అభ్యంతరం అయితే వనపర్తికి 5.00 కి. మీ పరిధి లోపల ఎవరైనా కొత్తగా అప్లయే చేసుకోవడానికి ముందుకు వస్తే అనుమతి ఇస్తారా? అది కూడా తెలియజేయాలి.

శ్రీ ఎమ్. దామోదర రెడ్డి:- వనపర్తి కాలేజీ అక్కడి నుంచి మహబూబ్‌నగర్‌కు షిఫ్ట్ అయింది, దానికి ఎవరు పర్మిషన్ ఇచ్చారు? మళ్లీ వనపర్తి రెవిన్యూ డివిజన్‌కు కాలేజీ ఇస్తారా, లేదా అని సభ్యులు ప్రశ్న వేశారు. తరువాత ఇంకో కాలేజీ షిఫ్ట్ అయిన దాని గురించి డిఫరెంట్ క్వశ్చన్ వేయడం జరిగింది. ప్రధానంగా వనపర్తి రెవిన్యూ డివిజన్ లో తిరుమలాయ పల్లెలో 1998-99 లో కాలేజీ రావడం జరిగింది. ఏఐసిటిఇ అప్పుడున్న నిబంధనల ప్రకారం పర్మిషన్ ఇచ్చారు. పర్మనెంట్ లొకేషన్ వనపర్తి రెవిన్యూ డివిజన్ తిరుమలాయపల్లిలో ఇవ్వడం జరిగింది. కాని మహబూబ్ నగర్‌లొ పర్మనెంట్‌గా పెట్టారు. కాని రెండు సంవత్సరాలలో తిరిగి మళ్లీ వారు పర్మనెంట్ లొకేషన్ తిరుమలాయపల్లెకు రావాలి. ఈ లోపల తిరిగి వారు ఏఐసిటిఇ కి అప్లయ్ చేసుకుని తిరుమలాయపల్లి సూట్ కావడం లేదు వాటర్ ప్రాబ్లమ్ ఉంది, ఎలక్ట్రిసిటీ లేదు, రోడ్ ఫెసిలిటీ లేదు అని ఇంకా మిగతా సమస్యలు చెప్పడం ఏఐసిటిఇ ద్వారా పర్మిషన్ తీసుకుని మహబూబ్‌నగర్‌లో పర్మనెంట్‌గా ఏర్పాటు చేసుకోవడానికి వారు అనుమంతించడం జరిగింది. దాని ద్వారా ప్రభుత్వం కూడా ఒప్పుకోవడం జరిగింది. చిన్నా రెడ్డి గారు అడుగుతున్నారు. ఒకవేళ వనపర్తి రెవిన్యూ డివిజన్‌లో మరో కాలేజీకి ఏఐసిటి ఇ నోటిఫై చేసినా, ఎవరైనా అప్లికేషన్ పెట్టుకోవడానికి ముందుకు వస్తే చేస్తారా అన్నారు. తప్పకుండా కన్సిడర్ చేస్తాము.

డా. జి. చిన్నారెడ్డి:- అధ్యక్షా,

మేడమ్ స్పీకర్:- మీరు అడిగిన దానికి చెప్పారు. He wants to consider your request. కూర్చోండి.

డా. జి. చిన్నా రెడ్డి:- ఏఐసిటిఇ పర్మిషన్ ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది అన్నారు. అది అవాస్తవం. రాష్ట్ర ప్రభుత్వం హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు రికమెండ్ చేసింది అన్న మాట చెబుతున్నారు. ఏఐసిటిఇ ర్యాటిఫై చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఎవరిని అడిగి చేస్తున్నది? 2002-2003 కు అనుమతి ఏ విధంగా కోరుతుంది? కావాలంటే ఆ డీటెయిల్స్ నా దగ్గరున్నాయి నేను ఇస్తాను.

MADAM SPEAKER: Pertaining to this question, you answer.

శ్రీ ఎమ్. దామోదర రెడ్డి:- అధ్యక్షా, వనపర్తిలో ఇంతకు ముందు ఇంజనీరింగ్ కాలేజీ కావాలని అంటే1998-99 లో శాంక్షన్ అయింది. షిఫ్ట్ అయినా కాని వనపర్తి రెవిన్యూడివిజన్‌లో ఆల్‌రెడీ ఒక అప్లికేషన్ వచ్చింది. రాజాబహదూర్ వెంకటరామి

రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీకి 2003-2004 కి ఎన్ఓసి ఇవ్వడం జరిగింది. తిరిగి వనపర్తి ప్రాపర్ కాని, ఆ రెవిన్యూ డివిజన్‌లో కాని ఒకవేళ ఇవ్వడానికి కన్వీనియంట్‌గా ఉంటే ఒకవేళ అప్లికేషన్ వస్తే దానిని మేము ఎక్జామిన్ చేసి కన్సిడర్ చేస్తాము.

ఉ.10.10

## విశాఖపట్టణంలోని ప్రాంతీయ గ్రంథాలయానదికి స్వంత భవనము మంజూరు చేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .206 ఎ(4542)

శ్రీమతి పి. వరలక్ష్మి (విశాఖపట్నం)- గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి, ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. 1965వ సంవత్సరంలో విశాఖపట్నం వద్ద ప్రభుత్వ రీజినల్ లైబ్రరీని ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా?
ఆ. పైన పేర్కొన్న గ్రంథాలయానికి తన సొంత భవనం లేనందున ఇంకా అద్దె భవనంలో కొనసాగుతున్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ. గ్రంథాలయానికి, సొంత భవన నిర్మాణానికి, సిబ్బంది మౌలిక సదుపాయాలు వంటి అవసరమైన సౌకర్యాలను సమకూర్చడానికి ప్రభుత్వం ఏవేని చర్యలు తీసుకుంటుందా?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీ ఎం. వెంకటేశ్వరరావు) :-**

అ. అవునండీ.
ఆ. విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషనుకు చెందిన భవనాన్ని అద్దెకు తీసుకుని ఈ గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నారు.
ఇ. అవునండీ..

శ్రీమతి పి. వరలక్ష్మి :- అధ్యక్షా, మన రాష్ట్రాన్ని ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎన్నో ప్రణాళికలు చేపట్టారు. అభివృద్ధి అనేది విద్యతో ముడిపడి ఉంటుందని మన సమాజాన్ని నాలెడ్జి సొసైటీగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా ప్రైమరీ ఎడ్యుకేషన్ నుంచి హయ్యర్ ఎడ్యుకేషను వరకూ విద్య అందరికీ అందుబాటులో ఉండేందుకు కృషి చేస్తున్నారు. ఇటువంటి తరుణంలో గ్రంథాలయాలు డెవలప్ చేస్తే ప్రజలకు బాగా ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే మన రాష్ట్రంలో గ్రంథాలయాలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై తగిన వసతులు లేక, అద్దె భవనాలలో ఉంటూ, స్వంత భవనాలు లేని దుస్థితిలో ఉన్నాయి. సమాచార రంగం దినదినాభివృద్ధి చెందుతున్న ఈ రోజులలో గ్రంథాలయాలు ఈ స్థితిలో ఉండటం చాలా బాధాకరం. మన రాష్ట్రంలో ప్రాంతీయ గ్రంథాలయాలు 7 ఉన్నాయి. ఇవి పరిశోధన,

రీసెర్చి, రిఫరెన్సుల కొరకు అక్కడకు వచ్చే పాఠకులకు కావలసిన బుక్సు కన్సల్ట్ చేయడానికి ఏర్పాటు చేయబడ్డాయి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంలలో ముఖ్యంగా ప్రజల సౌకర్యం గురించి 1965లో విశాఖపట్నంలో నా నియోజకవర్గంలో ఒక రీజినల్ లైబ్రరీ పెట్టడం జరిగింది. ప్రస్తుతం అది అద్దె భవనంలో సరైన గాలి వెలుతురు లేని ఒక గదిలో ఫర్నిచరు కూడ లేని దుస్థితిలో ఉంది. సుమారు 200 మంది పాఠకులు వస్తూ వుంటారక్కడకు. ఎంతోమంది విద్యార్థులు కాంపిటీషన్ ఎగ్జామినేషన్స్‌కు ప్రిపేర్ కావడానికి వస్తూ వుంటారు. వాళ్లందరూ తమ బాధలు చెప్పుకున్నారు. మీ ద్వారా మంత్రి గారిని కోరేది, ఈ గ్రంథాలయాలు మన సంస్కృతిని రెఫ్లెక్ట్ చేసే విధంగా మన ప్రగతిని రెఫ్లెక్ట్ చేసే కేంద్రాలుగా తీర్చిదిద్దాలని మంత్రి గారిని కోరుతున్నాను.

రెండు ప్రశ్నలు అడగదలచుకున్నాను. ప్రాంతీయ గ్రంథాలయాలకు అన్ని వసతులతో స్వంత భవనాలు ఎప్పుడు సమకూరుస్తారు? విశాఖపట్నంలో గ్రంథాలయానికి తగినంత స్టాఫ్ లేకపోవడం వల్ల 6 గంటలు మాత్రమే సేవలు అందించగలుగుతోంది. దీని వల్ల పోటీ పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బంది అవుతోంది. ఈ విశాఖపట్నం రీజినల్ లైబ్రరీని హైదరాబాదు సిటీ సెంట్రల్ లైబ్రరీ మాదిరిగా అభివృద్ధి చేసి, తగిన స్టాఫ్‌ను ఇచ్చి, 12 గంటలు పాఠకులకు సేవలందించేటట్లు చర్యలు తీసుకుంటారా? అంతేకాకుండా ప్రస్తుతం సభ్యత్వ రుసుము కేవలం రూ.85 ఉండటం చేత, పాఠకులకు రూ.150 కంటే ఎక్కువ విలువ కాని పుస్తకాలను మాత్రేం లోన్ గా ఇవ్వడం జరుగుతోంది. మనందరకూ తెలుసు, ప్రస్తుతం పుస్తకాల ధరలు బాగా పెరుగుతున్నాయని. కనుక డిపాజిట్టు రుసుము కూడా పెంచి రూ.400 విలువైన పుస్తకాలను ఇవ్వడానికి అవకాశం ఉందా?

ఆఖరు ప్రశ్న, ప్రాంతీయ గ్రంథాలయాల పరిస్థితి ప్రస్తుతం సందిగ్ధావస్థలో ఉంది. శాఖా గ్రంథాలయాలు లాగా జిల్లా గ్రంథాలయాలు సేవలందిస్తున్నాయి. రీజినల్ లైబ్రరీలు ఇటు జిల్లా గ్రంథాలయాలతో, అటు సెంట్రల్ లైబ్రరీతో లింకు పెట్టుకుని రీసెర్చి, రిఫరెన్సు ఫెసిలిటీస్ ఆ ప్రాంతం వారికి అందించడానికి ఆ సౌకర్యం కల్పించే అవకాశం ఉందా?

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పినట్లు గ్రంథాలయాలను ఇంప్రూవ్ చేయడానికి కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతోంది. సెంట్రల్ లైబ్రరీలో రిఫరెన్సు బుక్సు బాగానే ఉన్నాయి. సుమారు 47,485 బుక్సు అక్కడ లభ్యంగా ఉన్నాయి. దానిలో రిఫరెన్సు బుక్సు కూడా ఉన్నాయి. స్టాఫ్ కూడా 9 మందిలో రెండు పోస్టులు మాత్రమే వేకెంట్‌గా ఉన్నాయి. వారు చెప్పినట్లు గెజిటెడ్ లైబ్రేరియన్ పోస్టు ఖాళీగా ఉంది. త్వరలో దానిని ఫిలప్ చేయడానికి చర్యలు తీసుకుంటాము. అలాగే 12 గంటలు పని చేసే విషయం పరిశీలించి సమయాన్ని ఎక్కువ చేసే చర్యలు తీసుకుంటాము. వారడిగినట్లు మౌలిక సదుపాయాల గురించి 1972 నుంచి పక్కా బిల్డింగ్సు స్వంత భవనం కోసం చర్యలు తీసుకుంటున్నాము. అక్కడ మునిసిపల్ కార్పొరేషను ద్వారా స్థలం కోసం ప్రయత్నం చేయడం జరిగింది. గతంలో 1440 చదరపు గజాలు ఇవ్వమని కోరడం, దానిని వారు వ్యతిరేకించడం జరిగింది. తర్వాత ద్వారకానగర్‌లో 1200 గజాలు కోరడం, పర్స్యూ చేశాక ఎలాట్ చేయడం జరిగింది. తీరా సైట్‌లో నిర్మాణం చేయడానికి నిధులు కేటాయించుకుని వెడితే అది దోభీఘాట్‌గా వాడుకుంటున్నారని వారు కోర్టుకు వెళ్లారు. కోర్టు కూడ గ్రంథాలయానికి ఫేవరబుల్‌గా తీర్పు ఇచ్చినా మళ్లీ వారు కోర్టుకు వెళ్లారు. 1989లో కోర్టు మళ్లీ గ్రంథాలయానికి ఫేవరబుల్‌గా ఆర్డరు ఇచ్చింది. అయినా కార్పొరేషను వారు ప్రైవేటు వారికి ఎలాట్ చేయడం జరిగింది. మరొక స్థలం కావాలని, ఈ మధ్యనే సెంట్రల్ జైలు వాళ్లు షిఫ్టు అయ్యారని 1000 గజాలు ఎలాట్ చేయమని కోరడం జరిగింది. అక్కడ సుమారు వెయ్యి గజాలు ప్రభుత్వం ద్వారా ఎలాట్ చేయించుకుని పక్కా భవన నిర్మాణం చేయడం జరుగుతుంది.

## ప్రభుత్వ ఆసుపత్రులలో స్పీచ్ పాథాలజిస్టులను, ఆడియోలజిస్టులను నియమించుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 206 – బి(4551–ఇ)

Sri Nomula Narasimhaiah, Sri Sunnam Rajaiah - Will the Minister for Medical & Health be pleased to state:

a) Whether the Government are aware that thousands of school children with defective hearing are dropping from the schools due to lack of facilities for early diagnosis in the district hospitals;
b) Whether the Government also are aware that audio diagnostic equipment worth crores of rupees have been supplied to the district hospitals without providing Speech Pathologists and Audiologists to use the equipment and identify defective hearing in the children at early stage;
c) Whether it is also a fact that proposals have been sent to the Government to provide Speech Pathologists and Audiologists; and
d) If so, the action taken and proposed to be taken to provide required Speech Pathologists and Audiologists to utilise the equipment and diagnose defective hearing in school children early to prevent their drop-outs from studies?

Dr. N. JANARDHANA REDDY :-

a) No, Madam.
b) No, Madam
c) No, Madam
d) 23 posts of Audiometry Technicians and 23 Civil Surgeon Specialists (ENT) have been sanctioned for District Hospitals. ENT equipment at a cost of approximately Rs. 30.00 lakhs will be supplied shortly. School Health Check-ups are regularly conducted through Primary Health Centres for early diagnosis and referral.

శ్రీ నోముల నర్సింహయ్య :– అ ధ్యక్షా, మినిస్టరు గారు డాక్టరు గారే అయినా అడ్వకేటులాగా సివిల్ సూట్ మాదిరి అన్నీ డినై చేసి లేదు లేదన్నారు. నేను మనవి చేసేది, ఆడియో టెక్నీషియన్సు నిచ్చాము అన్నారు. నేనడిగేది, ఆడియాలజిస్టు లేకుండా టెక్నీషియన్స్ రిపోర్టు ఇస్తారు నాకు తెలిసి. డాక్టరుగా మీకెక్కువ తెలిసి ఉండాలి. ఆ రిపోర్టును పరిశీలన చేయాల్సింది ఆడియాలజిస్టు. అతను లేకుండా టెక్నీషియన్సును ఇచ్చామంటే నాకు అర్థం కావడం లేదు.

ఇంకో విషయం. మంత్రి గారు రూ.30 లక్షలు విలువ గల హియరింగ్ ఎయిడ్సును సప్లయి చేశామంటున్నారు. నేను తమరి ద్వారా కోరేది, ఆడియాలజిస్టు ను 73లో ఇచ్చారు. వారు ఇఎన్‌టి, హైదరాబాదులో తప్ప ఎక్కడా లేరు. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. సుమారు 10 నుంచి 13 శాతం విద్యార్థులు డ్రాప్ అవుట్ అవుతున్నారు వినికిడి లోపం వల్ల. సాక్షాత్తూ ఇఎన్‌టి డాక్టర్సు అసోసియేషను వారు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ముఖ్యమంత్రి గారు కూడా కొంత ప్రభావితం అయినట్లు తెలిసింది. కొద్దో గొప్పో పోస్టులు క్రియేట్ చేస్తున్నారు. కనీసం జిల్లా హెడ్ క్వార్టర్సులో జిల్లాల వారీగా ఆడియాలజిస్టులను వేయడానికి వీలుంది. ఈ ఆడియాలజీకి సంబంధించి అంగవైకల్యానికి సంబంధించి అడిగేము.

ఉ 10 . 20

ఒక డాక్టరుగా ఉన్న మంత్రిగారు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదు . స్పీచ్ పాథాలజిస్టులు, ఆడియాలజిస్ట్‌లు లేకుండా మేము ఇచ్చిన టెక్నీషియన్స్ చెబుతున్నారు అంటే ఇది అన్యాయం . అంగ వికలుర సంక్షేమ సంచాలకులను ఐ ఎఫ్ ఎస్ వారిని వేశారు . ప్రత్యేకంగా ఆర్థోపెడీషియన్, ఐ స్పెషలిస్టు, ఇఎన్ టి డాక్టరు, ఆడియాలజిస్టును వేయాలి గానీ ఐ ఎఫ్ ఎస్ వారిని వేశారు . విచిత్రం ఏమిటంటే, అంగవికలుర కార్పొరేషన్ డైరెక్టరుగా

ఒక కెమిస్ట్రీ లెక్చరర్‌ను వేశారు . దయచేసి దీంట్లో ఎంతో కొంత మీకు తెలియని ఇన్‌ఫ్లుయెన్స్ మీమీద పనిచేస్తున్నది . దీనివలన నష్టం వస్తున్నది . దీనిపై ఆలోచిస్తే ఉపయోగం కలుగుతుందని చెబుతున్నాను . ఎక్కువమంది దళితుల పిల్లలు డ్రాపౌట్లుగా ఉంటున్నారు . నా దగ్గరకు ఒకతనిని తెచ్చారు . 10 సంవత్సరాల నుండి మాటలు రావడంలేదు . పరిశీలించితే పుట్టినప్పటి నుండీ చెవులు వినపడడంలేదు కాబట్టి మాటలు రావడంలేదు . ఇది చాలా ముఖ్యమైన విషయం . మీరు ఇంతకుముందే మెమో లేదని అంటున్నారు . కావాలంటే మెమో సెం . ఇస్తాను . అది బాగుండదు ఒకసారి పరిశీలించండి . వాస్తవ విషయాలు ఆలోచించి తగినవిధంగా చర్యలు తీసుకోవాలని తమద్వారా కోరుతున్నాను .

డా ఎన్ జనార్ధన రెడ్డి : మొట్టమొదట 23 జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనూ ఇఎన్‌టి సెపషలిస్ట్‌ల పోస్టులు క్రియేట్ చేసుకోవడం జరుగుతుంది . ఆడియో టెక్నీషియన్, ఆడియాలజిస్ట్‌ల పోస్టులు ఏ డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టరులోనూ తీసుకోలేదు . ఇఎన్‌టి హాస్పిటల్స్‌లోనే వారు ఉన్న మాట వాస్తవం . ఒక కేసు ఇఎన్‌టి డాక్టర్లకు రిఫర్ చేస్తే టెస్టింగ్ చేయడానికి చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . 13 శాతం డ్రాపవుట్స్ అనేది అవాస్తవం, అది నా దృష్టిలో లేదు . మెమో అని చెప్పారు . ఆ కాపీ నాకు పంపితే తగువిధంగా చర్యలు తీసుకుంటాను .

శ్రీ నోముల నర్సింహయ్య : మంత్రిగారిని తమద్వారా మరొకసారి రిక్వెస్ట్ చేస్తున్నాను . డాక్టరుగా నాకంటే మీకు బాగా తెలుసు . ఇఎన్‌టి డాక్టరుగానీ, టెక్నీషియన్ గానీ ఆడియాలజిస్ట్ చేసినవిధంగా డయాగ్నసిస్ చేయలేదు . ఇఎన్‌టి డాక్టరు ఆడియాలజిస్ట్ కాదు . ఇటువైపు నుండి కూడా ఆలోచించండి . దీనివలన ఉపయోగం లేదు . డాక్టరుగా మీకున్న పరిజ్ఞానంతో ఆలోచించండి .

డా ఎన్ జనార్ధన రెడ్డి : ఆలోచిస్తాము .

## జీరో అవర్

శ్రీమతి పి సబితా ఇంద్రారెడ్డి (చేవెళ్ల): అధ్యక్షా, హోంమంత్రిగారికి సంబంధించిన విషయం . చేవెళ్ల నియోజకవర్గం, మొయినాబాద్, శంకర్‌పల్లి, పరిగి , షాబాద్ మండలాల్లో ఎక్కువగా రైతులు ఉన్నారు . ఈ మండలాలో ఎక్కువ కూరగాయల పెంపకం జరుగుతుంది . సిటీకి 20, 30 కిలోమీటర్ల దూరం ఉంటుంది . పండించుకున్న కూరగాయలు రాత్రి 11 . 00 గంటలకు సిటీ సికింద్రాబాద్ మార్కెట్‌కు తెచ్చి అమ్ముకుని తెల్లవారి 4 . 00 గంటలకు తిరిగి గ్రామాలకు వెళతారు . రాత్రి 11 . 00 గంటల తరువాత రైతులకు అసలు సమస్య మొదలవుతున్నది . లంగర్‌హౌస్ మొదలుకొని సికింద్రాబాద్ చేరుకునే వరకు ట్రాఫిక్ పోలీసులు నో ఎంట్రీ పేరుతో వారిని వేధిస్తున్నారు . రోజూ చలాన్ రాయడం, మామూలు వసూలు చేయడం జరుగుతోంది . ప్రభుత్వం పత్తి పండించవద్దు, వరి పండించవద్దు, కూరగాయలు, పూలు పండించుకోవాలని మైక్‌లు పెట్టి జన్మభూమి కార్యక్రమాలలో చెబుతూవుంటే, ట్రాఫిక్ పోలీసు పండించకపోతే నష్టం లేదు . ఇక్కడకు తేవాల్సిన అవసరం లేదని వేధిస్తున్నారు . మంత్రిగారు మా జిల్లాకు చెందినవారు, వారికి బాగా తెలుసు . ఒకవైపు గిట్టుబాటు ధరలు లేక అప్పులపాలై, ఆత్మహత్యలు చేసుకుంటున్న ఈ పరిస్థితిలో, ట్రాఫిక్ పోలీసుల వలన రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి కలిగించకుండా కనీసం రూటమ్యాప్ ఏర్పాటుచేసి వారిని ఆదుకోవాలని మీద్వారా మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను .

శ్రీ టి దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యురాలు తెలియజేసింది నా దృష్టిలో ఉంది . దీనిపై తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది .

డా కె లక్ష్మణ్ ః మేడమ్ స్పీకర్, ఈ అంశం రెవిన్యూ మినిస్టరుగారికి సంబంధించినది . మనందరికీ తెలుసు . ఆగస్టు 2000 సంవత్సరంలో నగరంలో అధికవర్షపాతం వలన వరదలు వచ్చి కోట్ల రూపాయల ఆస్థికి నష్టం వాటిల్లి అనేకమంది పేదప్రజలు హుస్సేన్‌సాగర్ నాలాను ఆనుకుని ఉన్న ఇండ్లు కోల్పోవడమే కాకుండా కొంతమంది ప్రాణాలు కోల్పోయిన విషయం మీకు తెలిసినదే . అయితే నిరాశ్రయులైన 300 మంది పేద గుడిసెవాసులకు పక్కాఇండ్ల నిర్మాణం చేపడతామని ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది . గౌరవ ముఖ్యమంత్రిగారు ఇటీవల నా కానిస్టిట్యుయెన్సీలో ఎన్‌టిఆర్ స్టేడియం ప్రారంభోత్సవం చేయడానికి విచ్చేసినపుడు, జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీచేశారు . ఇందిరాపార్కు దగ్గర ఉన్న ఖాళీస్థలంలో 200 మంది నిరాశ్రయులు ఎండకు ఎండి, వర్షానికి తడిసి, చలికి వణికే నిరుపేదలను ఆదుకోడానికి ప్రభుత్వం పక్కా ఇండ్ల నిర్మాణానికి చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రిగారికి విన్నవించితే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు . జిల్లా యంత్రాంగం స్పదించక కాలయాపన చేయడం వలన అ నేక ఇబ్బందులు పడుతున్నారు . రోజుకూలీ చేసుకునే బడుగుజీవులు కనుక మంత్రిగారు స్పష్టమైన ఆదేశలు ఇచ్చి పక్కా ఇండ్ల నిర్మాణం కోసం తగుచర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ పి అశోక గజపతి రాజు ః అధ్యక్షా, రీ హ్యాబిలిటేషన్ గురించి గౌరవసభ్యులు చెప్పడం జరిగింది . తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది .

جناب اکبرالدین اویسی - ڈپٹی اسپیکر صاحب میں آپ کے ذریعہ وزیر تعلیم کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ شہر حیدرآباد میں ایک اردو اقامتی اسکول ہے اس اسکول کی بلڈنگ بنانے کیلئے زمین کا انتظام نہیں ہو رہا تھا - کئی بار اس تعلق سے نمائیندگی کرنے کے بعد فلک نماجونیر کالج میں اردو اقامتی اسکول کی بلڈنگ بنانے کی اجازت دی گئی - فلک نماجونیر کالج کے تحت 6 ایکڑ زمین ہے انمیں سے 3 ایکڑ زمین اردو اقامتی اسکول کی بلڈنگ بنانے کیلئے دی گئی اور اس کی تعمیر کیلئے کچھ رقم بھی مختص کی گئی تھی - میں وزیر تعلیم سے درخواست کرتا ہوں کہ اردو اقامتی اسکول کی بلڈنگ فوری تعمیر کی جائے -

—

శ్రీ మండవ వెంకటేశ్వర రావు ః అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియజేసిన ఫలక్‌నుమా ఉర్దూ రెసిడెన్షియల్ స్కూల్ విషయం నోట్ చేసుకున్నాను . చర్య తీసుకుంటాము .

శ్రీ నోముల నర్సింహయ్య ః తమరిద్వారా ప్రస్తావించేది రెవిన్యూ మంత్రిగారికి సంబంధించిన అంశం . నకిరేకల్ మండలం గోరింకలపల్లి విలేజ్‌లో 100 మంది రైతులు అవిక్యూ ప్రాపర్టీ 100 సంవత్సరాల నుండి సేద్యం చేసుకుంటున్నారు . కొంతమందికి పాస్‌బుక్ పట్టాలు ఇచ్చారు . ఇప్పుడు ఎకరానికి రు 10 వేలు, 20 వేలు ఇవ్వాలని అధికారులు వేధిస్తున్నారు . దయచేసి జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను . నకిరేకల్ లోకల్‌లో 100 గజాల లోపు ఉన్న భూములలో కొంతమంది పక్కా ఇండ్లు కట్టుకున్నారు . వారిదగ్గర నుండి గజానికి రు 2, 3 వందలు వసూలు చేయడానికి జిల్లా అధికారులు నోటీసు పంపారు . మీరు ఇచ్చిన జివోలో పేదవారి వద్ద 100 గజాల లోపు ఉంటే వసూలుచేయవద్దని చెప్పినా వసూలు చేస్తున్నారు . దయార్ద్రహృదయులు, ఆర్థిక మంత్రిగారు పేదల బాధలు బాగా తెలిసిన వారు కాబట్టి జిల్లా అధికారులకు తగువిధంగా ఆదేశాలు పంపి పేదలను ఆదుకోవాలని కోరుతున్నాను .

శ్రీ పి అశోక గజపతి రాజు ః అధ్యక్షా, నకిరేకల్ మండలంలో పాస్‌బుక్స్, హౌస్‌సైట్స్ సమస్య గౌరవసభ్యులు సభదృష్టికి తెచ్చారు . మేము తప్పకుండా ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాము .

శ్రీమతి అన్నే విజయలక్ష్మి (ఉయ్యూరు)ః అధ్యక్షా, ఇది హోంమినిస్టరుగారికి సంబంధించిన విషయం . నా నియోజకవర్గం వుయ్యూరులో 65 వేల మంది జనాభా వున్నారు . చుట్టుప్రక్కల మూడు మండలాలకు సెంటర్ కావడం, సుగర్ ఫ్యాక్టరీ ఉండడం వలన ట్రాఫిక్ సమస్య ఉంది . చెరకు సీజన్‌లో అయితే ఈ సమస్య మరీ ఎక్కువగా ఉండి, ప్రమాదాలు జరుగుతూ ఉండడం వలన అక్కడ ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఏర్పాటుచేయాలని గౌరవ మంత్రివర్యులను మీద్వారా కోరుతున్నాను .

ఉ.10.30

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్, గౌరవ శాసన సభ్యుల యొక్క రిక్వెస్ట్‌పై ఒకసారి అడ్మినిస్ట్రేషన్‌తో మాట్లాడి చర్య తీసుకుంటాము.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి)ః అధ్యక్షా, ఇది రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి సంబంధించింది. మరి భారీ పరిశ్రమల శాఖా మంత్రిగారు ఇక్కడ లేరు. ఈ రాష్ట్రంలో గత కొద్ది కాలంగా తీసుకున్న చర్యల ఫలితంగా సత్ఫలితాలతోపాటు సి.ఐ.ఎ. వారు ఇచ్చిన నివేదికలో కొన్ని విషయాలను తెలియపరిచారు. ఒకటి, ఈ రాష్ట్రం గుడ్ ఇన్‌వెస్ట్‌మెంట్ క్లైమేట్‌లో అగ్రగామిగా వుందని చెబుతూనే, కొన్ని ఫైండింగ్స్ కూడా ఇచ్చారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి, దాని ద్వారా పేదరిక నిర్మూలనకు, ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్‌కు అవసరమైన కార్యక్రమాలలో స్ట్రక్చరల్ రిఫార్మ్స్ వేగంగా చేయాలని వారు స్పష్టంగా చెబుతున్నారు.

నేను ఈ సందర్భంగా చెప్పేది, ఒకప్పుడు 21వ స్థానంలో వున్న ఈ రాష్ట్రం 4వ స్థానానికి ఈ రోజు వచ్చింది. ఇప్పుడు తీసుకున్న చర్యల ఫలితంగా త్వరలోనే ప్రథమ స్థానానికి వెళ్లే అవకాశం వుంది. కాకపోతే వారు కొన్ని విషయాలను చెప్పారు. లిటరసీ చాలా వేగంగా ప్రగతి సాధించినా, ఇంకా సాధించవలసింది చాలా వుందని చెబుతున్నారు. 44% నుంచి 61.1 %కు పెరిగినా, ఇంకా పెంచవలసిన అవసరం వుందని చెప్పారు. ఈ రాష్ట్రంలో ఆగ్రో బేస్ట్ ఫుడ్ ప్రాసెసింగ్ డ్రగ్స్, బయోటెక్నాలజీ, మినరల్ బేస్ట్ ఇండస్ట్రీస్, ఐ.టి., సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, బ్యాంకింగ్, ఫైనాన్స్ అండ్ ఇన్‌సూరెన్స్, ఆయిల్ అండ్ గ్యాస్, టూరిజమ్ – ఈ ఆర్డర్‌లో ప్రగతికి అవకాశం వుంది కనుక మంచి వాతావరణం వుంది.

వారు చెబుతూ, ఇందులో పొలిటికల్ స్టెబిలిటీ అనేది చెబుతున్నారు. స్కిల్డ్ లేబర్ వున్నారు. ఈరాష్ట్రంలో మాడర్న్ టెక్నాలజీ బాగా వుంది, నాలెడ్జ్ బేస్ ఎక్కువగా వుంది, నాచురల్ రిసోర్సెస్ వున్నాయి, బ్రాండ్ ఇమేజ్ వుంది, కనుక వాటినన్నిటినీ ఉపయోగించుకుని రాష్ట్రంలో ఇంకా ఎక్కువ ప్రగతికి కృషి చేయవలసిన అవసరం వుందని చెప్పారు. ఎక్కడైతే స్ట్రక్చరల్ రిఫార్మ్స్ తీసుకున్నామో, అక్కడ స్ట్రక్చరల్ డవలప్‌మెంట్ చేయవలసిన అవసరం వుంది. ఎందుకంటే, పోటీ వస్తోంది. ఒక వైపు చైనా కాని, సౌత్ ఈస్ట్ దేశాలలో కాని తమకు వున్న చీప్ లేబర్‌ను ఆసరాగా చేసుకుని మంచి ఫలితాలను సాధిస్తున్నారు. వారితో పోటీ చేయాలంటే, స్ట్రక్చరల్ రిఫార్మ్స్ చేయాలని చెప్పారు. ఎకానమీలో ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తున్న అధికారులకు, ప్రభుత్వానికి నేను అభినందనలు తెలియజేస్తున్నాను.

ఇతర రాష్ట్రాలతో పోటీ చేస్తూ, మంచి వాతావరణాన్ని సృష్టించడం వల్ల ఈ రోజున బయట దేశాల నుంచి పెట్టుబడులు రావడానికి అవకాశం వుంది. కాకపోతే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బాగా తీర్చి దిద్దవలసిన అవసరం వుంది. మహారాష్ట్రలో ఒకప్పుడు వెనుకబడ్డ ప్రాంతమైన నాగపూర్ ప్రాంతంలో ఎటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వుండేది కాదు. అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడంవల్ల బాగా పరిశ్రమలు వచ్చాయి. అందుకని మన రాష్ట్రంలో కూడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసి, పారిశ్రామికాభివృద్ధికి కృషి

చేసి, పెర్ క్యాపిటా ఇన్‌కమ్ పెరగడానికి కృషి చేసి, స్ట్రక్చరల్ రిఫార్మ్స్‌కు కృషి చేయవలసిందిగా కోరుతూ, సి.ఐ.ఎ. వారు మన రాష్ట్రంలో మంచి వాతావరణం వుందని చెప్పినందుకు అభినందనలు తెలియజేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః మేడమ్ స్పీకర్, బుచ్చయ్య చౌదరి గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. వారు చెప్పిన సజెషన్స్ నోట్ చేసుకుంటాను, I will pass it on to my colleague Minister.

శ్రీ గుమ్మడి నరసయ్య (ఎల్లందు)ః అధ్యక్షా, ఇది హోమ్ మినిస్టర్ గారికి సంబంధించిన ఇస్యూ. గార్ల మండలం, కిష్టాపురం, అంజనాపురం గ్రామాలలో వుండే అబ్బాయి, అమ్మాయి, 5వ తారీఖున ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేసారు. అబ్బాయి చనిపోయాడు, అమ్మాయి బ్రతికింది. ఈ సంఘటనకు దారి తీసిన పరిస్థితులను మీకు చెబుతాను.

గంగావతి పద్మ అనే అమ్మాయి తండ్రి చనిపోతే, తల్లి వేరే పెళ్లి చేసుకుంది. గంగావతి పద్మ, తన బాబాయ్ అయిన గంగావతి లక్ష్మణ్ దగ్గర వుండేది. అమ్మాయి పెరిగి పెద్దయిన తరువాత ఆమె తన మేనత్త కొడుకైన కిరణ్ కుమార్ అనే అతనిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. గంగావతి పద్మ తండ్రికి సంబంధించిన 20 ఎకరాల భూమి వుంది. పెళ్లి చేసుకున్న తరువాత, తన తండ్రి ఆస్థిలో తనకు భాగం వస్తుందని అడిగితే, ఇవ్వడానికి ఇష్టపడని లక్ష్మణ్ ఆళ్ల సాంబశివరావు అనే తెలుగు దేశం నాయకుడి దగ్గరకు వెళ్లి సంప్రతించి, దంపతులిద్దరినీ స్టాంపులు కొనుక్కు రండి, మీకు భూమి వ్రాసి ఇస్తామని చెప్పి, 5వ తారీఖున ప్రొద్దున 10 గంటల నుంచి, రాత్రి 10.30 వరకు అక్కడే వారిని వుంచుకుని, భూమి వ్రాసి ఇవ్వకుండా, అబ్బాయిని కట్టేసి, అమ్మాయి పై అత్యాచారం చేసారు. హత్య చేయడానికి ప్రయత్నం చేస్తే, తప్పించుకుని వచ్చి 6వ తేదీ నాడు కలెక్టర్ గారికి తనను అవమాన పరిచారని తెలియజేస్తూ లెటర్ వ్రాసిపెట్టి, మందు త్రాగింది. మందు త్రాగడంవల్ల కిరణ్‌కుమార్ 7వ తారీఖున చనిపోయాడు. అమ్మాయి చావు బ్రతుకులలో వుంది.

దీని మీద కేసు పెడితే కనీసం, అందుకు కారకులైన వారిని అరెస్ట్ చేయలేదు. ఇంతవరకూ సాంబశివరావు, లక్ష్మణ్‌లను అరెస్ట్ చేయలేదు. కిరణ్ కుమార్‌కు మొన్న జరిగిన డి.ఎస్.సి.లో ఉద్యోగం వచ్చింది. ఆ అమ్మాయి ఇంటర్మీడియట్ పాస్ అయింది కనుక అతని ఉద్యోగాన్ని ఆ అమ్మాయికి ఇప్పించాలని, అలాగే తన తండ్రి ఆస్థిని ఆమెకు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ అకృత్యానికి కారకులైన దోషులిద్దరిపైనా సరియైన చర్య తీసుకోవాలని హోమ్ మినిస్టర్ గారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, గుమ్మడి నర్సయ్య గారు చెప్పింది నేను వ్రాసుకున్నాను. దానికి సంబంధించిన పిటిషన్‌ను కూడా నాకు ఇస్తే, వారు చాలా విషయాలు చెప్పారు కనుక, I will look into the petition for necessary action.

## అర్జీల సమర్పణ

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, రాష్ట్రంలో వున్న లక్షలాది మంది రిటైర్ అయిన ఉద్యోగులు తమకు పెరిగిన డి.ఎ.ను ఇప్పించాలని కోరుతూ సమర్పించిన పిటిషన్‌ను పంపుతున్నాను.

(గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి (వెంకటగిరి)ః అధ్యక్షా, సూళ్లూరుపేట నియోజక వర్గం, వాటంమేడు గ్రామంలో పనికి ఆహార పథకం క్రింద 'హితాచి' యంత్రంతో పనులను చేస్తూ, వారు చేస్తున్న అవకతవకల గురించి .......

(మైకు కట్ చేసారు, గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

SRI YOUNIS SULTAN: Madam, this relates to the encroachment of wakf property at Eluru. It needs to be probed into.

(The petition was presented)

శ్రీమతి కొండా సురేఖ (శాయంపేట): మేడమ్ స్పీకర్, ఎ.పి.ట్రాన్స్కో విలేజ్ ఎలక్ట్రికల్ వర్కర్స్, తమ ఉద్యోగాలను పర్మనెంట్ చేయడం గురించి ఇచ్చిన పిటిషన్ ఇది. దీనిపై తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ జక్కంపూడి రామమోహన రావు (కడియం): అధ్యక్షా, యనమదల శ్రీనివాసరావు తన ఆస్థికి రక్షణ కల్పించాలని హైకోర్ట్ ఆర్డర్ ఇచ్చినా ఇంప్లిమెంట్ చేయడం లేదని పిటిషన్ ఇచ్చారు.

(గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

డా. జి.చిన్నారెడ్డి : అధ్యక్షా, జూరాల ప్రాజక్ట్ క్రింద ముంపుకు గురైన రైతుల సమస్య ఇది. వారికి కంపెన్సేషన్ కోసం ప్రభుత్వం రు.14 కోట్లను కేటాయించినా, కేవలం .......

(మైకు కట్ చేసారు,గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

డా.ఎం.తిప్పేస్వామి : అధ్యక్షా, విజయనగరం జిల్లా పెన్షనర్ల అసోసియేషన్ వారు డి.ఎ. ఎన్హాన్స్మెంట్ కోసం ఇచ్చిన పిటిషన్ ఇది.

(గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

SRI D.SRIDHAR BABU (Mantheni): Madam, this petition is sent by one Sri Srinivasa Rao regarding filling up of vacancies in the Government offices.

(The petition was presented)

SRI B. SRINIVASA REDDY(Ongole): Madam, I submit a petition signed by the employees of Irrigation Department regarding certain problems.

(The petition was presented)

శ్రీ వి.వరద రామారావు(తెర్లాం) : అధ్యక్షా, ఇది సబ్ రిజిస్ట్రార్కు సంబంధించింది ....

(మైకు కట్ చేసారు, గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ కె.సత్యనారాయణ గౌడ్ (చొప్పదంటి): అధ్యక్షా, ఇది ఉద్యోగుల డి.ఎ.కు సంబంధించిన పిటిషన్ ...

(మైకు కట్ చేసారు, గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (రాపూర్): రాష్ట్రంలోని పట్టు పరిశ్రమకు సంబంధించిన వారు తమ దీర్ఘకాలిక సమస్యల మీద పిటిషన్‌ను ఇచ్చారు.

(గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

## జీరో అవర్

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : మేడమ్, ఇది హోమ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించింది. ఈనాడు హోమ్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్లకు డి.ఎస్.పి.లుగా ప్రమోషన్లు ఇచ్చే విషయంలో వారు సీనియారిటీని పాటిస్తూ వస్తున్నారు. అటువంటి దాంట్లో ఇప్పుడు జరగబోయే డి.పి.సి.లలో కొంత పొరబాటు జరుగుతోందనే విషయం మీద సిటీ రేంజ్, హైదరాబాదు రేంజ్, వరంగల్ రేంజ్‌కు సంబంధించిన సి.ఐ.లు అందరూ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు వెళ్లడం జరిగింది. అది చాలా వార్తా పత్రికలలో రావడం జరిగింది. ప్రమోషన్ లిస్ట్ తయారు చేయడంలో డి.పి.సి. గతంలో జరుగుతున్న విధానానికి భిన్నమైన విధానాన్ని పాటిస్తోందని వారు అడిగిన మీదట ఎ.పి.ఎ.టి. పూర్తిగా స్టే ఇవ్వడం జరిగింది.

ఉ.10.40

ఈ సి.ఐ.ల యొక్క అబ్జక్షన్స్ అన్ని పూర్తిగా విని, వాటి పరిష్కారం చేయాలని అందులో సూచించడం జరిగింది. డి.పి.సి.లో హోం డిపార్టుమెంటుకి సంబంధించి ఎప్పుడూ కూడా 'బి' లిస్ట్ ఉంటుంది. దాని ప్రకారంగా సి.ఐ.లను డి.ఎస్.పి.లుగా కన్సిడర్ చేస్తారు. కాని ఇంతకు ముందున్న డి.జి.పి. గారు 18వ తేదీన రిలీవ్ అవబోతూ, 15వ తేదీన నోషనల్ లిస్ట్ తయారుచేసి 32 మంది సి.ఐ.ల పేర్లు వ్రాసి వారినే ప్రమోట్ చేయాలని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక ప్రొవిజనల్ లిస్ట్ తయారు చేసి ప్రభుత్వానికి పంపించారు. వారికి సంబంధించిన ఆదేశాలు కూడా ఉన్నాయి. వాటిని హోం మంత్రి గార్కి పంపిస్తాను. ట్రిబ్యునల్ ఇచ్చిన స్టే ఆర్డరును దృష్టిలో పెట్టుకొని, హైదరాబాద్ సిటి రేంజీ, వరంగల్ రేంజీ, కర్నూలు రేంజీ, ఎవరైతే అబ్జక్షన్ ఇచ్చారో వాటిని తీసుకొని నోషనల్ సీనియారిటీ కాకుండా తప్పనిసరిగా 'బి' లిస్ట్ ప్రకారంగా, గతంలో ఎప్పుడు ఫాలో అయ్యే విధంగా, సీనియారిటి లిస్ట్‌ని పెట్టుకొని వారికి ప్రమోషన్స్ ఇచ్చినట్లయితే 32 మంది ఆఫీసర్లకు న్యాయం జరిగే అవకాశం ఉంటుంది. లేకపోతే వారు నిర్లిప్తతకు గురౌతారు. మీరు కన్సిడర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. స్వామిదాస్ (తిరువూరు):-అధ్యక్షా, ఇది హెల్త్ మినిస్టర్‌కి సంబంధించిన విషయం. తిరువూరు నియోజకవర్గంలోని చేటపల్లి గ్రామంలో పి.హెచ్.సి. ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశారు. అప్‌గ్రేడేషన్ చేసిన తరువాత టెండర్లు పిలిచి, ఫైనలైజ్ చేశారు. అగ్రిమెంట్ జరిగింది. అగ్రిమెంట్ అయిన తరువాత కాంట్రాక్ట్ మెటీరియల్ కలక్ట్ చేసి అక్కడ

పెట్టారు. భూమి పూజ నిమిత్తం నన్ను అక్కడికి పిలిచారు. అక్కడ అవసరం లేదని, నా నియోజకవర్గం లో ఉన్న విస్సన్నపేట, ఎరస్ట్వైల్ తాలుకా హెడ్ క్వార్టరు, సమితి హెడ్ క్వార్టరు. అక్కడ ఉన్న పి.హెచ్.సి.ని అప్‌గ్రేడ్ చేసి 30 పడకల ఆసుపత్రి ఇవ్వాలని మంత్రి గార్ని కోరుతున్నాను. అక్కడ దీని అవసరం చాలా ఉంది. అది నాలుగు మండలాల హెడ్ క్వార్టర్. అక్కడున్న పేద గిరిజన, బడుగు వర్గాల వారు 37 శాతం వీకర్ సెక్షన్స్ ఉన్నారు. అక్కడ అప్‌గ్రేడేషన్ లేక కనీసం మెడికో లీగల్ కేసులు చూసే పరిస్థితి కూడా లేదు. కాబట్టి, విస్సన్న పేట పి.హెచ్.సి. ని 30 పడకల ఆసుపత్రిగా చేయాలని ముఖ్యమంత్రి గార్ని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- తప్పకుండా పరిశీలించి తగిన చర్యలు తీసుకొంటాను.

MADAM SPEAKER: All papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

## 1996-1997వ సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ లిమిటెడ్ యొక్క 18వ వార్షిక నివేదిక ప్రతి

A copy of 18th Annual report of A. P. State Housing Corporation Limited for the year 1996-97, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

## 2002 - 2003వ సం .నకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**అభ్యర్థన నెం . III (3) - న్యాయ పరిపాలన**

**అభ్యర్థన నెం .XII (12)- హోం శాఖ**

**అభ్యర్థన నెం . XIII(13) - జైళ్ల నిర్వహణ**

**అభ్యర్థన నెం .X (10) - విత్తపాలన**

SRI P. CHANDRASEKHAR, : Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.186,80,77,000/- under Demand No.III (3) - Administration of Justice."

SRI T. DEVENDER GOUD, : Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1254,34,73,000/- under Demand No. XII (12) - Home Department." and

"That the Government be granted a sum not exceeding Rs.78,34,88,000/- under Demand No.XIII (13) - Jails Administration."

SRI P. ASHOK GAJAPATHI RAJU, (ON BEHALF OF MINISTER FOR FINANCE): Madam, with your permission, on behalf of Minister for Finance I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3266,30,51,000/- under Demand No.X (10) - Fiscal Administration."

MADAM SPEAKER: Demands moved.
Now Tea Break for ten minutes.

(The House was adjourned for Tea Break for ten minutes, at 10.46 a.m.)

( టీ విరామానంతరం శాసనసభ తిరిగి ఉదయం గం.11. 06 ని.లకు సమావేశమైనది )
(గౌ. డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

**సభా కార్యక్రమము**

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, ఈ హౌస్‌ప్రారంభం అయిన మొదట్లో నేను నానియోజక వర్గంలో వున్న అనాజ్‌పూర్ గ్రామంలో నీరు కలుషితం కావడం వల్ల అక్కడి ప్రజలు పచ్చకామెర్లు రావడంతో హాస్పటలైజ్ కావడం జరిగింది. వెంటనే అక్కడ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్‌ను పంపాము. అదే విధంగా ఆ ఒక్కగ్రామం కాకుండా ఈ గౌరెల్లి, తారామతిపేటలలో, మిగతా గ్రామాలలో కూడా ఈ వ్యాధి సోకి 30 లేక40 మంది హాస్పటల్స్‌లో జాయిన్ అయ్యారు. ఆ ప్రాంతంలో రూ. కోట్లు ఖర్చు చేసి మంజీరా పైప్ లైన్ వేయించాము. ఈ మధ్య గత రెండు నెలల క్రితం పైప్ లైన్‌ను అందులో వస్తున్న లీకేజ్‌ని రెక్టిఫై చేశారు. ఇప్పుడు వెంటనే ఆ ప్రాంతంలో మంజీరా వాటర్ సరఫరాచేసి ఆ గ్రామాలలోను, మిగతా గ్రామాలలోను ఈ వ్యాధి వ్యాప్తి చెందకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎక్కడైతే ఈ వ్యాధి సోకిందో ఆయా ప్రాంతాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అక్కడున్న రిజర్వాయరు, వాటర్ సోర్స్‌లను ప్యూరిఫై చేసే కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా మనవి చేస్తున్నాను. సంబంధిత మంత్రి ఎవరైనా సరే దీనిని నోట్ చేసుకుని తగు చర్యలు చేపట్టే విధంగా హామీ ఇవ్వాలని తమ ద్వారా కోరుతున్నాను. ఇది హోమ్ మినిస్టర్ , హెల్త్ మినిస్టర్,పంచాయత్ రాజ్ మినిస్టర్స్‌కు సంబంధించిన విషయం . లేదంటే మా జిల్లా మంత్రి చిక్కాల రామచంద్రరావు గారయినా సరే . దురదృష్టవశాత్తూ ఆ నలుగురు మంత్రులూ హౌస్‌లో లేరు కాబట్టి మీరు ఛైర్‌నుండి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి ఆ గ్రామాలకు డాక్టర్స్ టీమును పంపించి , ఈ గ్రామాలనే కాకుండా మిగతా గ్రామలలో కూడా వాటర్ పొల్యూషన్‌ను రెక్టిఫై చేసి మం జీరా వాటర్‌ను సరఫరాచేసే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంద్రసేనా రెడ్డిగారు చెప్పిన విషయాన్ని సంబంధిత మంత్రులకు తెలియజేసి వారితో మాట్లాడి వారు తగు విధంగా చర్యలు తీసుకునేలా , వెంటనే అక్కడికి అధికారులను పంపించే ఏర్పాట్లు చేస్తానని మనవి చేస్తున్నాను.

## ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసరం ప్రజాప్రాముఖ్యం గల విషయములు

## 1. ఎన్.ఆర్.ఐ.లకు రాష్ట్రంలో ప్రొఫెషనల్ కోర్సులలో ప్రవేశానికి ఇంటర్మీడియట్ పరీక్షలో 60% మార్కుల కనీస పరిమితిని ఉపసంహరించుటను గురించి

శ్రీ ఎమ్. దామోదర రెడ్డి :- ఎన్ఆర్ఐ/విదేశీ విద్యార్థుల కోటాలో ప్రవేశం పొందే విద్యార్థుల కనీస అర్హతను ఇంటర్మీడియట్ లేదా తత్సమాన పరీక్షలోను అలాగే సంబంధిత గ్రూపులో ప్రథమ శ్రేణిగా నిర్ణయిస్తూ 17-11-1993 తేదీన గల విద్యాశాఖా ఎమ్ఎస్‌నెం .256 జిఓలో ఉత్తర్వులను జారీ చేయడమైనది.

హైకోర్ట్ తీర్పు ఆధారంగా 4-12-2000 తేదీ గల విద్యా శాఖ ఎమ్ఎస్ నెం . 167 జిఓలో సవరణను జారీ చేయడం జరిగింది. ఇందులో ఎన్ఆర్ఐ/విదేశీ విద్యార్థుల కోటాలో ప్రవేశం పొందే అభ్యర్థికి కనీస అర్హ తగా మొత్తం మార్కులలో ప్రథమ శ్రేణి అలాగే సంబంధిత గ్రూపులో 60 శాతం మార్కులతో ఇంటర్మీడియట్‌లో రెగ్యులర్ అటెంప్ట్ లేదా ఇన్స్టెంట్ పరీక్ష లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణతగా నిర్ణయించబడింది. కంపార్ట్‌మెంటల్ పాస్‌గా ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రవేశానికి అర్హులు కారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగు కళాశాలల మేనేజ్‌మెంట్స్ అ సోసియేషన్ ఇచ్చిన విజ్ఞాపనకు అనుగుణంగా , తదుపరి అంశాన్ని పరిశీలించి 3-8-2001 తేదీ గల ఉన్నత విద్యాశాఖా ఆర్‌టి నెం 566 జీఓలో మరో సవరణను జారీ చేయడం జరిగింది.

ఉ.11.10

ఇందులో సింగిల్ అటెంప్ట్‌లో లేదా 2000 సంవత్సరం వరకు ఇన్‌స్టెంట్ పరీక్షలో లేదా 2001 సంవత్సరంలోనూ, ఆ తరువాత నుండి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలో మొత్తం మార్కులలో 60 శాతం, లేదా ఆప్షనల్ సబ్జెక్ట్స్‌లో 60 శాతంతో ఇంటర్మీడియేట్ పరీక్ష లేదా తత్ సమాన పరిక్షలోఉత్తీర్ణులయిన అభ్యర్దులు ఎన్ఆర్ఐ కోటాలో ఎన్ఆర్ఐలు ప్రవేశం పొందడానికి అర్హులుగా చేయడమయింది. కంపార్ట్‌మెంటల్‌గా ఇంటర్మీడియేట్ లేదా తత్‌సమాన పరీక్ష ఉత్తీర్ణులయిన అభ్యర్దులు ప్రవేశానికి అర్హులు కారు. అంతేకాకుండా,ఎన్ఆర్ఐ కోటా క్రింద ఎన్ఆర్ఐలు ప్రవేశంకోరే అభ్యర్దులకు కనీస విద్యార్హత 2000వరకు సింగిల్ అటెంప్టలో లేదా ఇన్‌స్టెంట్ పరీక్షలో ఇంటర్మీడియేట్‌లో ఉత్తీర్ణులయి వుండాలి. ఆ తర్వాత నుండి, మొత్తం మీద 60 శాతం లేదా అప్షనల్ సబ్జెక్టులలో 60 శాతం మార్కులతో రెండు విద్యా సంవత్సరాలలోని పరీక్షలో ఉత్తీర్ణలయి వుండాలి లేదా తత్‌సమాన పరీక్షలో ఉత్తీర్ణులయి ఉండాలి. అని పేర్కొంటూ 6-9-2001 తేదీగల ఉన్నత విద్యాశాఖ ఆర్‌టినెం . 640 జి.ఒ. ద్వారా సవరణ జారీ చేయడమయింది. ఇంటర్మీడియేట్ లేదా తత్‌సమాన పరీక్ష కంపార్టుమెంటుగా ఉత్తీర్ణులైన అభ్యర్దులు అడ్మిషను కోసం అనర్హులు.

పై ఉత్తరువులను జారీ చేసేటప్పుడు అభ్యర్దులు ఇంటర్మీడియేట్ పరీక్షను 60 శాతం, అంతకుపైబడి, 60శాతం లోపు, కంపార్ట్‌మెంటల్‌గా ఉత్తీర్ణులయి ఉండాలి అనే వివిధ విషయాలను ప్రభుత్వం పరిశీలించింది. 60 శాతం లోపు మార్కులు వచ్చిన వారి కంటే 60 శాతం మార్కులతో ఇతర రాష్ట్రాలకు వలసవెళ్లే విద్యార్దుల సంఖ్య ఎక్కువగా ఉన్నదని కొనుగొనడమయింది. రెండవ డివిజనులో ఉత్తీర్ణులయిన విద్యార్దుల కంటే మొదటి డివిజన్‌లో ఉత్తీర్ణులయ్యే శాతం ఎక్కువగా వుంది. ప్రభుత్వం ఎన్ఆర్ఐ మొత్తం సీట్ల అంశాన్ని కూడా పరిశీలించింది. కొన్ని సీట్లను ఎన్ఆర్ఐలతో భర్తీ చేసి, మిగతా సీట్లను ఎన్ఆర్ఐలకు బదులుగా మేనేజిమెంట్ల ద్వారా భారతీయ విద్యార్దులతో భర్తీ చేస్తున్నట్లుగా తెలుసుకొనడం జరిగింది. గ్రూపుతోపాటు మొత్తం మీద అర్హత మార్కులుగా 60 శాతం మార్కుల నియమాన్ని 15-6-1992 తేదీగల ఎఐసిటిఇ నోటిఫికేషను నెం . ఎఫ్. 1/11/88-టి5ను ఆధారంగా చేసుకొని నిర్ణయించడమయింది. దీని ప్రకారం, ప్రవేశ పరీక్ష ఆధారంగా కాకుండా, అర్హత పరీక్ష ఆధారంగా చేసుకొని అడ్మిషన్లను చేసేటప్పుడు, ఇంటర్మీడియేట్ లేదా తత్‌సమాన పరీక్షలో కనీసం మొత్తం మార్కులలో 60 శాతం మార్కులు వుండాల్సి ఉంటుంది.

**SRI AKBARUDDIN OWAISI(Charminar) :** Deputy Speaker sir, first of all I would like to remind the Government that the private self financing unaided engineering and other colleges are supplementing the Government's efforts without causing any burden to the exchequer. The only source of revenue for the development of these institutions is the fee collected from the N.R.I. candidates or in lieu of N.R.I. candidates the allotment made under the management quota. It is an established fact that every country is trying to attract the N.R.I. students.

The Hon'ble Minister has just now quoted that a notification No.F1/11/88/T5m dt, 15-06-1992 was issued by the AICTE. I would like to read out the sentence. " The criterion of 60% of marks as qualifying marks in aggregate as well as in group is based on AICTE Notification No.F1/11/88-T5, dt.15-06-1992 according to which, where admissions are based on the qulifying examination and not on the basis of entrance test, the minimum aggregate of 60% marks in Intermediate or equivalent examination should be insisted upon." The word "insisted upon" is used here. This itself is very clear that it is not a rule or regulation which is being framed by the AICTE and the main reason for our request to make it 50% or below 60% is to stop migration of our students to other states. In Tamilnadu

the minimum qualification percentage is 50%, in Karnataka the NRI qualification is 50%, in Kerala the qualification is 50% and in Orissa the qualification percentage is 45%.

I want to bring it to the notice of the House is that in Andhra Pradesh we have about 175 engineering colleges with 45000 capacity of seats. From this year onwards ten more colleges are going to come. Last year, the Convenor, EAMCET has not allotted 3500 seats. I want to ask the Hon'ble Minister why the State of Andhra Pradesh is insisting on 60% as qualifying marks. If we can make it 50% or below 60% then the students migrating to other states can be stopped.

At para five, the Hon'ble Minister has stated that " While issuing the above orders, Government have examined various aspects such as the candidates passed in Intermediate examination with 60%and above, and below 60% and compartmental pass and found that the students migrated to other states with 60% marks are higher in number than those below 60% marks". I do not understand from where this figure has been achieved by the Ministry of Technical Education. When 60% eligible criterion is already there in Andhra Pradesh why the students will migrate to other states? I strongly believe that the students who have got qualifying marks below 60% are migrating to other states.

I also want to bring the fact to the notice of the Hon'ble Minister is that the responsibility of the Government is to provide education, not only providing education but to provide quality of education and not only providing quality of education. It is also the responsibility of the Government to provide job opportunity to the students after completion of their education. According to the stastics that we have got is that by the year 2003 our State is going to have more than 2000 unemployed engineering graduates. So what is the policy of the Government? What is the programme available with the Government?

When the Government is talking about the quality of education, it is very unfortunate to say that out of 175 engineering colleges we hardly have five Post Graduate colleges. We are opening so many colleges but are we imparting quality education? It is very unfortunate that the Lecturers who are teaching students are having qualification of B.E. only. These colleges are not able to recruit sufficient number of qualified Lecturers who have passed M.E. We are not getting sufficient staff to impart quality education to the engineering students.

The Government of Andhra Pradesh has issued G.Os., specifying certain revenue mandals/districts, where colleges can be opened. Inspite of having clear instructions from the Government, the managements of certain institutions are trying to shift the colleges from the place of origin to some other revene mandals. What is the policy of the Government to stop this transfer of colleges from one place to another? I request the Hon'ble Minister to please request the AICITE not to accord permission to shift the colleges from one place to another. This would seriously affect the employment to that particular region/district and also cause inconvenience to the students of that area.

Recently, we have had the scam of Charminar Cooperative Urban Bank. There are so many societies functioning under fake name. They are also running these engineering colleges. For instance, there is one society that is running nearly sixteen engineering colleges. My point over here is that these fake societies are approaching the banks and getting loans to start new colleges. If any of these fake societies shuts down their institutions, what will be the future of the students studying in such colleges? The Government should come up with a clear policy about these engineering colleges and should enquire into all these instances. They should come to know as to how many engineering colleges are run by these fake societies and take stern action against them.

The Hon'ble Minister has quoted the reference of the Judgement given by the High Court. I want to quote that the judgement given by the High Court is not more than the judgement given by the Supreme Court. The Supreme Court in its interim orders clearly instructed that 50% should be payment seats and 50% should be earmarked for free seats. According to which 50% seats should be allotted by the Convenor and 50% seats should be allotted by the management, out of which 15% seats are earmarked for the N.R.Is., under management quota.

I want to submit to the Hon'ble Minister that all these minorities' institutions are self financing unaided institutions and they do not get any aid from the Government. After ten years a Constitution bench is going to be formed in Supreme Court from the 2nd of April. This bench is going to start hearing on the allotment of 50% seats by the management in minorities' institutions. I request the Government to submit an affidavit in support of minorities' institutions and get the exemption for the State of Andhra Pradesh. If the Government of Andhra Pradesh files an affidavit before the Supreme Court pleading exemption for minorities colleges then the Supreme Court will also exempt the State of Andhra Pradesh as was done in Tamilnadu. I also request the Hon'ble Leader of the Opposition, whose party (i.e., Congress Party) is ruling in fifteen states to request their party to submit an affidavit in Supreme Court in support of Minorities institutions so that Supreme Court can take an easy decision. I would also like to request my friend Sri N.Narasimhaiah to file an affidavit from his party in Supreme Court so that the long-standing dispute of 50% quota can be settled in the apex court. I thank you for the opportunity given to me.

ఉ.11.20

శ్రీ ఎమ్. దామోదర్‌రెడ్డి: అధ్యక్షా, ఇంతకుముందు 60%గా ఉన్న ఎన్.ఆర్.ఐ. క్వోటాను 50% తగ్గించాలని, మన స్టేట్‌నుండి మరొక స్టేట్‌కు మైగ్రేట్ అవుతున్నారని, లెక్చరర్స్ స్టాండర్డ్స్ సరిగాలేవని, కాలేజస్ శాంక్షన్ అయిన ప్లేసెస్‌లో కాకుండా ఇష్టంవచ్చిన ప్లేస్‌కు మారుస్తున్నారని, వివిధ సమస్యలగురించి గౌరవసభ్యులు ప్రస్తావించారు. ఎన్.ఆర్.ఐ. స్టూడెంట్స్‌కు వెసులుబాటు కల్పించాలనే ఉద్దేశ్యంతో మార్క్స్ ఆధారంగా 1993లో ఎ.ఐ.సి.టి.ఇ., సుప్రీంకోర్ట్ డైరెక్షన్స్ ఆధారంగా ఎన్.ఆర్.ఐ. స్టూడెంట్స్‌కు కొన్ని సీట్లు రిజర్వ్ చేయటమైనది. ఒకే ఎటంప్ట్‌లో ఇంటర్మీడియెట్ పాస్ కావాలని, ఆప్షన్స్‌లో 60% ఉండాలని ఆనాడు ఎ.ఐ.సి.టి.ఇ., సుప్రీంకోర్టులు నిర్ణయించటం జరిగింది. ఆ నార్మ్స్ ప్రకారమే కొనసాగుతూ వచ్చాము. 2000 సంవత్సరంలో కొంత వెసులుబాటు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఒక సబ్జక్ట్‌లో ఫెయిల్ అయి ఇన్‌స్టంట్ ఎగ్జామ్‌లో పాస్ అయిన ఎన్.ఆర్.ఐ.లకు కూడా వెసులుబాటు కల్పించటం జరిగింది. 2001 సంవత్సరంలో ఇంకా కొంత వెసులుబాటు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఒకే సబ్జక్టే కాకుండా 4 సబ్జక్ట్స్‌లో ఫెయిల్ అయినప్పటికీ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఎగ్జామినేషన్‌లో పాస్ అయిన వారికి మరియు అగ్రిగేట్‌గా లేక ఆప్షన్స్‌లో ఏదో ఒకదాంట్లోనైనా 60% వచ్చినప్పటికి కూడా అవకాశం కల్పించాలనే వెసులుబాటు కల్పించాము. ఎన్.ఆర్.ఐ. క్వోటా 60% నుండి 50%కు తగ్గించాలని గౌరవసభ్యులు కోరుతున్నారు. తమిళనాడు ఆవిధంగా లేదు. మహారాష్ట్ర , కర్ణాటకలలో 50% ఉంది. ఈ విషయంలో సుప్రీంకోర్టు జడ్జిమెంట్, ఎ.ఐ.సి.టి.ఇ. రూల్స్ ఉన్నాయి. ఆ రాష్ట్రాల్లో 50% ఏవిధంగా ఇంప్లిమెంట్ చేస్తున్నారో తెలుసుకుంటాము.

ఎ.ఐ.సి.టి.ఇ. పర్మిషన్ తీసుకున్న తరువాత ఒక రెవెన్యూ డివిజన్ నుండి మరొక రెవెన్యూ డివిజన్‌కు షిఫ్ట్ అవటం జరుగుతోందని గౌరవసభ్యులు పేర్కొన్నారు. గత సంవత్సరం వరకు ఇది కొనసాగింది. కాలేజెస్ శాంక్షన్ చేసినప్పుడు టెంపరరీ లొకేషన్‌లో పెట్టుకుని రెండు సంవత్సరాల తరువాత పర్మనెంట్ లొకేషన్‌కు మారటం జరిగేది. ఎ.ఐ.సి.టి.ఇ. ఛైర్మన్‌గారు మన రాష్ట్రానికి వచ్చినప్పుడు వారితో ముఖ్యమంత్రిగారు సమావేశమయ్యారు. స్టేట్ గవర్నమెంట్ కన్‌సెంట్ లేకుండా, ఎన్.ఓ.సి. లేకుండా క్రొత్త కాలేజెస్ శాంక్షన్, షిఫ్టింగ్ ఎట్టి పరిస్థితుల్లో ఎంటర్‌టైన్ చేయవద్దని ఆ సందర్భంగా ఛైర్మన్‌గారిని కోరటం జరిగింది. ఇక ముందు ఆవిధంగా కొనసాగదు. మన రాష్ట్రంలో ఒక్కొక్క రెవెన్యూ డివిజన్‌లో ఒక్కొక్క ఇంజనీరింగ్ కాలేజ్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయం. దానిని డీవియేట్ అయ్యేది లేదు. మన స్టేట్‌నుండి చాలామంది స్టూడెంట్స్ మైగ్రేట్ అవుతున్నారని చెప్పారు. ఎన్.ఆర్.ఐ. కోటా క్రింద 199-2000 లో 2,918 సీట్లు, 2000-01 సంవత్సరంలో 2,977 సీట్లు, 2001-02లో 4,443 సీట్లు రిజర్వ్ చేయటం జరిగింది. 2000 సంవత్సరంలో 14 మంది, 2001లో 31 మంది, 2002లో 19 మంది ఎన్.ఆర్.ఐ.లు మాత్రమే రావటం జరిగింది. మిగిలిన సీట్లు అన్నీ మేనేజ్‌మెంట్ క్వోటా క్రింద వారినే ఫిలప్ చేసుకోమని చెప్పాము. గత సంవత్సరం మేనేజ్‌మెంట్ కోటా క్రింద కొన్ని ఫిలప్ చేసుకుని మిగిలిన 372 సీట్లు మాకు సరెండర్ చేశారు. ఎమ్.సెట్ కన్వీనర్ అందులో 66 సీట్లు ఫిలప్ చేశారు. మన రాష్ట్రం నుండి విద్యార్థులు మైగ్రేట్ అవుతున్నారని గౌరవసభ్యులు చెప్పారు. మూడు, నాలుగు

సంవత్సరాల క్రితం 5,000 మందికి పైగా విద్యార్థులు మైగ్రేట్ అయ్యేవారు. ఈ సంవత్సరం 1600 నుండి 1700 మంది విద్యార్థులు మాత్రమే మైగ్రేట్ అయ్యారు. 3,000 సీట్లు వేకెంట్‌గా లేవని 600 సీట్లు మాత్రమే వేకెంట్‌గా ఉన్నాయని గౌరవసభ్యులు చెప్పారు. గత ఎకడమిక్ ఇయర్ క్లోజ్ అయిన తరువాత క్రొత్త కాలేజెస్ శాంక్షన్ చేయటంవల్ల మన బోర్డర్‌లో ఉన్నటువంటి స్టూడెంట్స్ ఇతర రాష్ట్రాలకు వెళ్లారు. ఎన్.ఆర్.ఐ.లకు అవకాశం కల్పించాలనే విషయంలో ఎ.ఐ.సి.టి.ఇ., సుప్రీంకోర్ట్ జడ్జిమెంట్‌లకు కట్టుబడి ప్రభుత్వం పనిచేస్తున్నది. ఇతర స్టేట్స్‌లో ఏవిధంగా కొనసాగుతున్నదో పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

**SRI AKBARUDDIN OWAISI:** Deputy Speaker sir, it may not be out of place to mention that for the reserved category viz., S.C. & S.T. candidates the conditions have been relaxed to such an extent that no minimum marks are required to qualify in the entrance examination. I once again submit to the Government that it is the only source of revenue left for the private engineering and medical colleges to collect the fee and spend it for the development of the college. The Hon'ble Minister has stated that the notification has been issued by the AICTE, for which I would like to submit that even M.B.A and M.C.A. courses also come under the purview of AICTE. However, the State Government has issued an order for M.B.A. and M.C.A. and reduced the percentage of qualifying marks percentage from 60% to 55% to all the N.R.I. candidates. This has been followed by the Andhra University, Nagarjuna Uuniversity, Kakatiya University and Srikrishnadevaraya University. The State Government has issued an order bearing No.120/E, dated 11-10-2001 and all these universities have given instructions.

ఉ.11.30

In the said GO it is stated that the candidate should secure 55% marks at the qualifying examination for admission and that the admission shall be according to the merit. Why should the Government have one policy for MBA/MCA and another policy for Engineering courses?

Moreover, I would like to repeat that recently we have seen so many scams in various co-operative Banks. I request the Hon'ble Minister to have an enquiry and find out whether they are run by fake societies. These societies are running so many institutions in Andhra Pradesh. One particular Gentleman is running as many as sixteen colleges in different areas. He is now trying to shift those colleges from Vijayawada, Visakhpatnam, Karimnagar, Bodhan to the city. What I would like to point out here is that all these are run by a fake Society. The Government should give clear orders that no shifting should be allowed. The Government should take action against the colleges which are violating the instructions of the Government.

Regarding migration. There is a college in Adilabad. It is very near to Maharashtra. If the college is closed down for want of qualified students, the students would be forced to take admission in Maharashtra. We should stop migration. If we reduce the qualifying marks, they will not migrate to Maharashtra. Many seats are lying vacant in the management quota of NRIs. They can be accommodated in those seats. When the Government is attracting foreign investment and talking of hi-tech and Business School of Management, why is the Government lagging behind in this regard. Let the Government reduce the percentage of marks. I request the Government to submit its affidavit. When the Government is talking of supporting the Minority community, and if the Government is really committed to the Minority community, let the Government reduce the qualifying marks.

శ్రీ ఎమ్.దామోదర రెడ్డి: అధ్యక్షా, ఎమ్.బి.ఎ., ఎమ్.సి.ఎ. కోర్సులకు ఎన్నారైల కోటా పర్సెంటేజ్ తక్కువగా ఉందని గౌరవ సభ్యులు చెబుతున్నారు. ఎమ్.బి.ఎ., ఎమ్.సి.ఎ. కోర్సులకు ఇంజనీరింగ్ కోర్సులకు అడ్మిషన్ల విషయంలో ఎందుకు వేర్వేరు విధానాలున్నాయని అడిగారు. అదేవిధంగా కొన్ని బోగస్ సొసైటీలు, ఇన్స్టిట్యూషన్లున్నాయి. వాటిపై ఎంక్వయిరీ చేయించమని కోరారు. అటువంటి బోగస్ సంస్థల గురించి ప్రభుత్వానికి స్పెసిఫిక్‌గా ఎటువంటి సమాచారం అందలేదు.

اگر آپ کے پاس کوئی تفصیلات ہیں تو مجھے دیجئے میں انکوائری کرواونگا

SRI YOUNIS SULTAN: Sir, yesterdday I have given my letter requesting the Hon'ble Speaker to include my name in this Calling Attention. Today's morning she gave me permission to speak on the subject.

The Government says that AICTE had given a letter in 1992. In 1992 the total numbers of seats were only 7000 in Engineering whereas we have now more than 65,000 seats. In 1992 the number of NRI seats were only 5% whereas now they are 10%. As of now, for this 10% NRI seats there is no demand. They could get filled up only if the qualifying markes are reduced to 50%. The Government is quoting the letter of AICTE. But the neighbouring States like Karnataka and Maharasthra which also come under the purview of AICTE are admitting the candidates with 50% marks. 3000 seats remained un-filled in private colleges and more than 300 seats of NRI quota remained un-filled due to the imposition of 60% qualifying marks on admissions in our State. On what basis the Government is telling that more students of first class are being migrated and not the second class students. My information is that the first class students are going for BITS, IIT and IIIT etc., and only the candidates who are getting second class are migrated to Maharashtra. Many of the students secured between 50 and 59.5 marks. But these candidates are unfortunately going to Karnataka and other States whereas our college seats remained un-filled due to this imposition of 60 per cent. Even if a third class student gets qualified in EAMCET, he/she is allowed to take admission in Medicine. Why should there be such a discrimination. Why should it not be extended to Engineering? The Government should review the issue and withdraw this restriction.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. ఆ కాలేజీలలో ప్రవేశం కోసం 60 శాతం మార్కులు రావాలన్న నిబంధన కారణంగా చాలా సీట్లు భర్తీ కాకుండా ఖాళీగా ఉన్న మాట వాస్తవమేనా? అలా ఖాళీగా ఉన్న సీట్ల సంఖ్య ఎంత? రాష్ట్రప్రభుత్వం ఎన్నారై కోటా క్రింద ఎంత పర్సెంటేజీని అమలుపరుస్తున్నది? ఆ కోటాను పెంచే ఆలోచన ఏమైనా ప్రభుత్వం దృష్టిలో ఉందా? ఇంటర్మీడియట్‌లో థర్డ్ క్లాస్ కాని లేదా కంపార్ట్‌మెంటల్‌లో కాని పాస్ అయి కనీసం 35 శాతం మార్కులు తెచ్చుకున్న వారికి అడ్మిషన్లు ఇస్తున్నప్పుడు ఎన్నారైలకు మాత్రం 60 శాతం మార్కులుండాలన్న నిబంందన విధిస్తున్నారు. అటువంటి నిబంధనను సడలించి 60 శాతం నుండి 45 శాతానికి లేదా కనీసం 50 శాతానికైనా తగ్గించే ఆలోచన ఏమైనా చేస్తారా? అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఎన్నారై కోటాలో మిగిలిపోయిన సీట్లను ఇచ్చే అవకాశమేమైనా ఉందా? బోగస్ సర్టిఫికెట్లతో చాలా సంస్థలు మైనారిటీ సంస్థల పేరుతో నెలకొల్పడం జరిగింది. అటువంటి సంస్థల గురించి ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వాటిపై ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకున్నది? కనీస మౌలిక సదుపాయాలు లేని ఇంజనీరింగ్ కళాశాలల్లోని సీట్ల సంఖ్యను తగ్గించే ఆలోచన ఏమైనా ప్రభుత్వం దృష్టిలో ఉందా?

جناب سید سجاد - میں وزیر اقلیتی تعلیم کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ آپ کا امتحان کا وقت ہے اقلیتی بچوں کیلئے 50 فیصد کوٹے کے تعلق سے ایک Supreme Court میں Constitutional Bench قائم کیا گیا ہے - تلگو دیشم حکومت ہمیشہ سیکولرازم کی بات کرتی ہے، اب امتحان کا وقت آ گیا ہے - میں کانگریس کے لیڈر سے خواہش کرتا ہوں کہ ہندوستان کے 15 ریاستوں میں جہاں کانگریس کی حکومت ہے ان سے درخواست کریں کہ اقلیتوں کی تائید میں حلف نامے Constitutional Bench میں داخل کریں اور اسی طریقہ سے سی پی آئی ایم سے بھی خواہش کرتا ہوں کہ بنگال میں انکی حکومت ہے وہ بھی اقلیتوں کی تائید میں حلف نامہ سپریم کورٹ میں جو Constitutional Bench بنایا گیا اسمیں داخل کریں - اقلیتی لوگ تعلیم میں بہت پیچھے ہیں اور معاشی اعتبار سے بھی بہت کمزور ہیں - اب ہمیں معلوم ہو جائیگا کہ آپ اقلیتی لوگوں کے ساتھ کتنی ہمدردی رکھتے ہیں - میں تلگو دیشم حکومت سے مطالبہ کرتا ہوں کہ اقلیتی تعلیمی اداروں میں اقلیتی طلباء کو 100 فیصد admissions دینے کا حق دیا جائے اس تعلق سے حکومت فوری سپریم کورٹ میں جو Constitutional Bench بنایا گیا ہے اسمیں اپنا حلف نامہ داخل کریں - آپ کیا کرنا چاہتے ہیں ہمیں واضح تیقن دیں -

---

డా.కెలక్ష్మణ్ః అధ్యక్షా, మంత్రి గారు సమధానం చెబుతూ ఇంటర్మీడియట్‌లో అగ్రిగేట్‌గా 60 శాతం మార్కులతో పాటు ఆప్షనల్స్‌లో కూడా 60 శాతం ఉండాలన్న నిబంధనను మార్పు చేసే ఆలోచన ఉందా అని అడిగినప్పుడు మంత్రి గారు 1993లో సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ ప్రకారం ఏ.ఐ.సి.ఇ.టి.ఇ. ఆవిధంగా గైడ్‌లైన్స్ ఇచ్చిందని చెప్పారు.

ఉ 11.40

2000 సంవత్సరం వచ్చేసరికి ఇన్‌స్టాంట్‌లో పాస్ అయిన వాళ్లకు కూడా ఆప్షనల్స్‌లో 60 శాతం వుంటే సరిపోతుందని, 2001 సంవత్సరం వచ్చేసరికి నాలుగు సబ్జెక్టులకు ఇన్‌స్టాంట్ ఎగ్జామ్ అప్పియర్ అయిన తర్వాత ఆప్షనల్స్‌లో అగ్రిగేట్‌గా 60శాతం మార్కులు వస్తే సరిపోతుందని సుప్రీం కోర్టు జడ్జిమెంటు, గైడ్‌లైన్స్ వున్నాయని అంటున్నారు. అయితే వారు ఇచ్చిన స్టేటుమెంటుకు దీనికి కాంట్రాడిక్షన్ వుంది. ఒకసారి దాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. candidates passed Intermediate or an equivalent examination compartmentally are not eligible for admission, అంటే what do you mean by it? Instant exam appear అవుతున్నపుడు does it not come under the purview of compartmental. ఒక సబ్జెక్ట్ పోయినా ఇన్‌స్టాంటుకు అప్పియర్ కావడానికి అవకాశం వుంది. నాలుగు సబ్జెక్టులు పోయినా ఇన్‌స్టాంటుకు అప్పియరై, మళ్లీ క్వాలిఫై అయి 60శాతం ఆప్షనల్స్‌లో అగ్రిగేట్ వస్తే కూడా అవకాశం వుంటుందని మీరే చెబుతున్నారు. Is it not called compartmental? అదే విధంగా ఎన్ఆర్ఐ కోటా పది శాతం అని అంటున్నారు. 47వేల సీట్లకు పైగా ఇంజనీరింగ్‌లో అడ్మిషన్స్ జరుగుతున్నాయి. నాలుగువేల సీట్లకు పైగా ఎన్ఆర్ఐ కోటా క్రింద రిజర్వ్ చేశామని చెబుతున్నారు. ఒక వేళ ఎన్ఆర్ఐ కోటా క్రింద సీట్లు భర్తీ కాకపోతే are there any guidelines for the management to fill up these un-filled seats by NRIs? ఆ సీట్లు భర్తీ కాకపోతే వాటిని ఖాళీగా పెట్టి అలాగే కొనసాగిస్తారా? లేకపోతే ఏ ప్రాతిపదిక మీద ఎన్ఆర్ఐ కోటాను మేనేజ్‌మెంటుకు వర్తింపజేస్తారు? బి.ఇడి విషయంలో ఏవిధంగా నైతే కన్వీనర్ సెంట్రలైజ్డ్ పద్ధతిలో అప్లికేషన్స్ కాల్ ఫర్ చేస్తున్నారో, అదే విధంగా మైనారిటీలో మెరిటోరియస్ స్టూడెంట్స్‌ను ప్రొటెక్ట్ చేయడానికి ఇంజనీరింగ్ అడ్మిషన్స్‌లో కూడా ఆ పద్ధతిని అమలు చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా? ఏదైనా అటువంటి ప్రతిపాదన వుందా?

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, I am given to understand సుప్రీం కోర్టులో మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ గురించి ఒక ఫుల్ బెంచ్ దగ్గర చర్చ జరుగుతోంది. కానిస్టిట్యూషన్‌లో మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ కు సంబంధించి వున్న ప్రొటెక్షన్‌ను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలి. ఎందుకంటే Constitution has categorically said that the

Minorities have got all the opportunities to start educational institutions. ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌లో అడ్మిషన్స్ గాని, లేకపోతే ఎపాయింట్‌మెంట్సు విషయంలో గాని వారికి కావలసిన స్వేచ్ఛ వుండే విధంగా మనకున్న ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రొవైడ్ చేస్తోంది. కానిస్టిట్యూషనల్ పరిధిలో ఎడ్యుకేషన్ యాక్ట్‌ను సపోర్ట్ చేసేటట్లు the State Government is supposed to. file an affidavit before the Supreme Court. I urge upon filing an affidavit before the Supreme Court.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఏదైతే ఈనాడు మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ అంశం సుప్రీం కోర్టు ఫుల్ బెంచ్ ముందు వుందో, ఆ అంశం మైనారిటీస్‌కు అనుకూలంగా వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏ ప్రతిపాదన చేసినా, లేక తీర్మానం చేసినా దాన్ని మా సిపిఎం పార్టీ బలపరుస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం . దామోదర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు ఏదైతే ప్రస్తావించారో దాన్నే సిమిలర్‌గా పలువురు సభ్యులు కూడా మాట్లాడడం జరిగింది. ప్రధానంగా ఎన్‌ఆర్‌ఐ సీట్లను 60 శాతం నుంచి 50 శాతానికి తగ్గించాలని కోరారు. ఇంతకు ముందే దాని గురించి నేను చెప్పాను. గౌరవ సభ్యులు రఘునాథరెడ్డిగారు మాట్లాడుతూ, ఎన్‌ఆర్‌ఐ కోటాను ఇంకా ఏమైనా పెంచుతున్నారా? అని అడిగారు. ఆవిధంగా పెంచే ప్రతిపాదన ఏమీ లేదని మనవి చేస్తున్నాను. అదే విధంగా బిజెపి సభ్యులు లక్ష్మణ్‌గారు మాట్లాడుతూ ఏవిధంగానైతే బి.ఇడి. లో సెంట్రలైజ్డ్ పద్ధతిని పాటిస్తున్నారో, అదే పద్ధతిని మైనారిటీ మెరిటోరియస్ స్టూడెంట్స్‌ను ప్రొటెక్ట్ చేయడానికి ఇంజినీరింగ్ అడ్మిషన్స్‌లో ఎడాప్ట్ చేసే ప్రతిపాదన ఏదైనా వుందా? అని అడిగారు. అటువంటి ప్రతిపాదన ఏమీ లేదు. కోర్టు విషయం గురించి గౌరవ ప్రతిపక్షనాయకులు, ఇతరులు చెప్పడం జరిగింది. దాని గురించి పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

డెప్యూటీ స్పీకర్ : నౌ, సెకండ్ కాల్ అటెన్షన్.

## 2. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో గోదావరి నదికి వరదలు వచ్చినపుడు నదిగట్లకు గండ్లు పడడంవల్ల వాటిల్లే నష్టాల గురించి

శ్రీ కడియం శ్రీహరి: గోదావరి నది దిగువ రీచిలలో అంటే పశ్చిమ గోదావరి జిల్లాలోని పోలవరం నుండి, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలోని పురుషోత్తపట్నం నుండి 535 కిలోమీటర్ల(తూర్పు గోదావరిలో 404.43 కిలోమీటర్లు, పశ్చిమ గోదావరిలో 130.40 కిలోమీటర్లు) పొడవుతో నదికి ఇరువైపులా వరద గట్లను నిర్మించడమైంది.

1986లో సంభవించిన వరదల మూలంగా సుమారు 36లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడానికి, ధవళేశ్వరం వద్ద సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ ఎగువ ప్రవాహంపై వరద గట్లను 1953లో సంభవించిన వరదల మూలంగా సుమారు 30 క్యూసెక్కుల గరిష్ట వరద నీటిని విడుదల చేయడానికి దిగువ ప్రవాహంపై వరద గట్లను తత్ సమానమైన ప్రమాణాల మేరకు అభివృద్ధి పరచడమైంది. ప్రపంచబ్యాంకు సహాయం అందిస్తున్నటువంటి ఎపిహెచ్‌ఎం అండ్ ఇసిఆర్‌పి క్రింద, పోలవరం ప్రాజెక్టు చుట్టుప్రక్కల 42 కిలోమీటర్ల పొడవునా రూ. 17.42కోట్ల ఖర్చుతో 1985 ప్రమాణాల మేరకు వరద గట్ల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగింది.

అదే విధంగా 30 లక్షల క్యూసెక్కుల నీటి విడుదలకు అనుగుణంగా 1953 వరద ప్రమాణాల మేరకు లేని బ్యారేజి దిగువ ప్రవాహంపై తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో వున్న వరద గట్లకు రూ. 8.51 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగింది. ఈ పనులన్నింటినీ 31.7.2002 నాటికి పూర్తి చేసేందుకు కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది.

ఈ పనులకు అదనంగా రూ. 1.136కోట్ల వ్యయంతో కీలకమైన భేద్య రీచిలలో సంరక్షణ చర్యలు కూడా చేపట్టడం జరిగింది. ఈ పనులు జరుగుతున్నాయి. వర్షాకాలం ప్రారంభానికి ముందే ఈ పనులను పూర్తి చేసేందుకు కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ప్రభుత్వం ఏవేని నష్టాల నుండి వరద గట్లను సంరక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నది.

శ్రీ బండారు సత్యానందరావు(కొత్తపేట): అధ్యక్షా, గోదావరి జిల్లాలలో ఏటి గట్ల వెంట సుమారు 17 నియోజకవర్గాల గ్రామాలున్నాయి. గోదావరి నదికి భారీ వరదలు వచ్చినప్పుడెల్లా ఆ గ్రామాల ప్రజానీకం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఎప్పుడు ఏ ఉత్పాతం వస్తుందోనని ఆందోళనకు గురవుతుంటారు. 1986లో గోదావరికి భారీ వరదలు వచ్చినపుడు 20 చోట్ల గండ్లు పడడం, అపారమైన ఆస్తి నష్టం, పంట నష్టంతోబాటు ప్రాణ నష్టం కూడా సంభవించింది. ఆనాడు ఎంతో నష్టం వాటిల్లింది. 1986 వరద ప్రమాణాలకు అనుగుణంగా ఈ ఏటి గట్లను అభివృద్ధి చేస్తే గాని భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాల నుంచి ఏటి గట్లను రక్షించుకునే అవకాశం లేదని అందరూ ఆనాడు చెప్పడం జరిగింది. అయితే ఈనాటి వరకు కూడా 1986 వరద ప్రమాణాలకు అనుగుణంగా ఏటి గట్లను అభివృద్ధి పరచలేదు. గోదావరిని ఆనుకుని వెండే విలువైన లంక భూములు కూడా గోదావరికి వరదలు వచ్చినపుడు కోతకు గురై నదీ గర్భంలో కలిసిపోతున్నాయి. దాని మూలంగా రైతులు తీవ్రమైన నష్టాలకు గురవుతున్నారు. ఏటి గట్లను 1986 వరద ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకోవాలి. 1953 వరద ప్రమాణాలకు అనుగుణంగా రూ. 8.51కోట్ల విలువైన పనులను రేపు జూలై నెలాఖరు లోపల పూర్తి చేయడానికి మొదలు పెట్టడం జరిగిందని మంత్రిగారు తాను ఇచ్చిన స్టేటుమెంటులో చెప్పారు. మా నియోజకవర్గంలో ఏటి గట్లు సుమారుగా 25శాతం వరకు, వంద కిలోమీటర్ల మేరకు వున్నాయి. గౌతమి కుడి గట్టు, వశిష్ట ఎడవగట్ల మధ్యలో నా నియోజకవర్గం వుంది.
ఉ. 11.50

ఈ పనులలో నార్కిడిమిల్లి మినహా ఎక్కడా కూడా పనులు చేపట్టడం లేదు. రాజవరం, పోలవరం, గంటి, పేరవరం, వద్దిపర్రు, వాడపల్లి, వెలిచేరు ప్రాంతాలలో ఏటిగట్లు బలహీనంగా ఉన్నాయి. వాటిని అభివృద్ధి చెయ్యవలసిన అవసరం ఉంది. రు. 8 కోట్ల 51 లక్షలే కాకుండా మరొక రు. 1 కోటి 13 లక్షలతో పనులు చేపడతామని మంత్రిగారు తెలియచేశారు. గతంలో సుమారుగా రు. 1 కోటి విలువ గల పనికి టెండర్స్ పిలిచి, కన్‌ఫర్మ్ అయిన తరువాత కూడా పనులు మొదలు పెట్టిన దాఖలాలు లేవు. ఈ ఏటి గట్లు బలపరిస్తే కానీ భవిష్యత్తులో వచ్చే పెను ప్రమాదం నుంచి బయటపడలేము. కోనసీమలో ఆరు నియోజక వర్గాలు ఉన్నాయి. కోనసీమ కానీ పశ్చిమ గోదావరి జిల్లా కానీ ఆగస్టు నెల వస్తుందంటే భయంగా ఉంటుంది. 1986 తరువాత 1990లో ఒకసారి, 1994లో ఒకసారి 2000లో ఒకసారి వరదలు వచ్చాయి. మళ్లీ 1986 స్థాయిలో వరదలు వస్తే, ఏటి గట్లు తట్టుకునే పరిస్థితిలో లేవు. భారీ వర్షాల వల్ల, వరదల వల్ల, వాడకం వల్ల ఏటి గట్లు బలహీన పడినాయి. ఏటి గట్ల పటిష్టతను అత్యవసరంగా భావించి, యుద్ధప్రాతిపదిక మీద ప్రత్యేకంగా ప్యాకేజీ పెట్టి, పెను ప్రమాదం నుంచీ, అపార ప్రాణ, ఆస్థి నష్టాల నుంచి కాపాడేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటారా? 1986 స్థాయికి కాకుండా 1953 స్థాయికే ఏటిగట్లను అభివృద్ధి చేస్తున్నారు. అప్పుడు 30 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. 1986లో 36 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అయింది. దానిని తట్టుకునేట్లుగా ఏటి గట్లను బలపరిస్తే తప్ప ప్రమాదం నుండి బయట పడలేము. 1986 వరద ప్రమాణ స్థాయికి మొత్తం ఏటి గట్లను అభివృద్ధి చేయడానికి ఎస్టిమేట్స్ తయారు చేశారా? ఎంత డబ్బు కావాలి? ఎప్పటి లోగా పూర్తి చెయ్యాలి అనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది?

రైతులు తీవ్ర నష్టానికి గురి అవుతున్నారు? విలువైన లంక భూములు కోతకు గురి కావడం జరుగుతోంది. గ్రాయెన్స్, రివిట్మెంట్స్ వంటివి నిర్మించి, ఆ భూములను కాపాడాలి. వాటి కోసం ఏదయినా ఆలోచిస్తారా? ఎ.పి. హెజార్డ్ మిటిగేషన్ ప్రాజెక్ట్ క్రింద 60 కి.మి మేర ఒక్కొక్క బండ్ మీద నాలుగు బండ్స్ ఉన్నాయి. గౌతమి కుడి, ఎడమ గట్లు, వశిష్ట కుడి, ఎడమ గట్లు ఉన్నాయి. నాలుగు గట్లు. ఒక్కొక్క గట్టు మీద 15 కి.మి చొప్పున 60 కి.మి అభివృద్ధి చెయ్యాలని ఎ.పి.హెచ్.ఎం గ్రాంట్ క్రింద ఎస్టిమేట్స్ తయారు చేయడం, టెండర్స్ పిలవడం జరిగిందని అన్నారు. ఇంత వరకూ ఏమయిందో మా దృష్టికి రాలేదు. హెడ్ రీచ్లో ఏటి గట్లు అభివృద్ధి చేస్తే తప్ప వరద నుంచి రక్షించే అవకాశం లేదు. వాటి మీద ఏ చర్యలు తీసుకుంటున్నారు? ముఖ్యంగా ఏటి గట్ల పక్కన గల గ్రామాలలో ఏ మాత్రం వరద వచ్చినా, ఆ గ్రామాలలో గల రోడ్లు పాడయ్యే పరిస్థితి ఉంది. అక్కడ సిమెంట్ రోడ్లు నిర్మాణం చేసి, ఆ గ్రామ ప్రజలకు వరద ఇబ్బంది లేకుండా తొలగించవలసిన అవసరం ఉంది. ఈ ఏటి గట్లను అత్యవసరమైన ప్రాధాన్యత గల అంశంగా గుర్తించి ఏదయినా ప్రత్యేకంగా ప్యాకేజిని పెట్టి, భవిష్యత్తులో ప్రమాదం వచ్చి, అన్ని రకాలుగా నష్టం రాకుండా చూడాలి. ఏటి గట్లను పటిష్టం చెయ్యడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె. బాబాజీరావు(గోపాలపురం)ః గోదావరి వరదల వల్ల తూర్పు, పశ్చిమ గోదావరి ప్రాంతాలలో చాలా నష్టం జరుగుతుంది. దాంతో పాటు నా నియోజక వర్గంలో ఎర్ర కాలువ, కొవ్వాడ కాలువ వరద టైంలో పొంగడం వల్ల పంటల సమయంలో వర్షాల వల్ల భారీ నష్టం జరుగుతున్నదనే విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. వాస్తవానికి వరదల సమయంలో గండ్లు పూడ్చడానికి అధికారులు ముందుకు వస్తారు. ఆ విధంగా కాకుండా వరదలు రాకముందే గండ్లు పడే ప్రాంతాలను గుర్తించి , వాటిని క్రమ బద్ధంగా ఒక ప్యాకేజీని తయారు చేసి, వరదలు రాకముందే, ఈ కార్యక్రమం చేపడితే మంచిదని ప్రభుత్వానకి తెలియచేస్తున్నాను. మరొక విషయం. వరద సమయంలో గోదావరి గట్టు మీద వరద నివారణకు చిన్న గట్టు వేశారు. దాని మీద వరద టైంలో బాడీ,బంద అంతా తారు రోడ్డు మీదకు వచ్చి, వెహికిల్స్ యాక్సిడెంట్ గురి అయ్యే ప్రమాదం ఉంది. గోదావరిలో ఎక్కువగా మేట వెయ్యడం వల్ల, అక్కడ కొందరు వ్యవసాయం చేసుకోవడం వల్ల ఈ ఏటి గట్లు వీక్ అయ్యే పరిస్థితి ఉంది. సంబంధిత మంత్రిగారు సకాలంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వర రావు(ఎల్లవరం)ః అధ్యక్షా, వరద గట్ల విషయంలో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా ప్రాంతాలపురుషోత్తపట్నం పేరునే మెన్షన్ చేశారు. అక్కడే కాదు. పైన అంగూరు గ్రామం వుంది. అక్కడ నుంచి వరద గట్టు ఉంది. 1986 వరదల సమయంలో అంగూరు వద్ద బ్రీచ్ అయింది. వాటిని పూర్తి చెయ్యలేదు. అసంపూర్తిగా మిగిలి ఉంది. వరద గట్ల పనులు పూర్తి కాక, అనేక గ్రామాలు ముంపుకి గురి అవుతున్నాయి. 1986లో గోదావరి వరదలు వచ్చినప్పుడు, గోదావరి జిల్లాలలో, భద్రాచలంలో కొన్ని గ్రామాలు – బూర్గుంపాడు, పోలవరం, ఎల్లవరం, దేవీపట్నం మండలంలో గ్రామాలు అన్నీ కూడా మిగతా ప్రాంతాలతో సంబంధం లేకుండా జలమయం అయ్యాయి. ఎప్పుడు వరదలు వచ్చినా ఇదే పరిస్థితి. కనుక వరద గట్లను పటిష్టం చెయ్యవలసిన అవసరం చాలా ఉంది. ఏ గ్రామ తీర ప్రాంతాలలోను వరద గట్లు లేవు. భద్రాచలం నుంచి పోలవరం వరకూ గిరిజన గ్రామాలున్నాయి. వారికి పూర్తిగా నష్టం జరుగుతోంది. అటువంటి గ్రామాలకు వరద గట్లను ఏర్పాటు చెయ్యడానికి చర్య తీసుకుంటారా? 1986 వరదల వల్ల జరిగిన నష్టం ఇప్పటికీ పూర్తి కాలేదు. వచ్చే జులైకి పూర్తి చేస్తామని మంత్రిగారు అంటున్నారు. వారి మాట ప్రకారం జులై నాటికి పూర్తి చెయ్యడానికి చర్యలు తీసుకోవాలి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, గోదావరి పరివాహక ప్రాంతాలలో వర్షాకాలంలో విపరీతమైన నీటి ప్రవాహం రావడం వల్ల ఉభయ గోదావరి జిల్లాలలో, ఖమ్మం జిల్లాలో చాలా విపరీతంగా నష్టం జరుగుతుందనే విషయం మనవి చేస్తున్నాను. 1986లో 36 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వల, మొత్తం ఆ ప్రాంతంలో చాలా వరకూ గండ్లు పడ్డాయి. రాజమండ్రి నగరానికి కూడా వరద నీరు ప్రవహించిన విషయం గుర్తు చేస్తున్నాను. అప్పర్ ధవళేశ్వరం ప్రాజెక్టు నుంచి పురుషోత్తపట్నం దాకా, విజ్జేశ్వరం నుండి పోలవరం వరకు కొంత ఎత్తు చేశారు కానీ ధవళేశ్వరం క్రింద ప్రాంతంలో గట్లను ఎక్కడా పటిష్టం చెయ్యలేదు. వర్షాకాలంలోను, వరదలు

వచ్చినప్పుడు అనేక గ్రామాలు జలమయం అయి, విపరీతంగా పంట నష్టం జరుగుతుంది. గట్లు మొత్తం పటిష్టం చెయ్యడానికి అవసరమైన చోట్ల రివిట్‌మెంట్ చేయడానికి భారీ యెత్తున ఖర్చు చెయ్యాలని చెప్పాము. దాదాపు రు. 220 కోట్లు ఖర్చు చెయ్యడానికి ప్రణాళిక చేస్తున్నామని ఆ నాడు చెప్పారు. ఇప్పటకి కూడా ఆ కార్యక్రమం ఎందుకు ఎలొకేట్ చెయ్యలేదు? ఐల్యాండ్ పోలవరం వద్ద ఈ మధ్య కాలంలో ఏదో కొంత చేసినా, మిగతా చోట్ల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పట్టుకుని జీవిస్తున్నారు. ప్రతి మూడు, నాలుగు సంవత్సరాలకు ఒకసారి మేజర్ ఫ్లడ్స్ వచ్చే అవకాశం ఉంది. ఇసుక మేటలు పెరుగుతున్నాయి.
మ 12.00

క్రిందికి వెళ్లకుండా నది ధవళేశ్వరం బ్యారేజ్ పై భాగంలో ఉండడం వల్ల ప్రవాహం అడ్డు ఉండడం వల్ల ఎంత గట్టు పెంచినా పైన నీటిమట్టం పెరుగుతున్నది. దయచేసి బండింగ్ చేపట్టే కార్యక్రమం చేస్తారా? దీనికి ఏ విధంగా నిధులు సమకూరుస్తారు? అంతే కాదు రాజమండ్రి నగర పరిసరాలలో వచ్చే సంవత్సరం పుష్కరాలు వస్తున్నాయి. అక్కడున్న ఘాట్స్ పరిస్థితి బాగోలేదు. పిడబ్ల్యుడి కూడా ఘాట్స్ మెయిన్‌టెయిన్ చేయడం లేదు. ఈ పుష్కరాల లోపల మొత్తం రాజమండ్రి పట్టణం పరిసరాలలో ధవళేశ్వరం దగ్గర నుంచి కోటి లింగాల దేవస్థానం వరకు కూడా గట్లు పటిష్టం చేసి రివిట్‌మెంట్ చేయడం కోసం అదే విధంగా ఘాట్స్ అభివృద్ధి చేయడానికి ఎలాంటి చర్యలు చేపడతారో తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ అయ్యాజి వేమ, మానేపల్లి:- అధ్యక్షా, గోదావరీ నదీ తీరాన ఉన్న నా నియోజక వర్గంలో సుమారు 14 గ్రామాలు గోదావరీ తీరం వెంట ఉండి తరచూ తీవ్ర వరదలు వచ్చినప్పుడు ఈ లంక ప్రాంతాన ఉన్న ప్రజానీకం అంతా ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని మెరక ప్రాంతాలకు వెళ్లి వారి ప్రాణాలు కాపాడుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. గతంలో బ్రిటిష్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఏటిగట్టు తప్ప ఈ మధ్య కాలంలో ఏ ప్రభుత్వం కూడా ఏటి గట్టు పటిష్టం చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ మధ్య నా నియోజక వర్గంలో బెల్లంపూడి, ఊడిమూడి గ్రామాలకు సంబంధించి పనికి ఆహారం పథకం క్రింద రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఇచ్చిన స్ఫూర్తి తీసుకుని గ్రామ సర్పంచులు ఎక్కడెక్కడ ఏటి గట్లు బలహీనంగా ఉన్నాయో వాటిని పటిష్టపరచాలని చర్యలు తీసుకుంటే ఈ శాఖకు సంబంధించిన అధికారులు మా అనుమతి లేకుండా గట్లు పటిష్టం చేయకూడదని అక్కడ పని చేసిన కార్మికులను, పని చేయిస్తున్న గ్రామ సర్పంచులను అధికారులు అనేక ఇబ్బందులకు గురి చేయడం జరిగింది.

అదే విధంగా నా నియోజక వర్గ పరిధిలో ఉన్న చాలా బాధాకరమైన సంఘటన కె ఎనుగుపల్లి, దొడ్డవరం, అప్పనపల్లి, పెదపట్టణం లంక, ముంజవరం అనే గ్రామాలలో 1986 లో వరద వస్తే ఆ గ్రామాలన్ని గోదావరిలో కలిసిపోయాయి. ఇప్పటికి కూడా వరదలు వస్తే ఖచ్చితంగా గోదావరిలో ఆ గ్రామాలన్ని కలిసిపోయే ప్రమాదం ఉంది. ఈ నది కోతకు గురి కాకుండా ఏటిగట్లు పటిష్టం చేసి ఆ గ్రామాలు నదీ గర్భంలో కలిసిపోకుండా చర్యలు తీసుకుంటారా? అంతే కాకుండా వేలాది రూపాయలు ఖర్చు పెట్టి లంక ప్రాంతంలో రోడ్ల నిర్మాణం చేయడం జరుగుతోంది. ప్రతిసారి వరదలు వచ్చినప్పుడు రోడ్లు కొట్టుకుపోవడం కొత్తగా వేలాది రూపాయలు, కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి రోడ్ నిర్మాణం చేయడం జరిగింది. ఈ లంక గ్రామాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణం కోసం శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా అని చెప్పి గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య:- అధ్యక్షా, గోదావరి పరీవాహక ప్రాంతంలో ఉన్న ప్రజలను వరదల నుంచి రక్షించడానికి ఏటి గట్లు పెంచారు. అదే విధంగా భద్రాచలం నియోజక వర్గ పట్టణంలో తరచూ వచ్చే వరదలను నివారించడానికి ప్రభుత్వం 1 1/2 సంవత్సరాల నుంచి కరకట్ట నిర్మాణం చేపట్టారు. ప్రభుత్వం భద్రాచల పట్టణంలో ఉన్నటువంటి సుభాష్‌నగర్‌లో ఉన్న సుమారు 3, 4 కాలనీలు 1500 నుంచి 2000 కుటుంబాలు వరద వస్తే ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. కట్ట నిర్మాణం చేశారు కాని ఆ ఏరియా కవర్ కాకుండా ఓపెన్‌గా వదిలేశారు. ఇక్కడ ఏ చిన్న వరద వచ్చినా 2000 కుటుంబాలు వరద బారిన పడే ప్రమాదం ఉంది. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించారు. భద్రాచలానికి కేటాయించారు కాని సుభాష్‌నగర్ ఏరియాలో ఉన్న వాగు పొంగు

వచ్చినా వర్షం వచ్చినా అక్కడున్న ప్రజలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది. దానికి తక్షణమే ఆ వాగుకు కట్ట నిర్మాణం చేపట్టి వరద నివారణ చేసే దానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి సిహెచ్. జగదీశ్వరి:- అధ్యక్షా, భారీ వరదల ద్వారా ప్రతి సారి ఏటిగట్లు గండ్లు పడడం జరుగుతోంది. దానిని గురించి చుట్టుపక్కల ప్రాంతంలో ఉన్న వారు భయాందోళనలకు గురవుతున్నారు. ప్రతి సారి కూడా వీటికి ప్రత్యేకమైన నిధులు కేటాయించడం లేదు. దయచేసి మంత్రి గారిని ప్రత్యేకంగా ఈ సిట్యుయేషన్ గ్రహించి వీటికి ప్రత్యేక నిధులు కేటాయించమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు:- అధ్యక్షా, చాలా సందర్భాలలో అసెంబ్లీలో చర్చ రావడం కాంగ్రెస్ పార్టీ కాని, తెలుగుదేశం పార్టీ కాని ఈ గోదావరి గట్ల పటిష్టత కోసం ప్రత్యేకమైన చర్య తీసుకుంటామని చెబుతూ రావడం జరుగుతున్నది. కాని ప్రాక్టికల్‌గా అ విధమైన ప్రత్యేకమైన నిధులు కేటాయించే పద్ధతి జరగడం లేదు. సృష్టిలో భూమి పోతే మరలా మనం తెచ్చుకోలేము. గ్రాయెన్స్ కట్టవలసిన చోట కట్టకపోవడం వల్ల నదీ ప్రవాహపు జోరు అనేక చోట్ల వందలాది ఎకరాలు, విలువైన కొబ్బరి తోటలు కోనసీమ ప్రాంతంలో పోతున్నాయి. గ్రాయెన్ల నిర్మాణం కాని, గట్లు పటిష్టం చేసే విషయంలో కాని ప్రభుత్వాలు అశ్రద్ధ చేస్తున్నాయి. ప్రధానంగా గట్లకు ఆనుకుని ఉన్న చాలా ప్రాంతాలలో రొయ్యల చెరువులు, చేపలు చెరువులు తవ్వడం అధికారంలో ఉన్న వారు వారికి ప్రధానంగా అండగా ఉండి వందలాది ఎకరాలు ఇరిగేషన్ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారు. తెలిసీ తెలియనట్లు రెవిన్యూ అధికారులు రాజకీయ వత్తిడుల వల్ల పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదని పుంఖాను పుంఖాలుగా పత్రికలలో ఐటెమ్స్ వస్తున్నాయి. ఎమ్ ఆ ఓ, డి ఆర్ ఓ విజిట్ చేసినట్లు వస్తున్నా మరలా ఎవరి పని వారు మొదలు పెట్టుకున్నట్లు వస్తున్నాయి. ఇరిగేషన్ మినిస్టర్ గారు, రెవిన్యూ శాఖ వారు ఏదైనా పటిష్టమైన నిర్ణయం తీసుకుంటే తప్ప ఏ రకమైన కంట్రోలు జరిగే అవకాశం లేదు. అందు మూలంగా నామకా హామీ కాకుండా మంత్రి గారు అవసరం అయితే స్వయంగా పరిశీలన చేసి ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలి.

సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ మెయిన్‌టెనెన్సు కూడా సరిగా లేదు. ధవళేశ్వరం వద్ద కాటన్ మహానుభావుడు అనాడు వారికి సంబంధించిన బ్రిటిష్ గవర్నమెంటుతో నిందలు పడి, శిక్షలు పడి ఇంత పెద్ద బహుమానం ఇస్తే బ్యారేజీ మెయిన్‌టెనెన్సు విషయంలో శ్రద్ధ చూపడం లేదు. తరువాత ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో రు.100 కోట్ల పై చిలుకు ఖర్చు పెట్టి పటిష్టమైన పునర్నిర్మాణం జరిపారు. ఈరోజు బ్యారేజీ మెయిన్‌టెనెన్సు కు ఫండ్స్ విషయంలో చాలా అన్యాయం జరుగుతోంది. అది చక్కటి బ్యారేజీ. 10 లక్షల ఎకరాలు సాగు కావడానికి కారణమైన బ్యారేజీ మెయిన్‌టెనెన్సు విషయంలో సరయిన ఫండ్స్ కేటాయించాలి. ప్రతి ఫ్లడ్ సీజన్‌లో ఒక కోటి, రెండు కోట్లు ఖర్చు పెట్టడం పటిష్టమైన నిర్మాణాలు కాకుండా ఇసుక బస్తాలు, బాదులు వేస్తున్నారు. కొంతమంది కంట్రాక్టర్లు ప్రత్యేకంగా వరదల కోసం కాచుకుని ఉంటారు. ఇలాంటి పరిస్థితులలో కోట్లాది రూపాయలు మిస్‌యూజ్ చేయడం జరుగుతున్నది. బాబాజీ రావుగారు, సత్యారావు గారు చెప్పినట్లు ముందే వీటిని ఐడెంటిఫై చేసి పర్టిక్యులర్ ప్లేసెస్‌లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి. ఎప్పటికప్పుడు ఈ ఇసుక బస్తాలు వేయడం వల్ల కంట్రోలు అయ్యే కార్యక్రమం కాదు. రూపాయికి నాలుగు రూపాయల బిల్స్ వేస్తున్నారు. ఆ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రత్యేక ప్యాకేజీని ఎనౌన్సు చేసి గవర్నమెంటు ద్వారా ఏదో నామకా అని కాకుండా ఆదుకోవాలని కోరుతున్నాను. పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. విశ్వనాథం(ఉంగుటూరు):- అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో వరద గట్టు దాదాపు 40.43 కి. మీ అన్నారు. పశ్చిమ గోదావరి 130.40 కి. మీ అన్నారు. అసలు వరదగట్టు పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్నది 130.40 కి. మీటర్లేనా ప్రత్యేకంగా మంత్రి గారు వివరణ ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా పశ్చిమ గోదావరి వైపు ఉన్న కుడిగట్టు ఎంతవరకు చేశారు? అది

పోలవరం దగ్గర రు.17.4 కోట్లు ఖర్చు మాత్రం పెట్టామన్నారు. మేము పశ్చిమ గోదావరి జిల్లాలో డిడిఆర్‌సి లో కూడా మా పశ్చిమ గోదావరి గట్టును కూడా తూర్పు గోదావరి మాదిరిగా నిధులు కేటాయించి చేయాలని కోరడం జరిగింది.
ను.12.10

పశ్చిమగోదావరి కుడి గట్టు ఎన్ని కిలోమీటర్లు వుంది? ఎన్ని కిలోమీటర్లు చేశారు? మిగతాది ఎప్పటిలోగా చేస్తారు? స్పెసిఫిక్‌గా వివరణ కావాలి.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, ఇది గోదావరి ఫ్లడ్ బ్యాంక్‌కు సంబంధించిన ప్రశ్న. ధవళేశ్వరం ప్రాజెక్టుకు ఎగువన 1986లో మేక్సిమం ఫ్లడ్స్ వచ్చాయి. 36 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జ్ ఆఫ్ వాటర్ వచ్చింది. 36 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జ్ వచ్చినప్పుడు ఫ్లడ్ బ్యాంక్స్ ఏ లెవెల్‌లో వుండాలనేది ఆలోచించి ఫ్లడ్ బ్యాంక్స్ నిర్మాణం చేయడం జరిగింది. అదేవిధంగా ధవళేశ్వరం బ్యారేజ్‌కి దిగువన 1953లో 30 లక్షల క్యూసెక్కుల వాటర్ డిశ్చార్జ్ వచ్చింది. దాన్ని ఆధారంగా చేసుకొని ఫ్లడ్ బ్యాంక్స్ నిర్మాణం చేశారు. సత్యానందరావుగారు ఫ్లడ్ బ్యాంక్స్‌ను అప్‌గ్రేడ్ చేయాలని చెప్పారు. అది యిరిగేషన్ డిపార్ట్‌మెంట్ పరిశీలనలో వున్న విషయం తమ ద్వారా తెలియజేస్తున్నాను. అయితే ఈ ఫ్లడ్ బ్యాంక్స్‌కు సంబంధించి 1997లో ఎపి హజార్డ్ మిటిగేషన్ అండ్ ఎమర్జెన్సీ సైక్లోన్ రికవరీ ప్రాజెక్ట్ క్రింద రు. 165 కోట్లు మొబిలైజ్ చేసి, డ్రైనేజ్ వర్క్స్ క్రింద 1734 పనులు, ఫ్లడ్ బ్యాంక్స్ క్రింద 194 పనులు, మొత్తం రు. 150 కోట్ల విలువైన పనులు మంజూరు చేశారు. రు. 133 కోట్ల 65 లక్షలు ఖర్చు చేశాము. ఎపి హజార్డ్ మిటిగేషన్ అండ్ ఎమర్జెన్సీ సైక్లోన్ రికవరీ ప్రాజెక్ట్ క్రింద మిగిలిపోయిన పనులను 2002 చివరి నాటికి పూర్తి చేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. గోదావరికి సంబంధించినంతవరకు, గోదావరి నదిమీద ఏటినాగారం, భద్రాచలం , ఈ టౌన్స్ ప్రొటెక్షన్ కోసం ఫ్లడ్ బ్యాంక్స్‌ను నిర్మాణం చేయడం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ప్రత్యేకంగా గోదావరి నదిపైన ఫ్లడ్ బ్యాంక్స్ నిర్మాణం కొరకు రు. 46 కోట్ల 29 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈరోజు ధవళేశ్వరం బ్యారేజ్‌కి దిగువన వున్న మొత్తం బ్యాంక్స్‌ను 1986 నాటి స్టాండర్డ్స్‌కు, అంటే 36 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జ్‌కి సరిపోయే విధంగా అప్‌గ్రేడ్ చేయాలన్నా, స్ట్రెంగ్తెన్ చేయాలన్నా రు. 250 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఇంతకుముందు గౌరవసభ్యులు సూచించిన విధంగా రు. 200 కోట్లు ఒకేసారి మొబిలైజ్ చేసే పరిస్థితిలో లేము కాబట్టి వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ధవళేశ్వరం బ్యారేజ్‌కి దిగువన ఏవయితే డేంజరస్ రీచెస్ వున్నాయో, వాటిని ఐడెంటిఫై చేయడం జరిగింది. సత్యానందరావుగారు, మెట్ల సత్యనారాయణరావుగారు పోలవరం ఐలెండ్ ప్రాజెక్టుకు సంబంధించి అడిగారు. పోలవరం ఐలెండ్ ప్రాజెక్టుకు సంబంధించి రు. 8. 50 కోట్లు డేంజరస్ ప్యాకేజెస్‌కు, వల్‌నరబుల్ రీచెస్‌కు కావాలని అంచనా వేశాము. రు. 8.50 కోట్ల అంచనాతో ఆయొక్క పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. మిగతా ఫ్లడ్ బ్యాంక్స్ అన్నీ మనం చేయాలంటే దాదాపు రు. 250 కోట్లు అవుతుంది. దానికి ఏ రకంగా ఫండ్స్ మొబిలైజ్ చేయాలో ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. రు. 250 కోట్ల ప్రాజెక్టుతో వరల్డ్ బ్యాంక్‌ను అప్రోచ్ కాగా వరల్డ్ బ్యాంక్ వారు ఈ ప్రాజెక్టును ఫండింగ్‌చేయడానికి ఎగ్రీ కాలేదని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అదేవిధంగా భద్రాచలం నుండి రాజమండ్రి దిగువన కూడా ఎంటయిర్ గోదావరికి వున్న ఫ్లడ్ బ్యాంక్స్‌కు వరద కట్టలు కట్టాలని వెంకటేశ్వరరావుగారు సూచించారు. భద్రాచలం నుండి రాజమండ్రి వచ్చేటప్పుడు గోదావరి వ్యాలీ వస్తుంది. అక్కడ ఫ్లడ్ బ్యాంక్స్ అవసరం లేదు. బుచ్చయ్య చౌదరిగారు ప్రత్యేకంగా పుష్కరాలు వచ్చినప్పుడు రాజమండ్రి పట్టణానికి సంబంధించి వరద కట్టల నిర్మాణం, వాటిని స్ట్రెంగ్తెన్ చేయడం, యింప్రూవ్ చేయడం చేయాలని చెప్పారు. తప్పకుండా , మా పరిశీలనలో వుంది. పుష్కరాలు వచ్చే లోపల రాజమండ్రి పట్టణానికి అవసరమైన ఫ్లడ్ బ్యాంక్స్ యింప్రూవ్ చేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. సున్నంరాజయ్య గారు మాట్లాడుతూ భద్రాచలం టౌన్‌లో ఇంతకుముందున్న సుభాష్‌నగర్ ప్రాంతంలో కట్టిన ఫ్లడ్ బ్యాంక్ ప్రమాదకరంగా వుందని చెప్పారు. అది వాస్తవం . వెంటనే ఎస్టిమేట్ చేయించి ఆ వర్క్ టేకప్ చేస్తామని తెలియజేస్తున్నాను. మేము కొన్ని రీచెస్ ఐడెంటిఫై చేశాము. ఆ రీచెస్‌కు

సంబంధించి గౌరవసభ్యుల అభిప్రాయాలను కూడా దృష్టిలో వుంచుకొని ఎగ్జామినేషన్ చేసిన తరువాత దాదాపు రు. 8.50 కోట్లు అవసరమని అంచనా వేశాము. ఈ రీచెస్ అన్నింటిని ఒకటొకటిగా చేపడతామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు: అధ్యక్షా, అక్కడ చెరువులు తవ్వుకుంటున్నారు. ఫ్లడ్ బ్యాంక్స్ పోతున్నాయి. ఫ్లడ్ బ్యాంక్స్ దెబ్బతింటున్నాయి. పటిష్టంగా చట్టాన్ని అమలుజరపడం లేదు. ఇరిగేషన్ మినిష్టర్ గారు వాటిని కాపాడవలసిన అవసరం వుంది. గవర్నమెంట్ బాధ్యత తీసుకునే కార్యక్రమం చేపడుతోందా? బ్యారేజ్ మెయిన్‌టెనెన్స్‌కు ఫండ్స్ లేక దెబ్బతింటోంది. ఫ్లడ్ బ్యాంక్స్ కొరకు కోట్లాది రూపాయలు డ్రా చేస్తున్నారు. రు. 50 లక్షల డిస్‌ప్యూట్ వుంది. కాంట్రాక్టర్ పని చేశాము అంటాడు. కాంట్రాక్టర్‌కు బిల్స్ పే చేయడం లేదు. వాస్తవం తెలియడం లేదు. నిన్ననో, మొన్ననో మీదగ్గరకు యిస్యూ వచ్చినట్లుంది. పటిష్టవంతమైన అరేంజ్‌మెంట్స్ ఏమి చేస్తారు?

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, ఫిష్ ట్యాంక్స్ నిర్మాణం చేస్తున్నారు. దానివల్ల కాలువ కట్టలకు నష్టం జరుగుతోందని జక్కంపూడి రామమోహనరావు గారు తెలియజేశారు. వరదకట్టలకు నష్టం జరిగే విధంగా ఎవరు కార్యక్రమం తీసుకున్నా, వరదకట్టలను ప్రొటెక్ట్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

Mr.DEPUTY SPEAKER: Now, let us take up the matters posted under Rule 304.

## 304 వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు
## రాష్ట్రంలో చక్కెర కర్మాగారాలను, నూలు మిల్లులను విక్రయించుట గురించి

శ్రీ పి . గోవర్ధనరెడ్డి (మనుగోడు): అధ్యక్షా, కనీసం గత 20 రోజులుగా ఈయొక్క 304 అంశం పోస్ట్‌పోన్ అవుతూ వస్తూ వుంది. I am thankful to the Chair. At least it has come for discussion today. అధ్యక్షా, మీకు బాగా తెలుసు. గవర్నమెంట్ నోట్ లోనే యిచ్చారు. There are about 60 Cooperative Societies with an equity base of over Rs.1,000 crores. ఈ కోఆపరేటివ్స్ ఎక్యుములేటెడ్ లాసెస్ రు. 258 కోట్లు. అ టువంటప్పుడు అమ్మవలసిన అవసరం ఏముందో నాకు అర్థం కావడంలేదు. ముఖ్యంగా మహరాష్ట్రలో, గుజరాత్‌లో, దేశంలోని అనేక రాష్ట్రాలలో కోఆపరేటివ్ సొసైటీస్ చాలా పకడ్బందీగా చక్కగా పని చేస్తున్నాయి. మహరాష్ట్రలో కోఆపరేటివ్ షుగర్ మిల్స్ కానీయండి, they have built up empires, they were running colleges, they were running various things for the farmers. అదే విధంగా గుజరాత్‌లో కోఆపరేటివ్ మిల్క్ సొసైటీస్ ఏవిధంగా ఫంక్షన్ చేస్తున్నాయో తమకు తెలుసు. ఈ రాష్ట్రంలో కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం కోఆపరేటివ్ అండ్ గవర్నమెంట్ సెక్టార్‌లో వున్న యిండస్ట్రీస్ అన్నింటిని, నష్టం వస్తే అమ్మాలని ప్రయత్నం చేయడం జరుగుతోంది. అన్నింటికంటే ముఖ్యంగా ల్యాండ్స్, మెషినరీ, బిల్డింగ్స్, కోట్లాది రూపాయల విలువగల వాటిని

ప్రైవేట్ పర్సన్స్‌కు తక్కువ ధరకు అప్పజెప్పాలని, గవర్నమెంట్ ఆఫీసర్స్ చేస్తున్న ఈయొక్క అవినీతిలో , గవర్నమెంట్ కూడా పాలుపంచుకుంటున్న విషయం నేను వేరుగా చెప్పవలసిన అవసరం లేదు. అధ్యక్షా, తమకు తెలుసు. కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ కానీయండి, నిజాం షుగర్ ఫ్యాక్టరీ వంటి గవర్నమెంట్ సెక్టార్ ఫ్యాక్టరీస్ కానీయండి, కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ కానీయండి, వీటన్నింటిలో పెట్టుబడి ఎవరిది అధ్యక్షా? రైతులదే కదా. చేనేత కార్మికులు కూడా ఎంతో కష్టపడి కోఆపరేటివ్ సొసైటీలను బిల్డప్ చేసుకుంటే , వాటికి ఎన్నికలు జరపకుండా గవర్నమెంట్ ఆఫీసర్స్‌ను, ఆర్‌డివో లెవెల్ వారిని పిఎసిలుగా ఎపాయింట్ చేస్తూ, కావాలని ఒక పద్ధతి ప్రకారం సొసైటీలకు నష్టం చేశారు. వీటివల్ల నష్టాలు వస్తున్నాయి కాబట్టి వీటన్నింటిని అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించడం దురదృష్టకరం . కాబట్టి ఐఎయస్, ఐపియస్ ఆఫీసర్స్‌ను , ఆర్‌డివో ర్యాంక్ ఆఫీసర్స్‌ను, జాయింట్ కలెక్టర్స్‌ను పిఎసిలుగా పెట్టి, ఎకౌంటబిలిటీ లేకుండా , వారిపై అజమాయిషీ లేకపోవడం వల్ల, కోఆపరేటివ్ సొసైటీస్ నష్టాలపాలు అవుతున్నాయి. వీటిని రివైవ్ చేసి, ప్రాపర్‌గా ఎన్నికలు జరిపే బదులు , రైతులను యిన్‌వాల్వ్ చేసే బదులు, ఈ ప్రభుత్వం అమ్మాలని అనుకోవడం దురదృష్టకరమని నేను తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అధ్యక్షా, తమకు తెలుసు. బర్మా, సిలోన్ కాందిశీకులకు ఉపాధి కల్పించాలనే వుద్దేశంతో కొన్ని కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్‌ను పెట్టడం జరిగింది. The Government invested Rs.146 crores in the share capital of 18 Cooperative sugar mills and Rs.33.4 crores in the share capital of the Nizam Sugars Limited (NSL).అని నోట్‌లో యిచ్చారు. దానిలో యిన్వెస్ట్‌మెంట్‌తో పోలుస్తే నష్టాలు తక్కువగా వున్నాయి.

మ.12.20

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వున్నప్పుడు నిజాం షుగర్ ఫ్యాక్టరీకి 1993-94లో రు. 10.50 కోట్లు లాభం రావడం జరిగింది. అటువంటిది ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎందుకు యింతపెద్ద ఎత్తున నష్టాలు వస్తున్నాయనేది గమనించాలి. ఈయొక్క షుగర్ ఫ్యాక్టరీస్‌కు కాంగ్రెస్ గవర్నమెంట్‌లో 6 శాతం వడ్డీకి లోన్ ఫెసిలిటీ కలుగజేసేవారు. అటువంటిది ఈరోజు 12 శాతం, 18 శాతం, 20 శాతం వడ్డీకి అప్పుగా యివ్వడం, ప్రభుత్వోద్యోగులను యండీలుగా, పిఎసిలుగా పెట్టడం, వారు కరప్ట్ కావడం, వారిపై అజమాయిషీ లేకపోవడం, ఈవిధంగా షుగర్ ఫ్యాక్టరీస్ స్పిన్నింగ్ మిల్స్ నష్టాలకు గురి కావడం జరుగుతోంది. నేను ఒక విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీతో డబ్బు ఖర్చు చేయించి హిందూపూర్‌లో షుగర్ ఫ్యాక్టరీ పెట్టారు. రు. 40 కోట్ల వర్త్ వున్న హిందూపూర్ షుగర్ ఫ్యాక్టరీని కేవలం రు. 5 కోట్లకు అమ్మారు. అధ్యక్షా, ఈ విషయం గమనించవలసిందిగా తమను కోరుతున్నాను. అతను మెషినరీని అక్కడి నుండి తీసి కర్నాటకలో పెట్టుకున్నాడు. ఇక్కడ వున్న బిల్డింగ్స్, ల్యాండ్స్‌ను దాదాపు రు. 40 కోట్లకు అతను అమ్ముకుంటున్నాడు. 40 కోట్ల విలువైన షుగర్ మిల్‌ను రు. 5 కోట్లకు అమ్మే గొప్పతనం ఈ ప్రభుత్వానికి వుంది. అదేవిధంగా నిన్న, మొన్న నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన కొన్ని షుగర్ మిల్స్‌ను అమ్మారు. వాటి విలువ వంద కోట్ల రూపాయలకు తక్కువ వుండదు. ఈ నాలుగు ఫ్యాక్టరీస్‌ను రు. 63 కోట్లకు అమ్మారు. ఇందులో చాగల్లు డిస్టిలరీ కూడా వుంది. అధ్యక్షా, తమకు తెలుసు. వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా వుండగా – ఆయన ఒక క్యాస్ట్‌కు పక్షపాతి అని అనుకునే వారు – పర్టిక్యులర్ క్యాస్ట్ వారు వచ్చి అడిగినా, బ్రతిమిలాడినా, చాగల్లు డిస్టిలరీని వారికి యివ్వలేదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీతో ఆడిస్టిలరీని పెట్టించారు. ఆ డిస్టిలరీ నుండి రు. 2 కోట్ల ఆదాయం ప్రతి సంవత్సరం వస్తోంది. అటువంటి డిస్టిలరీకి నష్టం వస్తోందని ఈ ప్రభుత్వం ఏవిధంగా అమ్ముతోందని అడుగుతున్నాను. అంతే కాకుండా సెంట్రల్ గవర్నమెంట్ డిస్టిలరీస్‌కు లైసెన్స్‌లను యివ్వడం మానుకుంది. అటువంటప్పుడు లాభాలు వచ్చే డిస్టిలరీని ఈ ప్రభుత్వం ఎందుకు అమ్మింది? కారణాలు ఏమిటి? కోఆపరేటివ్ షుగర్ మిల్స్ విషయంలో , హనుమాన్ కేన్ గ్రోయర్స్ అసోసియేషన్, కడప నుండి ఒక రిప్రజెంటేషన్ వచ్చింది. ఈ ఫ్యాక్టరీకి 100 ఎకరాల భూమి వుంది. రు. 40 కోట్ల విలువ

చేస్తుంది. అధ్యక్షా, ఆ ఏరియా ఎటువంటిదో తమకు తెలుసు. ఆ షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం రు. 11.40 కోట్లకు అమ్మింది. రైతులకు 1999-2000 సంవత్సరంలో ఇన్సెంటివ్ క్రింద రు. 50 చొప్పున, ట్రాన్స్‌పోర్టేషన్ క్రింద రు. 25 చొప్పున, మొత్తం రు. 85,75,000 రైతులకు యివ్వవలసి వున్నది. అంతే కాకుండా 2000-01 సీజన్‌లో యస్‌యంపి రు. 8.50 చొప్పున యివ్వవలసి వున్నది. 2000- 01 సంవత్సరంలో యిన్సెంటివ్ రు. 50, ట్రాన్స్‌పోర్టేషన్ రు. 25 చొప్పున మొత్తం రు. 75 చొప్పున రు. 1,75,00,000 యివ్వవలసి వుంది. ఆవిధంగా 1982-83 సంవత్సరంలో రు. 7. 50 పర్ టన్ లెక్క చొప్పున నాన్ రిఫండబుల్ డిపాజిట్ , కేన్ గ్రోయర్స్ నుండి కలెక్ట్ చేసింది రు. 1,70,00,000. కేన్ గ్రోయర్స్ షేర్ క్యాపిటల్ రు. 1 కోటి, ఈవిధంగా రు. 5,13,00,000 హనుమాన్ షుగర్ కేన్ గ్రోయర్స్‌కు ఈ ప్రభుత్వం చెల్లించాలి. మొత్తం వన్ టైమ్ సెటిల్‌మెంట్ క్రింద రు. 84 లక్షలు పే చేశారు. లోన్ మొత్తం అయిపోయింది అధ్యక్షా. అక్కడ పనిచేసే ఉద్యోగులకు విఆర్‌యస్ యివ్వడానికి రు. 1,20,00,000 పోతుంది. ఈ విధంగా మొత్తం రు. 11 కోట్ల 40 లక్షలకు , మొత్తం రు. 3 కోట్ల కంటే తక్కువ ఖర్చు అవుతుంది. మిగతా డబ్బు రు. 5కోట్ల 13 లక్షలు బకాయిలు, యివన్నీ కలిపి రైతులకు చెల్లించవలసిన అవసరం వుంది. కానీ ప్రభుత్వం డబ్బును తన దగ్గర పెట్టుకొని రైతులకు బకాయిలు యివ్వడంలేదు. ముఖ్యంగా రైతులకు ఎరువులను అప్పుగా యిచ్చారు. ఆ అప్పులకు సంబంధించి ప్రభుత్వం 18 శాతం వడ్డీ చొప్పున వారి నుండి ముక్కు పిండి వసూలు చేసింది. రైతులకు యిచ్చే బకాయిలను ఈ ప్రభుత్వం ఏమాత్రం యివ్వడం లేదు. అదే విధంగా భీమడోలు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ వుంది. ఆ ఫ్యాక్టరీని కూడా అమ్ముతున్నారు. 2000- 01 ఫైనాన్షియల్ యియర్‌లో ఆ ఫ్యాక్టరీకి రు. 50 లక్షలు లాభం వచ్చింది. 2001-02 ఫైనాన్షియల్ యియర్‌లో ఎగ్జిస్టింగ్ ప్రాఫిట్ రు. 1.50 లక్షలు. ఈవిధంగా this factory is paying the Government recommended price. The Chagallu and Andhra Sugars have colluded and they wanted to eliminate the sugar factory from the field. So, they need not pay the Government recommended price. రైతులకు నష్టం చేయడానికి అవకాశం వుంటుంది కాబట్టి , ప్రభుత్వం ఫోర్స్ చేసి ఈయొక్క ఫ్యాక్టరీని అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, నేను ఒకటే అడుగుతున్నాను. లాభాలలో నడుస్తున్న కోఆపరేటివ్ షుగర్ మిల్స్‌ను ఎందుకు అమ్ముతున్నారు? ప్రతి సంవత్సరం కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్‌కు కానీయండి, కోఆపరేటివ్ షుగర్ మిల్స్‌కు కానీయండి ఎందుకు ఎన్నికలు జరపడంలేదు? ఎందుకు పిఐసిల మీద ఆధారపడి వుంటున్నారు? ఈ విషయాలన్నీ దయచేసి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి తప్పుడు విధానాలకు స్వస్తి పలికే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మ.12.30

అధ్యక్షా, ఒకసారి నిజాం షుగర్ ఫ్యాక్టరీ గత చరిత్ర కూడ మనం చెప్పుకోవాలి. ఆనాడు నిజాం ప్రభువు రాజు అయినప్పటికీ, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మించారు. కట్టిన తరువాత, ప్రాజెక్టు వస్తున్నది, దాని వల్ల మనం లబ్ది పొందుదామనే ఉద్దేశ్యంతో ఆంధ్ర ప్రాంతం నుండి చాల మంది సెట్లర్స్ అక్కడకు వచ్చి నివాసం ఏర్పరచుకున్నారు. అది మీకు బాగా తెలుసు. బాగా ధనం ఇచ్చే పంటల్ని పండించడం నేర్పాలనే ఉద్దేశ్యంతో 1934 సం .లో బోధన్‌లో 16000 ఎకరాల స్థలంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ నిర్మించడం జరిగింది. అప్పట్లో దాని క్రషింగ్ కెపాసిటీ 1000 టన్నులు . అంతేకాకుండా డెమాన్‌స్ట్రేషన్ ఫీల్డ్స్ పెట్టి షుగర్ కేన్‌ను ఏ విధంగా పండించాలో రైతులకు నేర్పడం జరిగింది. ఆ తరువాత 1952 లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ కెపాసిటీని 2500 టన్నులకు, 1979 లో 3500 టన్నులకు పెంచడం జరిగింది. ఆ విధంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ దిన దినం అభివృద్ధి చెందుతున్న దశలో ఈ ప్రభుత్వాలు వాటిని నష్టపరచడానికి ప్రయత్నం చేశాయి. అంతేకాకుండా ఫ్యాక్టరీకి వచ్చే సరుకును, ఉత్పత్తి అయిన సరుకును ట్రాన్స్‌పోర్టు చేసేందుకు అక్కడ లారీలు, ట్రాక్టర్లు, లైట్ రైల్ ట్రాన్స్‌పోర్టు వంటి సదుపాయాలు కూడ కల్పించడం జరిగింది. ఈ విధంగా కష్టపడి ఈ ఫ్యాక్టరీని డెవలప్ చేసుకొంటూ వస్తే, ఇప్పుడు ఈ పాలకులు ఆ ఫ్యాక్టరీలను ఎట్లా అమ్మాలా అని చూస్తున్నారు. మీరు ఆలోచిస్తున్నది ఏమిటంటే, ఇది చాల పాత షుగర్ ఫ్యాక్టరి అని, డిస్టిలరీలు పనికి రావు, కాబట్టి అమ్మి వేయాలనే ఒక సిద్ధాంతం పెట్టుకున్నారు. ఫ్యాక్టరీ పెట్టి 65 ఏళ్లు అయిందన్నారు. మరి ఆంధ్ర షుగర్స్ కూడ పెట్టి 65 ఏళ్లు అయింది. ఈ రోజున అది లాభాల్లో నడవడం లేదా అని

అడుగుతున్నాను. తరువాత నిజాం షుగర్ ఫ్యాక్టరీకి ఎం .డి.లు వేసినపుడుల్లా ఆ ఎం.డి.లను పిలిచి ప్రభుత్వమే చెపుతున్నది, మేము ఈ ఫ్యాక్టరీని అమ్మి వేయబోతున్నామని. అంటే అర్థం ఏమిటి అధ్యక్షా? నీకు దొరికినంత నువ్వు జేబులో వేసుకొని పో అనే పద్ధతిలో ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. సంవత్సరానికి ఒక కోటి రూపాయాల చొప్పున ఏడెనిమిది సంవత్సరాల వరకు మేయిన్‌టెనెన్స్ క్రింద ఖర్చు పెడితే తప్పకుండా ఈ షుగర్ ఫ్యాక్టరీ నడుస్తుంది.

1972లో జహీరాబాద్‌లోనూ, 1975లో మిర్యాలగూడలోనూ, 1979లో అనంతపురంలోనూ,1981లో మెట్‌పల్లిలోనూ, 1987లో మెదక్‌లోనూ నిజాం షుగర్ ఫ్యాక్టరీల బ్రాంచీలను ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా, బోధన్, చాగల్లు, మెదక్‌లో మూడు డిస్టిలరీస్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ డిస్టిలరీస్ అన్నీ కూడ మంచి ప్రాఫిట్‌లో నడుస్తూనే ఉన్నాయి. వాటికి ఏ విధమైన ఢోకా లేదు. తరువాత 1975 లో ఈ ఫ్యాక్టరీని పెట్టినపుడు, The Company had availed some loans from financial institutions which were subsequently cleared in the stipulated time.
అదే విధంగా .......

(బెల్ )

అధ్యక్షా , ముగించేస్తాను. నా గొంతు కూడ పర్మిట్ చేయడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :-అందరి సలహాలు, సూచనలు తీసుకోవాలి కదా త్వరగా పూర్తి చేయండి.

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి :- అదే విధంగా ఆనాడు రైతులందరూ అన్నమో రామచంద్ర అంటూ ఏడుస్తూ ఉంటే, అప్పటి ముఖ్యమంత్రి వెంగళరావుగారు నిజాం షుగర్ ఫ్యాక్టరీ నిధులను ఉపయోగించి, బొబ్బిలి, సీతానగరంల్లో ఫ్యాక్టరీలు పెట్టమని చెప్పడం జరిగింది. ఈవిధంగా NSF is life and death question of farmers and weavers. I know very well. Because I am initiating I may be given more time and I will give more subject and thoughts to the other Members when they speak. The NSF has been forced to establish new plant with 2,500 M.T capacity at a cost of Rs.50 crores. ఆ విధంగా ఎన్.ఎస్.ఎఫ్. ఎంతో లాభం పొందుతూ ఉండేది. ఆల్విన్ వంటి ఫ్యాక్టరికి అప్పు కావాలంటే ఎన్.ఎస్.ఎఫ్. అప్పు ఇచ్చింది కొంత కాలం . అది అంత సౌండ్ లైన్‌లో పని చేస్తూ ఉంది. ఆ రోజున ఇది ఎందుకు పెట్టారంటే to improve the living standards of the rural people, particularly, the farmers to provide employment to develop the backward areas. ఆ దృష్టితో ఎన్.ఎస్.ఎఫ్.ను పెట్టడం జరిగింది. ఎంతో మంది పేద రైతులు ఎన్.ఎస్.ఎఫ్. వల్ల లాభం పొంది, బాగా డబ్బు సంపాదించారు. అదే విధంగా ఆంధ్ర ప్రాంతం నుండి ఎంతో మంది రైతులు వచ్చి ఇక్కడ సెటిల్ కావడం వల్ల దే ఆర్ వెరీ హ్యాపీ. 1993-94 లో మీరు చెప్పినట్లుగా 10 కోట్ల 50 లక్షల రూ.ల అప్పు లేదు. అప్పట్లో గవర్నమెంట్, ఇంటరెస్టు రేటును 6 శాతం వసూలు చేసింది. 1994-95 లో 8 శాతం, 1995-96 లో 15 శాతం, 1996-97 లో 20 శాతం చొప్పున వసూలు చేసింది. ఆ విధంగా ఎన్.ఎస్.ఎఫ్. మీద బరువు వేస్తూ పోతున్నది. దాని వల్లే ఎన్.ఎస్.ఎఫ్. నష్టాల్లో కూరుకొని పోయింది. కాబట్టి నేను ఒకటే కోరుతున్నాను-- ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్.ఎస్.ఎఫ్.ను రివైవ్ చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. రివైవ్ ఏ విధంగా చేయాలో కూడ ఒక ప్రపోజల్‌ను గవర్నమెంట్‌కు ఇస్తున్నాను. దాని గురించి ఆలోచించమని ఫైనాన్స్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను. Conversion of the State Government loans including the interest, the equity, P.T and VRS loans which is Rs.45 crores. Conversion of inter-corporate loans including interest into equity and waiver. ఆ విధంగా ఈక్విటీ అయినా తీసుకోవాలి, వేవర్ అయినా చేయాలి. అది 115 కోట్ల రూ.లు. తరువాత ఆదిలాబాద్‌లో కూడ ప్రాపర్టీ ఉంది. అది కూడ 20 కోట్ల రూ.లు చేస్తుంది. అదే విధంగా వి.ఆర్.ఎస్. పేమెంట్స్ In case the Government is not prepared to provide grant to the Company's first phase of VRS payments alternatively, it can be met by selling the left-over agricultural lands at Shakkar Nagar. ఇంతవరకు 7 వేల ఎకరాలు అమ్మారు. వాస్తవానికి ఎకరం 45 వేల రూ.లు ఉంటే, వీళ్లు అమ్మింది 20 వేల

రూ.లకు . ఆ విధంగా వీలైనంతవరకు ఎన్.ఎస్.ఎఫ్.కి నష్టం చేయడం మొదలుపెట్టారు. ఆ రోజున ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు The Chief Minister has instructed the officials to prepare ... He said that:' Here, it is necessary to recollect the famous words of our beloved leader, the late NTR that the Government is not a general store to consider the profit or loss made in running its operations as the Government has got some social obligations to meet.' మీరు దానిని గమనించండి. అంతేకాకుండా, మన ఈ ముఖ్యమంత్రిగారు కూడ ఏమన్నారంటే, These views are further strengthened from the Press Note dated 15th November, 2001 when the Chief Minister has instructed the officials to prepare action plan for reviving six sugar factories in co-operative and public sectors with a motive to produce Ethanol to blend with petroleum products in view of the Centre's decision to permit it.
మ.12.40

ముఖ్యమంత్రి గారు కూడా ఒక మాటన్నారు. Once the Company is revived it can run not only economically but also generate sufficient funds which can be utilised for modernisation of plants within four to five years including the establishment of new sugar factory at Shakkarnagar. అధ్యక్షా, ఈ ప్రభుత్వం 4 షుగర్ ఫ్యాక్టరీలను అమ్మింది. లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ రూ.21 కోట్లు, ఎన్ఎస్ఎల్ డిస్టిలరీ చాగల్లు రూ.9 కోట్లు, మెదక్ డిస్టిలరీ రూ.10 కోట్లు, ఇవన్నీ కలిపితే దాదాపు రూ.63 కోట్లు వస్తుంది. ఒకవేళ నిజంగా ప్రాపర్‌గా అమ్మితే, రూ.120 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకూ వచ్చేది. ఈ డబ్బును గవర్నమెంటు ట్రెజరీలో జమ చేసింది. మిగతా ఫ్యాక్టరీస్‌ను మోడర్నయిజు చేయడం గాని, రివైవ్ చేయడం గాని చేయకుండా ఇలా చేసింది. అదే కాకుండా ఇంకా 4 షుగర్ ఫ్యాక్టరీస్ ఉన్నాయి. ఎన్ఎస్ఎల్ షక్కర్‌నగర్ షుగర్‌మిల్, మమ్మోజిపల్లి షక్కర్ మిల్, మెట్‌పల్లి షుగర్ మిల్ షక్కర్ నగర్ డిస్టిలరీ ఈ 4 యూనిట్సు రూ.120 కోట్ల కంటే తక్కువ ధర చేయదు. కాని వాళ్ల లెక్క ప్రకారం రూ.60 కోట్లు చేస్తుందని అంటున్నారు. ఈ షుగరు మిల్సును ఇది వరకు అమ్మిన డబ్బుతో రివైవ్ చేయకుండా, కాంపిటీటివ్ బిడ్సు పేరుతో ఈ 4 షుగర్ ఫ్యాక్టరీలను కంబైన్ చేసి, టెండర్సు పెట్టారు. వింటే ఆశ్చర్యపోతారు. ఆ టెండరు వల్ల ప్రభుత్వానికి కేవలం రూ.25 కోట్లు మాత్రమే వస్తాయి. ఇంతకన్న దారుణం ఉందా? రూ.120 కోట్లు ఎన్ఎస్ఎఫ్ షుగరు మిల్సు నాలుగింటికీ ఒకడే వ్యక్తి కోల్డ్ స్టోన్ కంపెనీ నుంచి కొనడానికి టెండరు వేశాడు. దీనిని అర్థం చేసుకోండి. ప్రభుత్వం ఏ విధంగా ప్రజల ప్రాపర్టీని, రైతుల ప్రాపర్టీని అమ్ముతున్నదో.

నేను ఒకటే చెబుతున్నాను. ఈ షుగర్ ఫ్యాక్టరీస్ టోటల్ కాస్టు బుక్ వాల్యూ ప్రకారం రూ. 78 కోట్లు. సేల్ ఆఫ్ హెడ్డాఫీస్ అజాంజాహీ, అజామాబాద్ ల్యాండ్ రూ.20 కోట్లు. మిగిలిన అసెట్సు అగ్రికల్చర్ మొత్తం రూ.10 కోట్లు. మిర్యాలగూడా,నాగార్జునసాగరులో మిస్లేనియస్ ఎసెట్స్ కలిపి రూ.2 కోట్లు. ఈ విధంగా రూ.111 కోట్లు వర్తు ఉన్న ఫ్యాక్టరీలను కేవలం రూ.25 కోట్లకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ల్యాండు, బిల్డింగ్సు కాదనుకోండి. Discharge of term liability to financial institutions రూ.22 కోట్లు కట్టారు. గవర్నమెంట్ అఫ్ ఇండియా లోన్స్ రూ.32 కోట్లు. గవర్నమెంటాఫ్ ఇండియా నుంచి షుగర్ డెవలప్‌మెంటు కొరకు లోన్ రూ.6 కోట్లు. ఈ విధంగా రూ.60 కోట్లు లయబిలిటీస్ ఉన్నాయి. అదే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఎస్ లోన్ ఇంట్రెస్టుతో కలిపి రూ.45 కోట్లు. ఇంటర్ కార్పొరేట్ లోన్స్ రూ.115 కోట్లు. ఈ రూ.160 కోట్లు. మొత్తం రూ.223 కోట్లు ఉంటే టోటల్ డెఫిసిట్ పి అండ్ ఎ కలిపి రూ.111 కోట్లు.

నేనొకటే అడుగుతున్నాను. ఎస్టిమేటెడ్ లయబిలిటీస్ విఆర్ఎస్ కలిపి రూ.80 కోట్లు. టోటల్ అవుట్‌గో ఫండ్సు రూ.191కోట్లు. లాస్ ఆఫ్ ఈక్విటీ టు ద గవర్నమెంట్ రూ.35 కోట్లు. ఇవన్నీ అమ్మితే గవర్నమెంటు రూ.280 కోట్లు బకాయిలు ఇచ్చేదుంటుంది. ఒకవేళ ఆ విధంగా కాకుండా ఉంటే, గవర్నమెంటు షుగర్ ఫ్యాక్టరీలను నడిపితే, నిజానికి నడపాల్సిన అవసరం లేదు, రెవైవ్ చేయాలి. Conversion of purchase tax and VRS loans into equity. Conversion of inter-corporate

loan into equity _ రూ.160 కోట్లు. అయితే నిజాం షుగర్ ఫ్యాక్టరీ మళ్లీ నడుస్తుంది. ఎన్ఎస్ఎఫ్ మాడర్నయిజ్ చేయడానికి అవకాశం ఉంటుంది.

In view of the above, if the Government desires it may take over the Head office building, in which case the financial incidence will be less by around Rs. 30 crores.ఈ విధంగా ఎన్ఎస్ఎఫ్ అమ్మేక The Government has to pay to so many people. ఇవన్నీ గవర్నమెంటు పే చేయాలంటే రూ.280 కోట్లు అవుతుంది. ఇవి దృష్టిలో ఉంచుకుని గవర్నమెంటు చిత్తశుద్ధితో ఆలోచన చేసి, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, వీటిని 'త్రో ఎవే ప్రైస్' గా పుట్నాల పప్పుకు అమ్మకుండా, రైతులను, ఉద్యోగులను ఇన్‌వాల్వు చేసి నడిపితే, ఎన్ఎస్ఎఫ్ లాభాలతో నడుస్తుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే చాగల్లు డిస్టిలరీ అమ్మినపుడు 15 లక్షల లీటర్సు ఆల్కహాలు ఉంది. లీటరు ధర రూ.14.50 ఉంటే దానిని రూ.11.50 లెక్కన ఫ్యాక్టరీ ఎవరు కొన్నారో వారికి అమ్మేశారు. రూ.15 లక్షల మెషినరీ, పార్ట్సు డబ్బు తీసుకోకుండానే ఎట్లా ఇచ్చారు?

గవర్నమెంటుకు కంప్లయింటు వచ్చేక ముగ్గురుతో టీము వేశాక ఎంక్వయిరీ వేస్తే, '' ఫౌండ్ ఫాల్ట్ ''అని తప్పు ఉందని చెప్పి, డిస్టిలరీల ఆల్కహాలుకు డబ్బు కలెక్టు చేయాలన్నారు. ఎం.డి. దాస్ గారు, ఛైర్మన్ గారు దీనిలో ఇన్‌వాల్వు అయ్యి అమ్మడం జరిగింది.

Therefore, I request the Government గవర్నమెంటును రిక్వెస్టు చేసేదేమిటంటే, ఈ కోఆపరేటివ్ షుగర్ మిల్సును, కోఆపరేటివ్ స్పిన్నింగు మిల్సును, ఎన్ఎస్ఎఫ్‌ను అమ్మకుండా దీనిని ప్రాపర్‌గా నడపడానికి, మిగిలినవి అమ్మకుండా ప్రభుత్వం రైతులకు హేండోవర్ చేసి, ఉద్యోగులను ఇన్‌వాల్వు చేసి, తర్వాత ఐఎఎస్, ఐపిఎస్ ఆఫీసర్సును వేయకుండా, ఎలక్షను పెట్టి నడిపితే ప్రాఫిట్స్ వస్తాయి. రైతులకు చెల్లించాల్సిన బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని మీ ద్వారా ఫైనాన్సు మినిస్టరు గారిని, ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. జైహింద్, జై తెలంగాణా.
మ . 12 . 50

డా ఎం వి మైసూరా రెడ్డి : పాయింటాఫ్ ఆర్డర్ సార్ . జై తెలంగాణా అనవచ్చా సార్ ? వాళ్లు, ముఖ్యంత్రిగారు జై జన్మభూమి అంటారు . ఈ పదాలు ఉపయోగించవచ్చా ? చెప్పండి . జైహింద్ సరే . వాళ్లు జన్మభూమి అంటారు, ఒకాయన జై తెలంగాణా అంటారు . నేను జై రాయలసీమ అంటాను ఎలా చేస్తారా ? రూలింగ్ ఇవ్వండి .

శ్రీ కాగిత వెంకట రావు(మల్లేశ్వరం) : అధ్యక్షా, జై జన్మభూమి ఇక్కడ ప్రభుత్వం ద్వారా చేసుకునే కార్యక్రమాల్లో, గ్రామాలలో ప్రజా ప్రతినిధులు గాని, ప్రజలు గానీ చేసుకునే కార్యక్రమానికి ఆ పేరు పెట్టబడింది . కానీ జై తెలంగాణా అని సభ్యులు పెట్టుకున్నారు . అది వారు సవరించుకోవాలి గానీ జై జన్మభూమికి, జై తెలంగాణాకు సంబంధం లేదు .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానం ఒకసారి పరిశీలించితే, ఇది ప్రభుత్వద్వందనీతిని తెలియజేస్తుంది . మంత్రిగారు చెప్పకుండానే మొత్తం విషయాలు చెబుతున్నారు . ఇంతకుముందు ఎవరయినా ప్రైవేటీకరణ అని అంటే, మేము అట్లా ఏమీ కాదు అని అన్నారు . ఆంధ్రప్రదేశ్ ప్రజల ఉన్నతి, పెరుగుదల రేటు, జీవన ప్రమాణాలు మెరుగుపరచే ఉద్దేశ్యంతో, ఆర్థిక సంస్కరణల సరళీకరణ కోసం, ఆంధ్రప్రదేశ ప్రభుత్వం కట్టుబడి

ఉంది ఈ ప్రక్రియలో భాగంగా ఆర్థిక కార్యకలాపాలు, రాష్ట్రాలతో, ప్రభుత్వరంగాల్లో ప్రాతినిధ్యం గురించి గుడ్ గవర్నెన్స్ గురించి విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి సామాజిక సేవలు సాధించడంలో దృష్టిని సారించాలనే ఉద్దేశ్యంతో ఇక్కడ సంస్కరణల పేరుతో సహకార రంగాన్ని మొత్తం ముంచివేస్తున్నారు . పెద్దలకు అప్పజెపుతున్నారు . విద్య, ఆరోగ్యం అని చెప్పారు . డబ్బు లేకపోతే, అక్కడ హాస్పిటల్‌కు పోతే కొండంత లైన్ ఉంటుంది . డబ్బులు తీసుకుంటున్నారు . అక్కడ డబ్బులు తీసుకుంటున్నారు, ఇక్కడ అమ్ముతున్నారు . పరస్పర విరుద్ధంగా ఉంది . మంత్రిగారిని సూటిగా అడగదలచుకున్నాను . సంస్కరణల వలన ఏదైనా చెడు సంస్కరించబడి మంచి రావాలి కాని ఇక్కడ ఉన్న నాలుకకు మందు వేస్తే కొండనాలుక వూడిపోతున్నది . నిరుద్యోగం పెరుగుతుంది, కొనుగోలు శక్తి తగ్గుతుంది . ఆందో ళన పెరుగుతుంది . మొత్తం ప్రపంచం ఒకసారి చూడమంటున్నాను . సంస్కరణలు ప్రవేశపెట్టిన ప్రతిచోట ఆందోళన పెరుగుతుంది . అనేక రకాల ఇబ్బందులకు ప్రజలు గురౌతున్నారు . ఇది మాత్రం ప్రభుత్వానికి పట్టదా ? నిజాం షుగర్స్‌కు సంబంధించి కొన్ని స్పిన్నింగ్ మిల్స్‌కు సంబంధించి 1, 2 విషయాలు తమద్వారా మనవిచేయదలచుకున్నాను . ప్రభుత్వం పారదర్శకత అంటుంది , జవాబుదారీ తనం ఉందని అంటుంది . జవాబుదారీ అంటే ప్రతిపక్షం అడిగినదానికి అంటారా ? పత్రికలలో వచ్చేదానికి జవాబు అంటారా ? మరి ఇక్క డ పత్రికలలో కో కొల్లలుగా నిజాం షుగర్ అమ్మకం డిస్కౌంట్ గోల్‌మాల్ అని నేను అనడంలేదు, పత్రికలు అంటున్నాయి . రు 60 కోట్ల విలువ గల నిజాం షుగర్స్‌ను రు 20 కోట్లకే , ఇంకా సంక్షోభంలో ఉన్న 4 చక్కెర ఫ్యాక్టరీలను అమ్మివేస్తున్నారు అని పత్రికలలో వచ్చింది . దీంట్లో మంత్రిగారు వివరంగా ఒప్పుకున్నారు . మూడున్నర మాత్రమే ఎందుకు ? రు 40 కోట్ల ఆస్థులు అన్నారు . ఇంకొల్లు నూలుమిల్లు అన్యుల పరం . రు 50 కోట్ల ఆస్థులు వున్న ఏడున్న కోట్లకే కారుచౌకగా ఎడ్లపాడు నూలుమిల్లు అమ్మకం . నిజాం షుగర్స్ ప్రైవేటుకు రంగం సిద్ధం . వారే ఒప్పుకున్నారు మాకెందుకు అని . భారమైన పరిశ్రమలకు దూరం . ఒకటి మంత్రిగారు క్లారిఫై చేయాలి . స్వతంత్రం రాకముందు మొత్తం ప్రైవేటు రంగం ఉంది . పరాయివాడి పరిపాలన సాగింది . స్వతంత్రం వచ్చిన తరువాత పబ్లిక్‌సెక్టారు ఇంప్రూవ్ చేయడానికి ప్రభుత్వరరగంలో పరిశ్రమలు పెట్టి ప్రైవేటువారికి ఇచ్చారు . ఇకమిగిలింది ప్రైవేటురంగం దీనికి సంబంధించి మీకు బాగా తెలుసు . దీనికి సింబర్‌గా షేక్‌హ్యాండ్ ఇచ్చి ఉంటుంది . ఒకరికొకరు సహకరించుకోవాలని దీనిభావం . వి ఆర్ ఎస్ పేరుతో షేక్‌హ్యాండ్ ఇచ్చి పంపినట్లు వీటిని అమ్మి మొత్తం ప్రవేటువారికి అప్పగించే ఆలోచన ఉంటే ఎట్లా ? వారు చెప్పిన సమాధానంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీకి విపరీతమైన నష్టాలు వస్తాన్నాయని రు 76 కోట్ల పై చిలుకు ఉంటుంది కాబట్టి అమ్మక తప్పదు అంటున్నారు . ఇది స్వతంత్రం రాకముందు నుండి ఉంది . ఇప్పుడే గోవర్థన రెడ్డిగారు కూడా చెప్పారు . అమ్మడంలో గొప్పతనం ఉంటుందా ? గుడ్ గవర్నెన్స్ ఉంటుందా ? అమ్మి వేయడమే . అప్పులు ఎక్కువ అయినాయి కాబట్టి గుడ్ రూల్ . ఇది మంచిదా ? ఆంధ్రదేశానికి అప్పులు ఎక్కువ అయినాయి . మీరు తీసుకోకముందు 13 వేల కోట్లు ఉంది, ఇప్పుడు మీ లెక్కల ప్రకారం 40 వేల కోట్లకు వచ్చింది . ఆంధ్రదేశాన్ని అమ్మివేస్తారా ? అది చెప్పండి ఈ రూల్ అంతా వర్తించాలి కదా ? మనకున్న సహకార రంగాన్ని రక్షించుకోవాలంటే, ఎలుకలు ఉన్నాయనే పేరుతో ఇల్లు తగలేసుకోవడం కాదు, నిర్మూలించుకుని ఇల్లు చక్కబెట్టుకుంటే సరైన సంసారం ఉంటుంది అని గ్రామాలలో ఉండే మోటు మాట . సహకార రంగాన్ని నిలబెడితే అల్లాడుతున్న జనం తమ కార్యకలాపాలు కొద్దో గొప్పో చేసుకోడానికి వీలుంటుంది . మీ చర్యల వలన మీ ఆప్కో తీసుకున్న బట్టకు రు 6 కోట్ల వడ్డీపెరిగి డబ్బు ఇవ్వని కారణంగా సహకార సంస్థ మూసి వేసుకుంటున్నారు . మీరు ఒప్పుకున్నారు . 14 వందల పైచిలుకు దిగుమతి చేసుకుంటే, సుమారు 4 వందల వస్త్రాలకు సంబంధించి మన విధానాల వలన వాళ్లు మూలుగుతున్నారు . ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సరైన కమిటీ వేయండి . నష్టాలకు కారణం వాటి యాజమాన్యం కాదు . మనం పెట్టిన పర్సన్ ఇన్‌చార్జి పెద్దలు, వారి తిండి వలన నాశనం అయింది . వారి నిర్వాకం వలన నాశనం అ వుతోంది . ఒక్కటి ఆలోచించండి . ఎంతసేపు తగ్గించుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది . భారం తగ్గించుకుంటూ సంధానకర్తగా వ్యవహరిస్తారుట . సంధానకర్తగా వ్యవహరించడానికి, మాదగ్గర పెద్దమనిషి చేతాడు పెనుకోవడం చేతకాక బావి పూడ్చగొట్టారు . ఇంత పనికిమాలిన పని ఉంటుందా ? మరి ఆర్థికమంత్రిగారు బాగా న్యాయశాస్త్రం తెలిసినవారు .

న్యాయవాద వృత్తి నుండి వచ్చారు . శ్రేయో రాజ్యస్థాపన మనకు ఉంది . ఆర్టికల్ 37 గురించి బాగా తెలిసిన వారు . ప్రజా వ్యతిరేకత వచ్చినపుడు, దీనిని ప్రజల ముందు అభిప్రాయానికి పెట్టండి . ప్రజలు ఒప్పుకుంటే చేయండి . కానీ మీరు చేస్తున్న సంస్కరణలు ఆంధ్రప్రదేశ్ రీ స్ట్రక్చరల్ ప్రోగ్రాంకు సంబంధించి వరల్డ్ బ్యాంకు సంబంధించి కండిషన్స్ మీరు రాసుకుంది నిజం కాదా ? వారు మిమ్మలను డైరెక్ట్ చేసింది నిజం కాదా ? అది దాచి పెట్టము మొత్తం బయట పెడతాము అంటున్నారు . ఎందుకంటే వెబ్‌సైట్ల నుండి బయటపడుతున్నది కాబట్టి . దీనిపై ఒకసారి ఆలోచించండి . ఏ దేశం అయితే సంస్కరణలు అమలుచేశారో, ఆ దేశం ఈరోజు అల్లకల్లోలం, అలజడి, ఆందోళన, నిరుద్యోగం అన్నిరకాలుగా ఇబ్బంది పడుతున్నది . ఆ విధంగా కాకుండా ప్రజలకు అవసరమైన సంస్కరణలు తేవాలని మీద్వారా మనవిచేస్తూ, ఈ రకమైన ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని మనవిచేస్తున్నాను .

శ్రీ జి అప్పల సూర్యనారాయణ : అధ్యక్షా, 304 మీద మాట్లాడేప్పుడు కొన్ని హిస్టారికల్ ఫీచర్స్‌ను సభకు తెలియజేయాల్సిన అవసరం ఉంది .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : హి స్టారికల్ కాకుండా సమయం గమనించి మాట్లాడండి .

శ్రీ జి అప్పల సూర్యనారాయణ : హిస్టారికల్‌గా మాట్లాడవలసిన అవసరం ఎంతైనా ఉందని నేను మనవిచేస్తున్నాను .

మ.1.00

ఇండిపెండెన్స్ వచ్చిన తరువాత మన ఎకానమీని డవలవప్ చేసుకోవాలని మనం మొట్టమొదటగా ఆలోచించిన విషయం. ఆనాడు మనకు సోషల్ డిస్‌పారిటీస్ తగ్గాలనుకునేటపుడు గవర్నమెంటే ఎకనామిక్ యాక్టివిటీలో పార్టిసిపేట్ చేయాలి, ఎకనామిక్ యాక్టివిటీస్ వల్ల వచ్చిన డబ్బులు సమాజపరంగా ఖర్చు చేయాలనే ఒక నోవెల్ ఐడియాతో కోపరేటివ్ మూవ్‌మెంట్‌ను కాని, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్‌ను కాని తీసుకురావడం జరిగింది. సోషలిస్టిక్ పాటర్న్ ఆఫ్ సొసైటీని మన కాన్‌స్టిట్యూషన్లో పొందుపరచాము. ఈ కాన్‌సెప్ట్‌ను మనం బలపరచాలి అనే అభిప్రాయంతో ఇంప్లిమెంట్ చేసేటపుడు రియాలిటీలో మన ముందుకు వచ్చిన విషయాలను అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

మనం అనేక షుగర్ ఫాక్టరీలను, స్పిన్నింగ్ మిల్స్‌ను పెట్టుకున్నాము. నేను పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీలో మెంబర్‌గా వున్నపుడు ఆనాడు సెక్రటరీగారు కోపరేటివ్ మూవ్‌మెంట్ కాని, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కాని అవుట్ డేటెడ్ అయ్యాయనే విషయాన్ని చెబితే, మీరు మరొకసారి ఆలోచించి చెప్పమని నేను చెప్పడం జరిగింది. అయితే కాలక్రమేణా ఒకసారి అధ్యయనం చేసినపుడు ఫిజికల్ ఇంబాలెన్సెస్ వస్తున్నాయని చూస్తే, టాక్సేషన్‌లో డెఫిషియన్సీ వచ్చినపుడు, బడ్జెట్‌లో రెవిన్యూ డెఫిసిట్స్ వచ్చినపుడు ఒకసారి పరిశీలన జరిపినట్లయితే, ఆనాడు రాజగోపాలాచారిగారు చెప్పిన మాటలు గుర్తుకు వస్తున్నాయి.

రాజగోపాలాచారి గారు ఒక విషయం చెప్పారు. "The Government should not interfere in all economic activities" ఎకనామిక్ యాక్టివిటీలో ఇన్‌వాల్వ్ కావద్దని ఆయన చెబితే, ఆయనను క్యాపిటలిస్ట్, అది సరియైన అభిప్రాయం కాదని ఆనాడు చెప్పడం జరిగింది. కాని కాలక్రమేణా ఒకసారి ఈ లాసెస్ చూస్తే ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు చాలకపోవడంవల్ల, ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్సెస్‌తో రన్ చేయమని తెలియజెప్పినపుడు, వాటిని రన్ చేయడానికి ఏ బ్యాంకరూ ముందుకు రావడం లేదు, అందువల్ల అవి సిక్ యూనిట్స్‌గా మారిపోతున్న సందర్భంలో ప్రభుత్వం ఈ డెసిషన్స్ తీసుకోవడం జరిగింది. మన్‌మోహన్ సింగ్

గారు మంచి ఎకానమిస్ట్. వారు 1991లో ఒక డెసిషన్ చెప్పారు. ఎకనామిక్ రిఫార్మ్స్ తీసుకోవాలి, లేకపోతే వెల్ఫేర్ యాక్టివిటీలను నిర్వహించడానికి ప్రభుత్వానికి నిధులు చాలవు, అప్పుడు టాక్సెస్ పెంచాలి, లేకపోతే డెఫిసిట్ వస్తుందని అన్నారు.

మనం రియాలిటీని స్టడీ చేసిన తరువాత ఆంధ్ర ప్రదేశ్‌లో ఇండస్ట్రీస్‌ను చూసిన తరువాత మనకు తెలిసిన విషయం ఆలోచన చేసేటపుడు, నేను అనేక స్పిన్నింగ్ మిల్స్‌ను చూసాను. అక్కడ వున్నది అవుట్ డేటెడ్ మెషినరీ. ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్సెస్ ఎక్కువగా వుండడం వల్ల, రేటాఫ్ ఇంటరెస్ట్ ఎక్కువగా వుండడంవల్ల, ప్రభుత్వం ఏ విధంగా సహాయం చేసినా స్పిన్నింగ్ మిల్స్‌కు కాని, షుగర్ ఫ్యాక్టరీలకు కాని ఉపయుక్తంగా వుండదు. రిపోర్ట్‌లో కూడా చెప్పారు. "There are 60 Cooperative Societies with an equity base of over Rs. 1000 crores. These cooperatives have accumulated losses of over Rs. 250 crores. The return on investment made by the Government is negligible" అని చెప్పడం జరిగింది.

ఈనాడు ప్రభుత్వం ఏ విధంగా ఇన్‌వెస్ట్‌మెంట్ చేసినా, కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ కాని, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కాని వాటికి ఆ సహాయం సరిపోక, ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్సెస్ చేయడానికి ఎవరూ ముందుకు రాక అవి సిక్ యూనిట్స్‌గా మారి, అన్‌ఎంప్లాయ్‌మెంట్ పెరుగుతోంది. ప్రతి ఒక్కరూ ఉద్యోగమంటే గవర్నమెంట్ ఉద్యోగమనే అనుకుంటున్నారు. కాని అది సరికాదు. ప్రైవేట్‌లో పని చేసినా అది ఉద్యోగమే అనే మైండ్ సెట్‌ను అభివృద్ధి చేసుకోవాలి. ప్రైవేటు వారికి వాటిని ఇచ్చినపుడు వారు రన్ చేసినపుడు అందులో ఎంప్లాయ్‌మెంట్ ఆపర్ట్యునిటీస్, పొటెన్షియాలిటీస్ పెరుగుతాయి. అందువల్ల ఎంప్లాయ్‌మెంట్ అంటే గవర్నమెంట్ ఎంప్లాయ్‌మెంటే అనే ఉద్దేశ్యం నుంచి బయటకు రావాలి.

సోషల్ సెక్యూరిటీ ఇన్ వర్క్, ప్రోగ్రామ్ పెట్టి, వాలంటరీ రిటైర్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ఇంప్లిమెంట్ చేయాలి, ట్రైనింగ్ ఇవ్వాలి, వారికి ఉపాధి కల్పించాలి అనే దాని గురించి ప్రభుత్వం ఆలోచిస్తోంది. అదే సందర్భంగా ఎకనామిక్ యాక్టివిటీని ప్రభుత్వం తీసుకుంటే, ఆ లాభాన్ని ప్రజలకు ఉపయోగిద్దాము అనే కాన్‌సెప్ట్ పోయి, ఇప్పుడు చాలా మంది చాలా చక్కగా పాయింట్ అవుట్ చేసారు. లొకేషన్స్ బాగోకపోవడంవల్ల ఆల్విన్ పోయింది. వత్తిళ్లు వుండడంవల్ల, లాంగ్ లొకేషన్‌వల్ల, కొన్నిటిని కోల్పోయాము. బ్యూరోక్రాట్లు డెసిషన్ తీసుకునేటపుడు ఇన్‌యాక్టివ్‌గా మనం ఎందుకు డెసిషన్ తీసుకోవాలి, తప్పయితే మన మీద అకౌంటబిలిటీ వుంటుంది, అందుకని పోస్ట్‌పోన్ చేద్దామని ఉద్యోగస్తులు ఈ విషయంలో సరియైన సమయంలో డెసిషన్ తీసుకోకపోవడంవల్ల మారుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే, ఇది ఉపయోగపడదు.

ఆ రోజు సెక్రటరీగారు అవుట్ డేటెడ్ అన్నపుడు బాధ పడినా రియాలిటీ వచ్చేసరికి డెఫిషియన్సీ పెరిగిపోతోంది కాబట్టి టాక్సులు పెంచాలి, లేకపోతే అప్పులు తీసుకు రావాలి. ఈనాడు ప్రతి దానికీ వరల్డ్ బ్యాంక్ లోన్ అంటారు. వరల్డ్ బ్యాంక్ లోన్‌కూ దీనికి సంబంధం ఏమిటని అడుగుతున్నాను. 40 నుంచి50 శాతం మనకు గ్రాంట్‌గా వస్తోంది, చాలావరకు ఉపయోగపడుతుంది. మొన్న చైనా వెళ్లాను. ఆ బుక్ తీసుకొచ్చి కావాలంటే చంద్రశేఖర్ గారికి ఇచ్చాను. ఇన్‌వెస్ట్‌మెంట్ చూస్తే, వరల్డ్ బ్యాంక్ నుంచి చైనా వారు డబ్బులు తెచ్చుకున్నారు. డవలప్‌మెంట్ యాక్టివిటీలలో వారు వరల్డ్ బ్యాంక్ తాలూకు డబ్బును తీసుకుంటున్నారు. అందులో మనం కూడా మెంబర్స్‌మి. వరల్డ్ బ్యాంక్ అనేది ప్రాఫిట్ కాన్‌సెప్ట్‌తో నడిచేది కాదు. సభ్య దేశాలకు ఉపయోగపడదామని చేస్తున్నారు.

ప్రతిదానికీ వరల్డ్ బ్యాంక్ అనడం సరి కాదు. మన్‌మోహన్ సింగ్ గారి పాలసీని మనం ఇంప్లిమెంట్ చేస్తున్నాము. మనకు వచ్చే ఆదాయాన్ని పెంచాలని, సోషల్‌గా కాని, ఎడ్యుకేషనల్‌గా కాని ఖర్చు పెట్టాలనేది అసలు ఉద్దేశ్యం. ఈనాడు అప్పుల నుంచి, లాసెస్ నుంచి బయటపడదాము అనే ఉద్దేశ్యంతో ఆ కాన్‌సెప్ట్ తీసుకోవడం జరిగింది. మనం మైండ్ సెట్ చేసుకోవాలి.

గవర్నమెంట్ ఉద్యోగమే ఉద్యోగమని అనుకో కూడదు. ప్రైవేటు ఉద్యోగం కూడా మన పిల్లలకు కావాలి అనుకోవలసిన పరిస్థితి వుంది. ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అనేది ఎకనామిక్స్ వల్ల వస్తుంది, ఎకనామిక్ గ్రోత్ వల్ల వస్తుంది. అటువంటి ఎకనామిక్ గ్రోత్ కోసం ప్రయత్నం చేసేటపుడు మనం ఆ విధంగా మైండ్ సెట్ చేసుకోవాలి. ఇంత చక్కటి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సభ్యులు గమనించాలి. కల్చరల్ ప్రోగ్రామ్స్‌కు కోట శ్రీనివాసరావు, తమ్మినేని సీతారాం, బాబూ మోహన్‌లు సభ్యులుగా ఒక కమిటీని వేసారు. కల్చరల్ ప్రోగ్రామ్స్‌లో పాల్గొనే ఇంటరెస్ట్ వున్న సభ్యులు పైన కమిటీ హాలులో తమ పేర్లను ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ టి.వెంకటరమణా రెడ్డి (మెట్‌పల్లి): అధ్యక్షా, ఈనాడు వరి ధాన్యం, మొక్కజొన్న, ప్రత్తి వంటి పంటలు పండించే రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. క్రాప్ హాలిడే అని వేరే పంటలు వేయమంటే వేసిన తరువాత కూడా ఈ రోజు రైతులు ఇబ్బంది పడుతున్నారు. మనం శాసన సభలో చేసే చర్చలకు ఉపయోగించే సమయంలో అధిక భాగం రైతుల సమస్యలపైనే ఎక్కువగా ఉపయోగిస్తున్నాము. ఈ రోజు షుగర్ ఫాక్టరీల మీద చర్చ వుంది.
మ.1.10

రాష్ట్రం మొత్తం మీద 36 షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. అందులో 13 కో–ఆపరేటివ్, 5 నిజాం షుగర్ ఫ్యాక్టరీలు, 18 ప్రయివేటువి ఉన్నాయి. సంఖ్య తప్పుంటే సరిచేసుకొంటాను. గత మూడు సంవత్సరాల నుండి షుగర్ ఫ్యాక్టరీలను అమ్మేస్తామని అంటుండడం వల్ల రైతులు షుగర్ కేన్ పండించడానికి ముందుకు రాలేకపోతున్నారు. వారు ఎం.ఎల్.ఏ. దగ్గరకు, మంత్రుల దగ్గరకు వెళ్లి తెలుసుకోవడం జరుగుతోంది. షుగర్ ఫ్యాక్టరీలకు సరైన నిధులు విడుదల చేయకపోవడం వల్ల క్రషింగ్ ఆగిపోతోంది. ఇటీవల రికవరి పడిపోయి నష్టం వస్తోంది. ఈ సహకార రంగంలో ఉన్న ఫ్యాక్టరీలను అమ్మేస్తామని 10.2.2002 నాడు పత్రికలలో నోటిఫికేషన్ జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై రైతులకు నమ్మకం ఉంది. ఈ పరిస్థితుల్లో షుగర్ ఫ్యాక్టరీలను అమ్మేయడమన్నది చాలా బాధాకరమైన విషయం అని తెలియజేస్తున్నాను. గతంలో ఈ షుగర్ ఫ్యాక్టరీలను నడపడానికి కోట్లాది రూపాయలు రైతులు వెచ్చించి బావులు త్రవ్వారు. బావులు త్రవ్వి షుగర్ ఫ్యాక్టరీలను నిలబెట్టినా, ఈ రోజు నష్టం వస్తోందని ఈ ఫ్యాక్టరీలను అమ్మడం ఎంతవరకు న్యాయమని అడుగుతున్నాను. ఈ ఫ్యాక్టరీలకు అనుబంధ పరిశ్రమలను ఏర్పాటుచేయకపోవడం కాంగ్రెస్ వారి తప్పే. పవర్ జనరేషన్ కానీయండి, ఆల్‌కహాల్ ఫ్యాక్టరీలు కానీయండి వేయలేదు. నేడు షుగర్ ఫ్యాక్టరీలకు నష్టాలు వచ్చే విధంగా చేశారు. మా దగ్గర ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ఉంది. 1250 టన్నుల కెపాసిటీ ఉంటే 2500 టన్నుల కెపాసిటికి ఎక్స్‌ప్యాండ్ చేశారు. అక్కడున్న అధికార్లు ఈ బిన్ని కంపెనీ ఎంతవరకు చేయగల్గుతుందో, అసలు వీరికి స్థోమత ఉందా అన్న విషయాన్ని కూడా ఆలోచన చేయలేదు. అలా ఎక్స్‌ప్యాండ్ చేసినా నేటికి 1600 టన్నుల కంటే మించలేదు. 1250 టన్నులు గతంలో ఉన్నప్పుడే 1800 టన్నుల వరకు చేసిన క్రషింగ్, ఎక్స్‌ప్యాండ్ చేసిన తరువాత 16,17 వందల కంటే క్రాస్ చేయకపోవడం దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. అధికార్లు చేసిన తప్పుకి రైతులు ఇబ్బంది పడడం ఎంతవరకు సమంజసనమని అడుగుతున్నాను. ఫ్యాక్టరీలు మూత పడతాయని అనుకొంటుండడంతో రైతులు షుగర్ పంట వేయాలా వద్దా అని అనకోవడం జరుగుతోంది. గతంలో మంత్రి గారి దృష్టికి కూడా ఈ విషయం తీసుకువచ్చాము. పండించిన పంట విషయంలో ఆదుకోడానికి గాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల ముందుకు వచ్చాయి. కొన్ని లోపాలు ఉంటే ఉండవచ్చు. క్రింది స్థాయిలో తప్పు చేసిన ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ షుగర్ ఫ్యాక్టరీలను ప్రయివెటీకరణ చేయకండి . రైతులను భాగస్వాములను చేయండి. '' రూ.60 కోట్ల విలువ చేసే నిజామ్ షుగర్స్ ఫ్యాక్టరీ రూ.20 కోట్లకి'' అని పేపర్‌లో వచ్చింది. ఈ విధంగా రాంగ్ సిగ్నల్స్ ప్రజల్లోకి వెళుతున్నాయి. విలువైన ఆస్థులు ఉన్నాయి. ఫ్యాక్టరీకి సంబంధించిన కాలనీ, ఫ్యాక్టరీ ఆస్థులు అమ్మితే రూ. 20 కోట్లకు

పైనే వస్తుంది. ముఖ్యమంత్రి గార్ని ప్రభుత్వాన్ని కోరేదేమంటే, రైతులందర్ని భాగస్వాములను చేసి చేయండి. ప్రపంచబ్యాంకు, కేంద్ర ప్రభుత్వం అప్పులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. రైతుల విషయమై అప్పు తెచ్చుకొన్నా బాధ లేదు. ఫ్యాక్టరీలు ఆధునికీకరణ చేయడానికి పాత మిషనరీని ఛేంజ్ చేయాలి. చెరకు పేమెంట్ విషయంలో జాప్యం చేస్తున్నారు. వారికి నమ్మకం పోతోంది. దీనికి కారణం అధికారులా అని అడుగుతున్నాను. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ విషయంలో రికవరి పడిపోడానికి కారణం ప్రతిసారి క్రష్షింగ్‌లో నాలుగు రోజుల జాప్యం జరుగుతోంది. ఎడ్ల బండీపై వచ్చిన తరువాత రైతులు ఆ లంబాడి వారికి, లేబర్‌కి డబ్బులు వచ్చాయి. ఈ ఫ్యాక్టరీ క్రష్షింగ్ రేట్స్ వారంతా వెళ్లిపోతున్నారు. రైతులను చేనేత కార్మికులను , ఎన్.ఎస్.ఎఫ్. కార్మికులను కూర్చో పెట్టి వారి నిర్ణయముతో ఒక నిర్ణయం చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. షుగర్ ఫ్యాక్టరీల విషయంలో ప్రయివేటీకరణ బదులు ఆదునికీకరణ చేయాలి. అవసరమైతే ఇంకా డబ్బు తీసుకు వచ్చి వీటిని కాపాడాలని కోరుతున్నాను. పేమెంట్స్ విషయంలో కొంత మంది వి.ఆర్.ఎస్.కి ముందుకు వస్తున్నారు. పే మెంట్ విషయంలో జాప్యం జరుగుతోంది. ఈ ఫ్యాక్టరీలను కాపాడాలని కోరుతున్నాను. రైతులకు నమ్మకం ఏర్పడే విధంగా మంత్రి గారు ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ గుమడి నర్సయ్య :- అధ్యక్షా, మన రాష్ట్రములో మొత్తం 35 చెరకు ఫ్యాక్టరీలు ఉన్నాయి.

(అంతరాయం )

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఇప్పటికి సమయం గం. 1.15 ని. లు అయింది. నేను కోరేదేమంటే, ఈ సబ్జక్టు ముఖ్యమైనది. నేడు గం. 1.30ని.లకు అడ్జర్న్ చేస్తే, రేపు జీరో అవర్ అయ్యాక కంటిన్యూ చేద్దామా?

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :- ఈ అంశం పది రోజుల నుండి కంటిన్యూగా వస్తోంది. పది నిమిషాలు ఎక్కువైనా సరే నేడే తీసుకొందాము.

శ్రీ వై.రామకృష్ణుడు :-అధ్యక్షా, ఈ రోజు మూడు గంటలకు మాకు క్యాబినెట్ సమావేశం ఉంది. మీరు రెండింటి లోపు వీరు ముగించాల్సిన అవసరం ఉంది. వారు మాట్లాడాల్సినది వారు మాట్లాడతారు. క్లారిఫికేషన్స్‌కి ఇవ్వండి. నేను చెపుతాను. రెండు గంటలకు పూర్తి కాకపోతే ఇబ్బంది వస్తుంది.

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్):- అధ్యక్షా, ఇది మొదట 304 నిబంధన క్రింద వచ్చింది. It has been converted as Short Discussion. 304 నిబంధన ప్రకారంగా గోవర్ధనరెడ్డి గారు మాట్లాడిన తరువాత మంత్రి గారు రిప్లయి చెప్పిన పిమ్మట క్లారిఫికేషన్స్ అడిగితే బాగుండేది. మీరు అన్ని పార్టీల వార్కి మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. సంతోషం. మా దగ్గర కూడా మాట్లాడాల్సిన వారు చాలా మంది ఉన్నారు. ఇది ముఖ్యమైన సబ్జక్టు. ముఖ్యమైన పాలసీకి సంబంధించిన సబ్జక్టు, కావున మీరు రెండు గంటల వరకు అన్న నిబంధన పెట్టకుండా గం.1.30 ని.లకు సభని వాయిదా వేసి, రేపు జీరో అవర్ అయిన వెంటనే తీసుకోండి. మీరు సమయం ఫిక్స్ చేయండి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :- ఈ అంశం పది రోజుల నుండి కంటిన్యూగా వస్తోంది.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- Procedure was violated by the Chair. But we are not finding fault with the Chair ప్రొసీజరు ప్రకారంగా, గోవర్ధనరెడ్డి గారు మాట్లాడిన వెంటనే మంత్రి గారు సమాధానం చెప్పి ఉంటే, మేము క్లారిఫికేషన్స్ అడిగితే సిరిపోయేది. క్లారిఫికేషన్స్‌కి అవకాశం ఉండేది. అలా కాకుండా ప్రొసీజరు డీవియేట్ చేశారు. కాబట్టి Chair at the

discretion డీవియేట్ చేసింది కాబట్టి  we are not coming in the way. ఈ రోజు ఒంటి గంటన్నరకు పూర్తి కాకపోతే, నర్సయ్య గారు మాట్లాడిన తరువాత సభని వాయిదా వేయండి.  we will  take it up  after Zero Hour tomorrow.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇంపార్టెంట్ సబ్జక్టు అని సిగ్నెటరీ లందరికీ అన్ని పార్టీల వారికి అవకాశం ఇచ్చాను.

**మ. 1.20**

శ్రీ వై.రామకృష్ణుడు ః- అధ్యక్షా, రూల్ 74 లో అన్ని పార్టీల వారు మాట్లాడుతున్నారు. 304 ప్రత్యేకంగా ఇంపార్టెన్స్‌గల ఇష్యూలు రైస్ చేసినపుడు అన్ని పార్టీల వారికి అవకాశం ఇచ్చే సందర్బాలు వున్నాయి. అలాగే మిగతా పార్టీల వారు అడిగారు మీరు యిచ్చారు. నా రిక్వెస్ట్ ఏమంటే 2.00 గంటలకు ఇది కంప్లీట్ చేస్తే బాగుంటుందని ప్రతిపక్షనాయకులకు తెలియజేస్తున్నాను. అయితే నేను రేపు ఉండటం లేదు. అందుచేత మీకు ఇష్టమైతే ఎల్లుండికి పోస్ట్‌పోన్ చేసుకోండి . మీ ఇష్టం .

డా ఎమ్.వి. మైసూరా రెడ్డి ః- అధ్యక్షా, మామూలుగా డీవియేట్ అయ్యారు. అందరికీ యిచ్చారు. మేము కాదనడం లేదు. ముఖ్యమైన సబ్జెక్ట్ కాబట్టి మీరు ఇతర పార్టీల అభిప్రాయాలు తెలుసుకొనవలసిన అవసరం వుంది . మంత్రి గారిని కావాలంటే రిప్లై ఇవ్వమనండి, ఎల్లుండి క్లారిఫికేషన్స్ అడుగుతాము.

శ్రీ వై. రామకృష్ణుడు ః- Sir, this is not correct. Government also know the mood of the House. మన మైసూరా రెడ్డి గారు మధ్యలో లేచి మీరు రిప్లై ఇవ్వండి. మళ్లీ మేము అడుగుతాము అంటున్నారు. ఇప్పుడు కొంత తర్వాత కొంత అనడం పీస్ మీల్ కాదు. వారిచేత మాట్లాడనీయండి . రెండు గంటల లోపు పూర్తి చేయండి బాగుంటుంది. లేదంటే ఎల్లుండికి పోస్ట్‌పోన్ చేయండి. ఎల్లుండి మాట్లాడతాము అంటే we have no objection for that. Then we will give our reply.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః- ఈ రోజే అయిపోతే బాగుంటుంది. ఎప్పుడూ పోస్ట్‌పోన్ అవుతున్నాయి. మనం రెండు గంటల వరకు కూర్చుందాము. అప్పటికి పూర్తి చేద్దాము. మాట్లాడవలసిన వారు ఇంకా ఇద్దరు ముగ్గురున్నారు. వారు మాట్లాడిన తరువాత దీని పూర్తి చేద్దాము. ఎందుకంటే ఇది పది రోజులుగా పోస్ట్‌పోన్ అవుతూ వస్తున్నది.

శ్రీ డి. శ్రీనివాస్ ః- అధ్యక్షా, ఈ అంశం మీద డీవియేట్ అయినందుకు మాకు ఇబ్బంది లేదు. అందరికీ అవకాశం యిచ్చారు. సంతోషం . ఇదివరకు ఒకసారి బాలయోగి గారి దినానికి పోదామంటే అప్పుడూ పోస్ట్‌పోన్ చేయమంటే మేము అగ్రీ అయ్యాము. మాకు అభ్యంతరం లేదు. కంటిన్యూ చేసి పాలక పక్షం మాట్లాడమంటే మాకు అభ్యంతరం లేదు. దీని మీద సుదీర్ఘమైన చర్చ జరగవలసిన అవసరం వుంది. This has been converted into short discussion. ఇప్పుడు డిస్కషన్ చేయండి . This is concerning the industrial policy of the Government concerning spining mills, co-operative sugar mills. So, వాళ్లను మాట్లాడనీయండి తరువాత మళ్లీ పెట్టుకుందాము. అందుకు మాకు అభ్యంతరం లేదు.

40 నిమిషాల టైములో పూర్తి కాదు. వారిని మాట్లాడనీయండి ఎల్లుండి రిప్లై పెట్టుకోండి. అందుకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

డా . వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- స్పీకరు గారూ ఇప్పుడు గౌరవ సభ్యులను మాట్లాడనీయండి. ఈ రోజు ఒకటిన్నరకో, ఒకటీ నలభై నిముషాలకో పూర్తి చేద్దాము. ఎల్లుండి మినిస్టరుగారి రిప్లై, క్లారిఫికేషన్స్ చేద్దాము.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, ఎప్పుడూ మనం షార్ట్ డిస్కషన్‌ను పోస్ట్‌పోన్ చేసుకుంటాము . Now, let us now decided one thing. కానీ 304 ను మొదలు పెట్టి మధ్యలో ఆపి వేసి మిగిలిన దానిని పోస్ట్ పోన్ చేసి ఇంకో రోజు డిస్కస్ చేయడం అనే సందర్భం ఇంత వరకూ ఎప్పుడూ రాలేదు. Therefore, it is left to the House.

శ్రీ గుమ్మడి నరసయ్య :- అధ్యక్షా, మన వద్ద ఫ్యాక్టరీలు మొత్తం 35 వున్నాయి. అందులో 5 ప్రభుత్వ రంగంలో నడుస్తున్న ఫ్యాక్టరీలు. 14 సహకార రంగంలో నడుస్తున్న ఫ్యాక్టరీలు. ప్రభుత్వ రంగంలోని ఫ్యాక్టరీలు నష్టాలలో నడుస్తున్నాయని , వాటిని అమ్మి వేయాలని అనుకునే పరిస్థితి దురదృష్టకరం. ఇలా అమ్మేయడం వల్ల రైతుల సౌకర్యాలు దెబ్బతింటాయి. అలాగే నిరుద్యోగం పెరగడానికి దారి తీస్తుంది. కనుక ఈ విధానాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. అలాగే లాభాలకు సంబంధించిన, నష్టాలకు సంబంధించి చూసినట్లయితే ప్రభుత్వ సంస్థలలో పని చేస్తున్న చక్కెర ఫ్యాక్టరీలలో 2000-01 నాటికి 10 శాతం రికవరీ వచ్చింది. 1999-2000 నాటి కంటే ఈ రికవరీ పెరిగింది తప్ప తగ్గలేదు. అలాగే ప్రభుత్వ రంగ సంస్థలలో వచ్చే నష్టాలను పరిశీలించి వాటికి తగిన విధంగా చర్యలు తీసుకొనడానికి బదులు అమ్మేయాలనుకోవడం ఎందుకు చేస్తున్నారు? అందువల్ల అవినీతి వుందని చాలా క్లియర్‌గా కనపడుతోంది. కాబట్టి దీనిని మేము వ్యతిరేకిస్తున్నాము. అలాగే మా జిల్లాలోని నేలకొండపల్లి లో ఒక ఫ్యాక్టరీ నిర్మాణం చేయబడింది. రైతాంగం సౌకర్యం కొరకు దానిని ఏర్పాటు చేయడం జరిగింది. నిరుద్యోగాన్ని తగ్గించడం కొరకు దానిని నిర్మించారు. ఇప్పుడు దానిని అమ్మినట్లయితే నిరుద్యోగం పెరుగుతుంది. దానిని ప్రభుత్వం గురించిందా లేదా అని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ విధంగా ఫ్యాక్టరీలను అమ్మేయాలి అనుకునే నిర్ణయాలు చేయడం సరైన విధానం కాదు. ప్రభుత్వం దానిని వెనుకకు తీసుకోవాలని కోరుకుంటున్నాను. అలాగే చెరకు ఫ్యాక్టరీల విషయంలో కేంద్రం చక్కెర దిగుమతులపై ఆంక్షలు విధించడానికి మనం అసెంబ్లీలో తీర్మానం చేయాలని, దానిని అందరం ఏకగ్రీవంగా తీర్మానించి కేంద్రానికి ఆ తీర్మానాన్ని పంపాలని కోరుతున్నాను. ఈ ఫ్యాక్టరీలను అమ్మాలన్న ఆలోచనను విత్‌డ్రా చేసుకోండి. అమ్మే ఆలోచనలు రైతులకు ఇబ్బందులను కలిగిస్తుది. నిరుద్యోగాన్ని పెంచుతుంది. కనుక దానిని దృష్టిలో పెట్టుకుని ఈ ఆలోచనను విరమించుకోవాలని కోరుతున్నాను. కనుక లాభాలు ఎలా వస్తున్నాయి, నష్టాలు ఎలా వస్తున్నాయి అన్న వాటికి తగినవిధంగా పరిశీలన చేసి తగు విధంగా చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**Mr.DEPUTY SPEAKER** : Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

**( The House then adjourned at 1-27 PM to meet again at 8-30 AM on Thursday, the 21st of March, 2002.**